సంపుటము– VI
నెం· 6

27 ఏప్రిల్, 1995·
గురువారము
(శ·క సం· 1917,
వైశాఖం–7)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | | పేజీ· నెం· |
|---|---|---|---|
| 1· | ప్రశ్నలు–వాగ్రూ సమాధానములు | .. | 791 |
| 2· | స్వల్పవ్యవధి ప్రశ్న | .. | 816 |
| 3· | సభా కార్యక్రమము | .. | 817 |
| 4· | అర్జీల సమర్పణ | .. | 823 |
| 5· | ప్రకటన: 28–4–95న బిల్లులు తీసుకొనుట గురించి | .. | 826 |
| 6· | రెవిన్యూశాఖ మంత్రిగారి వివరణ: ప్రభుత్వ భూముల అన్యాయాక్రమణనుక్రమబద్ధీకరించేందుకు ప్రతిపాదిత మార్గదర్శక సూత్రాలకు సంబంధించి· | .. | 832 |
| 7· | రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము: పాఠ్యపుస్తకాల ముద్రణలో నిధుల దుర్వినియోగమును గూర్చి· | | 842 |


(తరువాయి మూడవ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పలసూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. స్టైలాస్ |
| | | శ్రీ టి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. శర్మ |
| | | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానంద్‌సింగ్ |
| | | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఇ. నరసయ్య |
| | | శ్రీ ఆర్. భాస్కరన్. |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ పి. కాశిరాజు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

గురువారము, 27 ఏప్రిల్, 1995

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### ప్రశ్నలు—వాగ్రూప సమాధానములు

పెన్నా డెల్టా ఆధునీకరణ

193—

*708— సర్వశ్రీ ఎస్·చంద్రమోహన్ రెడ్డి, (సర్వేపల్లి) వై·శ్రీనివాసులు రెడ్డి (రాపూర్):-ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పెన్నా డెల్టా వ్యవస్థను ఆధునీకరించడానికి ప్రభుత్వం పథకాన్ని చేపట్టిందా;

(ఆ) అయినచో దాని అంచనా వ్యయం ఎంత; అది ఎప్పటికి పూర్తి కాగల అవకాశం కలదు?

ముఖ్యమంత్రి తరపున మధ్యతరహా చిన్నతరహా నీటిపారుదల శాఖమంత్రి (డా· ఎం·పెద రత్తయ్య):- (అ) (ఆ) పెన్నార్ డెల్టా వ్యవస్థను ఆధునీకరించేందుకు ప్రాజెక్టు నివేదికను రాష్ట్ర ప్రభుత్వం 1990లో కేంద్ర ప్రభుత్వానికి చెందిన కేంద్ర జల సంఘానికి పంపింది· వారు, కొన్ని స్పష్టీకరణలను కోరుతూ ఆ నివేదికను తిరిగి పంపారు· ఈ ప్రాజెక్టుకు రూ· 28 కోట్ల కడపటి అంచనతోపాటు, ఆ స్పష్టీకరణలకు సమాధానాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందాయి. వీటిని కేంద్ర జల సంఘానికి పంపడమవుతున్నది· కేంద్ర జల సంఘం నుంచి అవసరమయిన అనుమతిని పొందిన తర్వాత ఈ ప్రాజెక్టును ఆధునీకరించే పథకాన్ని చేపట్టడమవుతుంది·

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎస్.చంద్రమోహన్‌రెడ్డి:- అధ్యక్షా, పెన్నా డెల్టా క్రింద రెండు లక్షల 50 వేల ఎకరాలు ఖరీఫ్ సీజన్ ఆయకట్టు ఉన్నది. ఈ డెల్టా క్రింద ఇప్పటివరకు కాలువల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టలేదు. సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్సు తెచ్చుకొనే దానికి చర్యలు తీసుకోలేదని అర్థం అవుతున్నది. నెల్లూరు జిల్లాలో మొదటి పంటకు నీరు సరఫరా బాగా జరగదు. కాలువలు మరమత్తులకు నోచుకోక పోవడం వలన కాలువల మొదటి ఉన్న పొలాలకు నీరు ఎక్కువ అయి, మునిగిపోతున్నాయి; ఉదాహరణకు మూతరాజుగూడెం ప్రాంతాల్లో పొలాలు మునిగి పోతున్నాయి. అదే ముత్తుకూరు వైపు క్రిందకి వెళ్ళేటప్పటికి నీరు పారక పొలాలు ఎండిపోతున్నాయి. ఈ రోజు దౌర్భాగ్య పరిస్థితి నెల్లూరు జిల్లాలో ఉన్నది. రైతుల శ్రేయస్సు కొరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్సు తెప్పించాలని కోరుతున్నాను. అదే విధంగా సోమశిల ప్రాజెక్టు క్రింద ఖర్చు పెట్టిన దానిలో ఇప్పటికే ఎడిఎస్ఆర్ డివిజన్ క్రింద 1984లో 13.5 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్సు ఇచ్చే లోపల కాలువల మరమత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వ నిధులు నుంచి ఏమైనా ఖర్చు పెట్టే ఉద్దేశ్యం ఉన్నదా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డా. ఎం.పెదరత్తయ్య:- అధ్యక్షా, గతంలో సి.డబ్ల్యుసికి పంపడం జరిగింది. అయితే వారు కొన్ని వివరణలు అడిగినందువల్ల అవి త్వరలోనే పంపడం జరుగుతుంది. అవి పెద్ద సమస్యాత్మకమైన వివరాలు కాదు. కాబట్టి క్లియరెన్సు కూడా త్వరలోనే వస్తుందని ఆశిస్తున్నాను. అది రాగానే ఈ పనులు చేపట్టడం జరుగుతుంది. దానికి ఈ సంవత్సరం 10 లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం కేటాయించింది.

శ్రీ వై.శ్రీనివాసులురెడ్డి:- అధ్యక్షా, 120 కోట్ల రూపాయల శాంక్షన్‌కు ఎప్పుడు పంపిస్తారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎం.పెదరత్తయ్య:- అధ్యక్షా, అన్ని వివరాలు రెడీగానే ఉన్నాయి. త్వరలో పంపిస్తాము, అది కొద్ది కాలంలో.

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, పెన్నా డెల్టా ఆనకట్ట కట్టి 115 సంవత్సరాలు అయినది. సంగం ఆనకట్ట కట్టి 96 సంవత్సరాలు అయినది. వీటి కాలువలు అన్నీ చెడిపోయి ఉన్నాయి. 5 సంవత్సరాల క్రితం వీటి మరమ్మత్తులక్కై పంపిన దానిని ఇంతవరకు జాప్యం చేయడం శోచనీయం అని మీద్వారా తెలియచేస్తున్నాను. కాలువలు వెడల్పు అయిపోయినాయి, తూములు అన్నీ పోయినాయి. కాని ఈ కాలువలు మోడరినైజేషన్ చేసే లోపల 3 లక్షల ఎకరాల నీటి పారుదలకు 10 లక్షల రూపాయలు కేటాయించామని చెబుతున్నారు. చంద్రమోహనరెడ్డిగారు చెప్పినట్లు సెకండు క్రాపుకు ఇచ్చిన పంట ఎండిపోతుంది. టేయిల్ ఎండ్ కూడా ఎండి పోతుంది. ఖరీఫ్ సీజన్ నార్తు ఈస్టు మాన్‌సూన్ స్టార్టు అయినప్పుడు 10 లక్షల మొత్తం చాలదు. కనీసం రెండు కోట్ల రూపాయలు అయినా ఇచ్చి తక్షణమే రిపేరు చేసే దానికి ఏమైనా చేస్తారా?

డా. ఎం. పెదరత్నయ్య:- అధ్యక్షా, ఇది ఆలోచిస్తాము.

శ్రీ కె. లక్ష్మయ్యనాయుడు (ఆత్మకూరు):- అధ్యక్షా, సోమశిల ప్రాజెక్టు రిపోర్టులో పెన్నా డెల్టా ఆధునికీకరణ పథకం మొదలు పెట్టారు. ప్రాజెక్టు ప్రపోజల్ సి.డబ్ల్యు.సికి పంపడం జరిగింది. అయినప్పటికి సోమశిల ప్రాజెక్టుకి నిధులు తక్కువగా కేటాయిస్తున్నారు. ఆ నిధులు 13.5 కోట్ల రూపాయలు పి.డి.ఎస్.ఆర్‌కి ఖర్చు పెట్టడం జరిగింది. సోమశిల ప్రాజెక్టుకు కేటాయించిన నిధులను పి.డి.ఎస్. ఆర్‌కి ఖర్చు పెట్టడానికి వీలు లేదు. ఈ సంవత్సరం 8 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయిస్తున్నారు. 8 కోట్ల రూపాయలలో 5 కోట్ల రూపాయలు ఎస్టాబ్లిష్‌మెంటుకు ఖర్చు పెట్టి 3 కోట్ల రూపాయలు మాత్రమే కాలువ పనులకు కేటాయిస్తున్నారు.

డా. ఎం. పెద రత్నయ్య:- అధ్యక్షా, సోమశిల ప్రాజెక్టుకు కేటాయించిన నిధులు దీనికోసం ప్రత్యేకంగా ఖర్చు పెట్టింది ఏమీ లేదు. ఎస్టిమేట్సులోనే దీనికి 15.76 కోట్లు ఆధునీకరణకు కేటాయించడం జరిగింది. దాంట్లో ఇప్పటి వరకు 14 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఈ అసెంబ్లీ సమావేశాలలో పెన్నా డెల్టా, కృష్ణా డెల్టా గోదావరి డెల్టా మోడరన్నైజేషన్ గురించి వచ్చింది. ఇవి పురాతనమైనవి. దాదాపు 100 సంవత్సరాల క్రితం కట్టినటువంటి ప్రాజెక్టులు. కాంప్రహెన్సివ్ స్కీమ్ తయారు చేసి డబ్బు సమకూర్చుడానికి మన దగ్గర డబ్బు లేకపోతే కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇస్తుందని నాకు నమ్మకంలేదు. వరల్డు బ్యాంకుతోటి ఈ మూడు స్కీమ్స్‌కి మోడరన్నైజేషన్ చేసే దానికి 100 సంవత్సరాల క్రితం కట్టిన వాటిని రక్షించడానికి ప్రభుత్వం ఏమైనా చేస్తుందా.

డా. ఎం. పెదరత్నయ్య:- అధ్యక్షా, వారి సూచనను పరిగణనలోకి తీసుకొంటాము.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, ఈ ప్రాజెక్టులన్నీ వంద సంవత్సరాల క్రితం కాటన్ మహాశయుడు నిర్మించినవి. వారు వేటి లైఫ్ వంద సంవత్సరాలుగా నిర్ణయించినారు. దీనికి తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన కృష్ణా డెల్టాకు ప్రమాదం ఆనకట్ట వచ్చింది. ఆనకట్ట పోయింది అప్పుడు. అలాగే గోదావరి డెల్టా పోయింది. ఇవి అన్నీ ఇంటర్ కనక్టెడ్. 5 సంవత్సరాల క్రితం పంపించిన ప్రపోజల్సుకు ఇంతవరకు రిప్లై రాలేదు. సెంట్రల్ వాటర్ కమీషన్‌కు మనం పంపించిన ప్రతి ప్రాజెక్టు ప్రపోజల్సు డిఫెక్టివ్‌గా పంపుతున్నారు, ఎందుచేత? మన డిపార్టుమెంట్సు చాలా శక్తివంతమైనవి. ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు. అందుచేత పరిపూర్ణమైనటువంటి ప్రపోజల్స్ తయారు చేయకుండా పంపిస్తే వాళ్ళు కొర్రీలు వేయడం మరల వెనుకకు రావడం మరల 5 సంవత్సరాలు పట్టడం వల్ల ఈ ప్రాజెక్టు ఆలస్యం అవడమే కాకుండా దాని ఎస్టిమేట్సు కూడా పెరిగిపోతున్నాయి. దీని మీద తగిన చర్యలు తీసుకొంటారా?

డా. ఎం. పెద రత్తయ్య:- అధ్యక్షా, కావాలని డిఫెక్టివ్‌గా పంపడం జరుగదు అన్నిఫ్యాక్ట్స్ వెళ్ళేనంతవరకు కన్సిడరేషన్‌లోకి తీసుకొని తయారు చేస్తారు. వారేమో రొటీన్‌గా అడిగే రిహాబిలిటేషన్, హైడ్రాలాజికల వంటి పర్టిక్యులర్సు అడుగుతూ వుంటారు. అయితే వీటిలో కొన్ని డౌట్సు కూడా అడుగుతూ వుంటారు. అవి క్లియర్ చేసి పంపడం జరుగుతుంది.

8.40 ఉ. శ్రీ. డి. రాజగోపాల్:-గతములో ప్రపంచ బ్యాంక్ ఫండ్సుతో జనార్థనరెడ్డి గారు ముఖ్య మంత్రిగా వున్నప్పుడు కొన్ని పనులు జరిగినట్లు తెలుస్తున్నది. వాస్తవంగా ప్రపంచ బ్యాంక్ ఫండ్సుతో మోడర్నైజేషన్ గతములో చేశారా? ప్రాజెక్టు రిపోర్టు సి. డబ్ల్యు. సి. కి అందించామని అన్నారు. ఆ ప్రాజెక్టు యొక్క వివరాలు ఏమి? ఆ ప్రాజెక్టుకు రు. 150 కోట్లు అంచనా వేసి పంపించామని అన్నారు. 150 కోట్లలో అంతా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందా? లేక కొంత కేంద్ర ప్రభుత్వము కూడా భరించడానికి రాష్ట్ర ప్రభుత్వము ప్రయత్నిస్తుందా?

డా. ఎం. పెదరత్తయ్య:- ఈ ప్రాజెక్టుకు సంబంధించి గతములో ప్రపంచ బ్యాంక్ ఫండ్సు గురించి అడిగిన దాఖలాలు ఏమీ లేవు. సి. డబ్ల్యు. సి. వారు అడిగింది ఏమంటే ఇప్పుడున్న క్రాపింగ్ పాటరన్ గురించి అడిగారు. సభ్యులు కావాలంటే నోటు పంపిస్తాను. దీనిలో క్లియర్‌గా చాలా పాయింట్స్ వున్నాయి. నిధుల విషయంలో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చు పెట్టాలనే ఉద్దేశముతో వుంది. క్లియరెన్స్ రావలసి వుంది.

శ్రీ ఎస్. చంద్రమోహన్:- సెంట్రల్ సి. డబ్ల్యు. సి క్లియరెన్స్ ఇచ్చే లోపల ఇప్పటికి, 1984 నుండి కేవలం 13.5 కోట్లు మాత్రమే స్ట్రక్చర్ మీద మాడర్నైజేషన్‌కు ఖర్చు పెట్టడం జరిగింది. డివిజన్ ఖర్చు సంవత్సరానికి దాదాపు 40 లక్షలు అవుతున్నది. పనులు కూడా జరిగేది చాలా తక్కువేనని అనిపిస్తున్నది. సి. డబ్ల్యు. సి. క్లియరెన్స్ ఇచ్చే లోపల, రాష్ట్ర ప్రభుత్వము ఏదయినా నిధులు ఇచ్చి పనులు చేపట్టే అవకాశముందా.

డా. ఎం. పెదరత్తయ్య:- ఇప్పుడు కేటాయించిన నిధులతో పనులు మొదలు పెట్టడం జరిగింది. త్వరలో క్లియిరెన్స్ వస్తుంది. రాగానే సరిపోయే నిధులు డైవర్ట్ చేసి వర్క్ టేకప్ చేయడం జరుగుతుంది.

## ములకనూరు అలుగేరు కట్టకు గండ్లు

194-

*682- సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, (ఖమ్మం), వి. అబ్బయ్య, (ఎల్లందు), కె. బిక్షం (బూర్గంపహాడ్) ఎం. బి. చౌహాన్ (దేవరకొండ), మహమ్మద్ రజబ్ అలీ, (సుజాతానగర్), జి. మల్లేష్(ఆసిఫాబాద్) :- మధ్యతరహా, చిన్నతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఖమ్మంజిల్లా, గార్ల మండలంలోని ములకనూర్ు అలుగేరు కట్ట సుమారు రెండు వేల ఎకరాల భూమికి నీటిని సరఫరాచేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) 1994, జనవరిలో కురిసన అకాల భారీ వర్షాలలో సదరు కట్టకు గండి పడిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా;

(ఇ) అయినచో, సదరు కట్టను పునర్నిర్మించి, భూములకు నీటిసరఫరా జరుగునట్లు చూచుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?

డా.ఎం.పెదరత్తయ్య:- (అ) ఖమ్మం జిల్లా, గార్ల మండలం, ముల్కనూరు గ్రామం వద్ద ఉన్న ముల్కనూరు ఆనకట్ట 1,000 ఎకరాల ఆయకట్టుకు నీటిని అందజేస్తున్నది.

(ఆ) 1994, అక్టోబరు, నవంబరు నెలలలో భారీ వర్షాలు కురిసినపుడు ఆనకట్టలో కొంత భాగానికి 12 మీటర్ల పొడవున గండిపడింది.

(సి) గండిపడిన భాగాన్ని పునర్నిర్మించడానికి రూ.2.55 లక్షలు ఖర్చుకాగల ఒక అంచనాను తయారు చేయడం జరిగింది. వరంగల్లులోని సాగునీటి సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు దానిని మంజూరు చేశారు. టెండర్లను పిలవడమయింది. వర్షాకాలానికి ముందే పనిని పూర్తి చేయడానికి కార్యక్రమాన్ని రూపొందించడం మయింది.

శ్రీ వి.అబ్బయ్య:- ముల్కనూరు అలుగేరు కట్టకు జనవరిలో వర్షాలు పడి గండి పడిన మాట వాస్తవము. ప్రస్తుతం ఈ కట్ట కాకతీయుల కాలము నాటిది. చాలా పురాతనమైన కట్ట. భారీ వర్షము రావడం వల్ల 12 మీటర్ల పొడవున గండి పడింది. టెండర్లు పిలిచారు, సంతోషం. భవిష్యత్తులో ఇంకా ఆకట్టను పటిష్టంగా నిర్మించడం కోసము ప్రయత్నం చేయవలసిన అవసరముంది. అది ఏనాడో కట్టింది కాబట్టి, ఇప్పుడు భవిష్యత్తులో మిగతా భాగానికి బ్రీచ్ అయ్యే అవకాశము లేకుండా తగు చర్యలు తీసుకుంటారా? దీనికి కాలువ వుంది. కాలువలో కొంచెము ఇరుకుగా వుండడంవల్ల పొలాలకు సరిగ్గా నీరు రావడం లేదు. దాన్ని పరిశీలన చేయుటానికి చర్యలు తీసుకొంటారా.

డా.ఎం. పెదరత్తయ్య:- గండి పడిన ప్రాంతముతప్ప, కట్టంతా గట్టిగా వుంది. దాన్ని తగిన విధంగా పరిశీలన చేసిన తరువాతనే గండిని పూడ్చడానికి కార్యక్రమం చేపట్టాము.

శ్రీ పి.నాగేశ్వరరావు:- కట్ట వీక్‌గా వుంటేనే కదా గండి పడేది. కట్ట గట్టిగా వుందని ఎలా చెప్పగలరు?

డా. ఎం. పెదరత్తయ్య :— అవన్నీ దృష్టిలో పెట్టుకొని, గండి పూడ్చవలెననే దృక్పథముతోనే ఎస్టిమేట్స్ తయారు చేయడం జరిగింది. రెండవ ప్రశ్న కాలువ ఇరుకుగా వుందని అన్నారు. దాని విషయంలో పరిశీలన చేయిస్తాను.

శ్రీ కె. భీక్షం:— ఖమ్మం జిల్లా, గార్ల మండలం ములకనూరు వద్ద అలుగేరు కట్ట క్రింద రికార్డుల ప్రకారం వెయ్యి ఎకరాలు ఆయకట్టు వుంటే, 2 వేల ఎకరాలకు శిస్తు వసూలు చేస్తున్నారు. అయితే ఈ సంవత్సరం నీరులేక, లక్షల రూపాయలు రైతుకు నష్టము జరిగింది. దీని విషయంలో ప్రభుత్వమేమైనా సర్వే చేసినదా? చేస్తే ఎంత నష్టము ఎస్టిమేట్ చేశారు? ఎప్పుడు సర్వే మొదలు పెట్టారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు.

డా. ఎం. పెద రత్తయ్య:— సర్వే విషయంలో టెండర్లను పిలవడం జరిగింది. వర్షా కాలం లోపల పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది.

శ్రీ మహమ్మద్ రజబ్అలీ:— సుమారు 2 వేల ఎకరాల ఆయకట్టు కలిగిన పురాతనమైన చెరువు అది. అలుగేరు ఆనకట్టపైన వచ్చిన ఉపద్రవానికి ఈ సంవత్సరంలోనే కట్ట తెగింది. ఇక వర్షాకాలానికి రెండు నెలలు మాత్రమే మిగిలింది. దీనికి మరమ్మత్తులు తాత్కాలికంగా చేస్తే ఉపశమనం లేదు. రైతుల పంటలకు నష్టము వాటిల్లకుండా ప్రొటెక్ట్ చేయటానికి కావలసిన నిర్మాణము త్వరితగతిన చేపట్టి, దాన్ని రైతులకు అందించే కార్యక్రమాన్ని మీరు తలపెడతారా?

డా. ఎం. పెదరత్తయ్య:— టెండర్లు రేపు మే 3వ తేదీన ఓపెన్ చేయడం జరుగుతుంది తరువాత గండి దాదాపు 30 నుండి 49 మీటర్ల మధ్యలో పడింది. సుమారు 12 మీటర్ల వరకు గండి పూడ్చడం, మిగతా చిన్న చిన్న డిఫెక్ట్స్ వుంటే క్లోజ్ చేయడంతప్ప ఇంకేమీ లేదు ఇది పెద్ద సమస్య కాదు, వర్షాకాలం లోపల చేయటానికి ఈ 2 నెలలు సరిపోతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— అలుగేరు కట్టకు 1994 అక్టోబర్ నవంబరులో గండి పడింది. దీనివల్ల సుమారు 12 మీటర్ల పొడవున గండి పడినట్లు చెప్పారు. దీనివల్ల రైతులకు ఎన్నో ఎకరాల పొలము నష్టము జరిగింది. దానికి ఎస్టిమేట్స్ చేశారా? వాళ్ళకు కాంపెన్సేషన్ ఇవ్వటానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదా?

డా. ఎం. పెద రత్తయ్య:— ఎక్కడ ఎస్టిమేట్—గండి పడడం అంత పెద్ద నష్టం ఏమీ కాదు. అందువల్ల దాన్ని పరిశీలనలోకి తీసుకోవడం జరగలేదు.

## తిరుపతిలో జియ్యంగార్లచే భూముల అక్రమ అమ్మకం

193—

*484— సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు, (మధిర) ఎం. ఎ. గఫూర్, (కర్నూల్) పి. రామయ్య (నిడుమోలు) జె వెంకయ్య (ఆలేరు) ఎస్ రాఘవరెడ్డి (నక్రేకల్) :— దేవదాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తిరుపతి పట్టణంలో 2, 4, 5, 183, 464, 623 మొదలైన ఎస్. నెం. లలోగల భూములను, జియ్యంగార్లు ఇతర ఊడిగందార్లు అక్రమంగా అమ్మివేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దేవాదాయ భూమిని ఆ విధంగా అక్రమంగా అమ్మడాన్ని అరికట్టేందుకు ఏదైనా చర్య తీసుకున్నారా?

(దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఎస్ సత్యనారాయణ).— (అ) తిరుపతిలోని శ్రీ పెద్ద జియ్యంగార్ మఠానికి, శ్రీ చిన్న జియ్యంగార్ మఠానికి చెందిన 183, 464 సర్వే నెంబర్లలోని భూమిని తిరుమల తిరుపతి దేవస్థానానికి దీర్ఘకాలిక కౌలుకు ఇవ్వడం జరిగింది. 2, 4, 5, 623 సర్వే నెంబర్లలోని సర్వీసు ఇనాం భూములను తిరుమల తిరుపతి దేవస్థానం ఉడిగందార్లు అన్యాక్రాంతం చేసుకున్నారు.

(ఆ) తిరుమల తిరుపతి దేవస్థానం వారు హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ భూ దురాక్రమణ ట్రిబ్యునలులో 158 కేసులను ఇదివరకే దాఖలుచేశారు. భూములను అక్రమంగా అన్యాక్రాంతం చేసుకున్న ఇతర కేసులలో, భూ దురాక్రమణ ట్రిబ్యునలులో కేసులను దాఖలు చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం చర్య తీసుకుంటున్నది.

శ్రీ జక్కా వెంకయ్య:— మొన్న జియ్యంగార్ల మఠం మీద సభా కమిటీని వేశారు. వ్యవహారాలను పరిశీలన చేయటానికి దీన్ని కూడా సభ్కమిటీకి అప్పజెప్పితే బాగుంటుంది.

శ్రీ ఎస్.సత్యనారాయణ:— అవసరం లేదు. దీనిలో ల్యాండ్ గ్రాబర్స్ ఐడెంటిఫయి అయ్యారు. ఎవరు అన్యాక్రాంతము చేశారో కేసులు దాకలా చేయడం జరిగింది. మిగతా వాటి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. దీనికి సభా కమిటీ అవసరం లేదు.

శ్రీ ఎస్.రాఘవరెడ్డి:— టి.టి.డి.దేవాలయానికి ఎప్పుడు కౌలుకు ఇచ్చారు. టిటిడి దేవాలయాల ఉడిగందార్లు ఎప్పుడు ఆక్రమించారు? వాళ్ళు ఆక్రమించుకొన్నట్లు ఎప్పుడు కనుగొన్నారు? వారిప్పైన కేసులు ఎప్పుడు పెట్టారు? ఇంతవరకు వారిప్పై తీసుకున్న చర్యలు ఏమి?

శ్రీ ఎస్.సత్యనారాయణ:— ఈ భూములను 1987 యాక్టు పాస్కాక ముందు ఆక్రమించుకొన్నారు. తరువాత కౌలు....

శ్రీ ఎస్.రాఘవరెడ్డి:— కౌలుకు ఎప్పుడు ఇచ్చారు?

శ్రీ ఎస్.సత్యనారాయణ:— దేవస్థానము వారికి జియ్యంగార్ మఠం వారు కౌలుకు ఇచ్చారు. అది దాదాపు 10 సంవత్సరాల క్రితం ఇచ్చారు. కౌలు టి.టి.డి. క్రింద వుంది. ఇప్పుడు 158 కేసులు దాకలా చేశాము. పది కేసులు దేవస్థానం వారికి అనుకూలంగా రావడం జరిగింది. మిగతా కేసులు పెండింగ్లో వున్నాయి.

శ్రీ ఎస్.రాఘవరెడ్డి:— ఎప్పుడు దాకల చేశారు?

శ్రీ ఎస్.సత్యనారాయణ:— దాదాపు 1991 నుండి కూడా దాకలు చేశాము.

## హాల్దీ ప్రాజెక్టు

196—

*734— సర్వశ్రీ డి. వాసుదేవరావు, (రామాయంపేట) వి. దొరైస్వామిరాజు (నగరి) మధ్యతరహా, చిన్నతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మెదక్ జిల్లాలోని హాల్దీ ప్రాజెక్టుపై భారీ వ్యయం జరిపినప్పటికీ అది యిప్పటి వరకు పూర్తి కాలేదా;

(ఆ) కాలువ పని పూర్తి కాలేదా; అయినచో, అది సంపూర్ణ రూపాన్ని ఎప్పటికి పొందుతుంది;

(ఇ) ఈ ప్రాజెక్టు క్రింద సాగుబడి అగు భూవిస్తీర్ణం ఎంత?

డా. ఎమ్. పెదరత్తయ్య:— (అ) మట్టిడ్యాము, వియరు తూములు పూర్తియ్యాయి. కాలువ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి.

(ఆ) కుడికాలువ 24 కి.మీ.ల మొత్తం పొడవుకుగాను 15 కి.మీ.ల వరకు అన్ని విధాలా పూర్తియింది. 15 కి.మీ.ల పొడవుగల ఎడమ ప్రధాన కాలువ పూర్తియింది. కుడికాలువ క్రింద మిగిలి పోయిన పనులు చురుగ్గా కొనసాగు తున్నాయి. వాటిని 1996 జూను నాటికల్లా పూర్తి చేసేలోగున కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

(ఇ) ఈ ప్రాజెక్టు క్రింద మొత్తం ఆయకట్టు ఖరీఫ్‌లో 2,900 ఎకరాలు. ఇందులో నుండి, రెండు కాలువల క్రింద 1800 ఎకరాల విస్తీర్ణయం మేరకు సాగునీటి సామర్థ్యాన్ని కల్పించడమయింది.

8.50 ఉ. శ్రీ డి. వాసుదేవరావు:— 1980లో ఈ ప్రాజెక్టు స్టార్టు అయింది. ఇప్పుడు ఖర్చు దాదాపు రు. 4 కోట్ల దాకా పెరిగిపోయింది. ఇప్పటివరకు రు. 3.82 కోట్లు ఖర్చు పెట్టారు. అయినా 20 శాతం ఉపయోగం కూడా రాలేదు. ఇంకో రు. 60 లక్షలో, రు. 70 లక్షలో ఖర్చు పెడితే మొత్తం 100 శాతం ఉపయోగపడుతుంది. ఇది ఎప్పుడు చేస్తారు? ఈ సంవత్సరంఎంత రిలీజ్ చేస్తారు? ఎప్పటివరకు పూర్తి చేస్తారో తెలియజేయాలని మంత్రి గారిని అడుగుతున్నాను.

డా. ఎం. పెదరత్తయ్య:— ఈ సంవత్సరం దీనికి రు. 10 లక్షలు కేటాయించడం జరిగింది. మిగతాది అవసరాన్ని బట్టి, వచ్చే పంటల సీజన్‌కి పూర్తి చేయడం జరిగింది. మిగతాది అవసరాన్ని బట్టి, వచ్చే పంటల సీజన్‌కి పూర్తి చేయడం జరుగుతుందని చెప్పి మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి:— ఇది కరువుకాటకాలకు గురియ్యే ప్రాంతము అక్కడ ఒకటే చిన్న ప్రాజక్టు ఉన్నది. చాలా సంవత్సరాల నుంచే నిర్మాణం జరుగుతూ ఉన్నది. ఇప్పటికి పూర్తి కాలేదు. ఈ కుడికాలువ అనేది చాలా దూరం త్రవ్వవలసి ఉంది. దానికి ఇప్పుడు ఎన్ని నిధులు సరిపోవడం లేదు. మీరు రు.10 లక్షలు మన బడ్జెట్‌లో పెట్టారని అంటున్నారు. అది రు. 10 లక్షలతో పూర్తియ్యే పరిస్థితి లేదు. కాబట్టి, అదనముగా నిధులు కేటాయించి పూర్తి చేయాలి. ఇంకా 1100 ఎకరాలకు నీరు ఇవ్వవలసి ఉంది. కాబట్టి మీరు అదనముగా నిధులు ఇచ్చి ఈ జూన్ వరకు పూర్తి చేసేటట్లు ఖచ్చితమైన హామీ ఇవ్వగలుగుతారా?

డా.ఎం.పెదరత్తయ్య:— నిధులు అవసరాన్ని బట్టి బడ్జెట్‌లో అటూ ఇటూ సర్దుబాటుకు వీలుంటుంది. ఈ నిధులు అయిపోయి ఇంకా పని ఉంటే వెంటనే దానికి తగిన విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

Mr.Speaker:- Question No.197 (623) is postponed at the request of the Minister and the Members. Now, Question No.669

## భూముల రీ—సర్వే

198—

*669— సర్వశ్రీ డి.ఎల్.రవీంద్రారెడ్డి (మైదుకూర్) ఎన్.వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు), ముక్కు కాశిరెడ్డి (కనిగిరి):— రెవిన్యూ మరియు ఆర్థిక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భూముల సర్వే 50 సంవత్సరాల క్రితం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ భూములను రీ—సర్వే జరిపించేందుకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

రెవెన్యూ, ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు):— (అ) అవునండి.

(ఆ) అవునండి.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి:— ఈ రీసర్వేకు ఎంత డబ్బు ఖర్చవుతుంది? రీసర్వే అయ్యేంతవరకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఆపుతారా? ఎందుకంటే గ్రౌండ్‌లో లాండ్ చూపకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం అనేది న్యాయం కాదు. ఇప్పుడు మన రాష్ట్రములో రెండు సర్వే సిస్టమ్‌లు ఉన్నాయి. మహారాష్ట్ర సిస్టమ్ తెలంగాణాలో ఉంది.

కోస్టల్ ఆంధ్రాలో ఒక సర్వే సిస్టమ్ ఉంది. ఈ రెండూ ఒకే విధంగా చేస్తే ప్రతిపాదన ఏమయినా ఉందా? దీనికి ఖర్చు అయ్యే మొత్తములో మనకు ఇప్పుడు సీడ్ కాపిటల్ ఎంత కావాలి, రైతుల నుంచి ఏ విధంగా వసూలు చేస్తారో తెలపాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— రవీంద్రారెడ్డిగారు చెప్పినట్లు మొత్తం అవి రెండు ఉన్నాయి. ఒకటి ఏరియల్ సర్వే వేసి ఫొటోగ్రాఫ్స్ అన్నీ తీసి దాని ప్రకారం ఇయర్‌మార్క్ చేసినట్లయితే—ఇది సర్వే ఆఫ్ ఇండియా కాని మన డిపార్ట్‌మెంటు అంతా ఎస్టిమేషన్ చేస్తే, 8 సంవత్సరాలు పడుతుందని ఎస్టిమేట్ చేస్తున్నారు. దీనికి రు.102 కోట్లు ఖర్చవుతుందని వారు ఎస్టిమేట్ చేయడం జరిగింది. ఇందులో ముఖ్యంగా, ఆంధ్ర తెలంగాణా రికార్డ్సు కొన్ని ఉన్నాయి. ఆంధ్ర, రాయలసీమ రికార్డ్సు ఉన్నాయి ఎస్పెషల్లీ తెలంగాణాలో అయితే 50 శాతం 60 శాతం విలేజస్ రికార్డ్సు లేవని మీకు తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే మామూలుగా ఏ రికార్డు అయినా ఆంధ్రలో కాని, రాయలసీమలో కాని విలేజ్‌లో ఒకటి, ఎమ్.ఆర్.ఓ ఆఫీసులో ఒకటి, స్టేట్‌లో కూడా ఒకటి ఉంది. అది తెలంగాణాలో తీసుకుంటే డిస్ట్రిక్ట్ లెవల్లో ఉంది. ఆ రికార్డ్సు కూడా ఓల్డ్ కాపీస్ కాగితములు బాగా నలిగిపోయి పట్టుకుంటే ఊడిపోయే పరిస్థితికి వచ్చాయి. ఆ పరిస్థితిలో మనమందరం ఆలోచిస్తే రు.102 కోట్లు ఖర్చు పెడితే పని అవుతుందని వారు చెప్పడం జరిగింది. రెండవది ఆల్టర్‌నేటివ్ మనము ఆలోచిస్తే ఒకవేళ ఇప్పుడు మనకు ఉండే సర్వేయర్స్ అంతా 150 మంది మాత్రమే మన డిపార్ట్‌మెంటుకి ఉన్నారు. నేను నిన్ననే సర్వే ఆఫ్ ఇండియా వారిని పిలిపించి కూడా మాట్లాడాము. రెండు సంవత్సరాలు వేరే కమిట్‌మెంట్ ఉందని వారు చెప్పడం జరిగింది. ఒక సంవత్సరము తరువాతనే ఏదయినా సర్వే వర్క్ ఇచ్చినట్లయితే వారు టేకోవర్ చేస్తామని చెప్పడం జరిగింది. అయితే ఈ సందర్భముగా ఈ సబ్జెక్టు చాలా ఇంపార్టెంట్ కనుక మొత్తం డెటెయిల్స్ ఇస్తున్నాను. మీరు రియాక్టు కావలసిందిగా నేను కోరుతున్నాను. అయితే ఈ సందర్భముగా నేను మిమ్మల్ని కోరేది ఒకవేళ మనకు ఉండే సర్వేయర్స్‌ను మనము ఉపయోగించినట్లయితే, అవసరం అయితే ప్రైవేటు సర్వేయర్స్‌ను రిటైర్ అయిన వారిని ఉపయోగించుకున్నట్లయితే రు.40 కోట్లు టోటల్‌గా సర్వే చేయడానికి ఖర్చవుతుంది. ఎందుకంటె ఇక్కడ రెండు ఉన్నాయి. టోటల్‌గా అన్ని లాండ్స్ సర్వే చేయడమా. లేకుంటే ఏ విలేజెస్‌కి అయితే రికార్డ్సు లేవో, అవసరాలు ఉన్నాయో అవి సర్వే చేసే ఆలోచన కూడా ఉంది. ఒకవేళ కాని మనమయు అవసరాన్ని బట్టి సర్వే చేయిస్తే రు 20 కోట్లు, రు 30 కోట్లు ఖర్చు అయ్యేదానికి అవకాశం ఉంది. ఇది కాకుండ కంప్యూటరైజేషన్ పెడుతున్నాము కాబట్టి లాండ్ రికార్డ్సుకి సెంట్రల్ గవర్నమెంటు కూడా కొంత అసిస్టెన్స్ ఇచ్చింది. ఆ డబ్బులను, మనం కూడా కంప్యూటర్స్ కాని లాండ్ రికార్డ్సు, స్కెచెస్ ఇవన్నీ కంప్యూటరైజ్ చేస్తే టెన్ డే వన్ కాని అడంగళ్లు కాని లేక ఎన్‌కమ్‌బరెన్స్ సర్టిఫికెట్స్ ఇవన్నీ మనము తీసుకొనే అవకాశం ఉంటుంది అయితే ఈ విషయములో మీరందరు రియాక్టు అయి మొత్తం డబ్బులు ఒక రు.50 కోట్లు మినిమమ్ ఖర్చు అయితే టోటల్‌గా మనము చేయాలి. అంటే కంప్యూటరైజేషన్ అన్నీ కూడా రు.50 కోట్లు, రు.70 కోట్లు రాష్ట్రం అంతా ఈ రు.60 కోట్లు అనుకుంటున్నాము. ఈ రు.60 కోట్లలో రైతుల దగ్గర నుంచి కూడా కొంత కాంట్రిబ్యూట్ చేయమని, కొంత గవర్నమెంటు సబ్సిడైజ్ చేస్తే ఈ కార్యక్రమం కంప్లీట్ చేసే దానికి అవకాశం ఉంది. దీనిపైన ఏదైనా అడగండి రియాక్టు అయి.

శ్రీ సి.హెచ్.రాజిరెడ్డి (జనగాం):– తెలంగాణా మొత్తం ప్రాంతములో వెయ్యి ఎకరాలు దాటినటువంటిది కూడా ఒకటే సర్వే నెంబరులో ఉంది. ఒకటే సర్వే నెంబరు ఉన్న పరిస్థితి ఉంది. దీని వల్ల కోర్టు తగాదాలు, వేలాదిమంది రైతులు కేసులలో ఇరుక్కున్న పరిస్థితి ఉంది. కాబట్టి మీరు రీసర్వే చేస్తున్నప్పుడు ఒక సర్వే నెంబరికి ఎన్ని ఎకరాల భూమిని పరిమితం చేయాలి అనుకుంటున్నారు? తరువాత, మొత్తం టోటల్‌గా సర్వే అనేది కాకుండా–మొత్తం తెలంగాణా ప్రాంతానికి ఒక నిర్ణయం చేసి అది కొనసాగేటటువంటి పరిస్థితి చేయవలసిందిగా కోరుతున్నాను. తరువాత, దీనిని ఎప్పటి నుంచి ప్రారంభిస్తారు అనేది మంత్రి గారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:– నేను ఇంతకుముందు చెప్పాను. సర్వే నెంబర్స్ అన్నీ ఎగ్జిస్టింగ్ నెంబర్స్‌లో, ఒక సర్వే నెంబర్‌లో 50 ఎకరాలు ఉంటే, ఒక సర్వే నెంబరులో 100 ఎకరాలు, 200 ఎకరాలు ఉండవచ్చు. ఒకవేళ మళ్లీ సర్వే నెంబర్లు మార్చాలంటే మార్చుకొనే అవకాశం ఉంది. దానిని అవసరాన్ని బట్టి ఆలోచించాలి. మీరు అడిగినట్లుగా ఎప్పటి నుంచి ప్రారంభిస్తారు అంటే మనమందరం కాని డెసిషన్ తీసుకుంటే దాని ప్రకారం మనం స్టార్ట్ చేస్తామని తెలియజేస్తున్నాను. గవర్నమెంటు అయితే ఇంతవరకు డెసిషన్ తీసుకోలేదు. దీనిపైన ఆలోచిస్తున్నామని మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ డి.చినమల్లయ్య:– చాలా డిటెయిల్స్ చెప్పారు. ఈ ఆంధ్ర తెలంగాణాలలో ఉండేటటువంటి సర్వేకి ఒకే పద్ధతి అన్వయింప చేయడానికి ఆలోచిస్తారా? ఇప్పుడు తెలంగాణాలో పూర్తిగా టిపన్ బుక్స్ పరిస్థితి చెప్పారు. అవన్నీ కూడా కాపాడడానికి తాత్కాలికంగా ఎలాంటి చర్య తీసుకుంటారు?

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:– చాలావరకు ఇప్పుడు విలేజ్ అడంగల్ కాని, అదే మాదిరిగా టెన్ బై వన్ కాని అదే మాదిరిగా ఇంకా-మిగిలిన మ్యుటేషన్ కాని ఇవన్నీ యూనిఫారమ్‌గా తేవడం జరిగింది. అన్ని రికార్డులు కూడా రాష్ట్రం మొత్తం మీద యూనిఫారమ్‌గా తేవాలని ప్రయత్నం చేస్తున్నాము. ఉండే రికార్డ్సుని కూడా కాపాడడం కోసం ఏవిధంగా ప్రయత్నం చేయాలి అనే దానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ఏది ఏమయినప్పటికి కూడా అన్ని రికార్డ్సు ఇప్పటికే బాగా స్పాయిల్ అయిన స్టేజ్‌లో ఉన్నాయి. అవి టచ్ చేస్తేనే చిరిగిపోయే పరిస్థితికి వస్తూ ఉన్నాయి. అందుకని ఇవన్నీ మళ్లీ రీసర్వే చేసి రీడాక్యుమెన్‌టేషన్ చేస్తే తప్ప ఉపయోగపడవని మీకు తెలియజేసుకుంటున్నాను. మిత్రులు రాజిరెడ్డిగారు అడిగినట్లు రేపు రాబోయే రోజులలో వీలైతే ఐదు ఎకరాలు వెట్ లాండ్, పది ఎకరాలు డ్రై లాండ్ ఒక సర్వే నెంబర్‌లో ఉండే విధముగా కూడా ఆలోచిస్తున్నాము అని తెలియజేస్తున్నాను. ప్రతిపాదన ఉంది.

శ్రీ ఎన్.వరదరాజులురెడ్డి:– ఈ సర్వే అనేది ప్రభుత్వం ద్వారా గాని ప్రైవేటుగా గాని ఏమైనా చేయించే దానికి అవకాశం ఉందా? మరి అట్లాగే 50 సంవత్సరాల నుంచి ఎంతో మంది కడగాపోయి ఈ బ్యాంకులోన్స్ ఉండిన పరిస్థితిలో ఇవన్నీ తీసుకోవాలంటే వెంటనే

కావాలి. 8 సంవత్సరాలు అంటున్నారు మంత్రిగారు. వీలైనంత తొందరలో ప్రైవేటు వారి ద్వారా అయినా చేయిస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- నేను ఇంతకు మునుపే చెప్పాను. ఎందుకంటే ఇది వన్ టైమ్ జాబ్. ఒకసారి కోసం మళ్లీ ఎంప్లాయిమెంట్ జనరేట్ చేస్తే ఉద్యోగాలు, ఇవన్నీ వస్తాయి. అందుకని వీలైతే ప్రైవేటు వారికి ట్రయినింగ్ ఇచ్చి ప్రైవేటు సర్వేయర్స్‌ను పెట్టుకోవాలనే ఆలోచన ఉంది. ప్రైవేటు సర్వేయర్స్‌ను పెట్టుకుంటే రు.40 కోట్లు అవుతుంది. లేకపోతే రు.100 కోట్లు అయ్యే అవకాశం ఉందని మీకు తెలియజేస్తున్నాను. అది కూడా పెర్మనెంట్ అవుతుందని తెలియజేస్తున్నాను. ప్రభుత్వ ఆలోచనలో ఉంది.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- ఈ సర్వే గురించి గత కాంగ్రెస్ ప్రభుత్వములో ఉన్నటువంటి రెవెన్యూ మంత్రులు ఎన్నో సార్లు శాసనసభలో, బయట స్టేట్‌మెంట్స్ ఇవ్వడం జరిగింది. ఈ సర్వే కోసం కేంద్ర ప్రభుత్వం దాదాపు రు.100 కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తుందని చెప్పడం జరిగింది. ఆ డబ్బులు కేంద్ర మనకు ఇచ్చిందా? రెండవది, రీహాబిలిటేటెడ్ విలేజస్, ఈ ప్రాజెక్టుల వల్ల కొన్ని రిహాబిలిటేటెడ్ ఉదాహరణకు నిజామాబాదు జిల్లాలో శ్రీరామసాగర్ ప్రాజెక్టు వల్ల నిజామాబాదు జిల్లాలో ఉన్నటువంటి గ్రామాలను అన్నిటిని కూడా కరీంనగర్ జిల్లాలో వారికి స్థానాన్ని కల్పించారు ఈ అడవులను సేకరించి ఈ అడవి భూములను, ఆ భూములలో ఈ గ్రామాలను పొందుపరచారు.ఇంత వరకు ఆ గ్రామాలకు సర్వే చేయలేదు. ఆ గ్రామాలకు పేరు పెట్టలేదు. ఆ గ్రామాలకు ఎలాంటి సదుపాయాలు లేవు. జమ్ము-కాశ్మీర్ లో అనేది మన రాష్ట్రములో కూడా ఉన్నాయి. We have not identified, named and demarcated sir. కాబట్టి దీని గురించి ఈ డిస్‌ప్లేస్డ్ గ్రామాలను డిమార్‌కేట్ చేసి ఆ గ్రామాలకు సర్వే నెంబర్స్, ఆ ప్రజలకు హక్కులు కలిగిస్తారా?

9.00 ఉ. శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఏదయితే విద్యాసాగర రావుగారు చెప్పారో సెంట్రల్ గవర్నమెంటు రు.100 కోట్లు ఇవ్వలేదు. అయితే మన రాష్ట్రం రంగారెడ్డి, గుంటూరు, కర్నూలు ఈ మూడు జిల్లాలకు పైలెట్ ప్రాజెక్ట్సుకు రు.16 కోట్ల 30 లక్షలు కావాలని అడగడం జరిగింది. అది కూడా ఇంకా శాంక్షన్ కాలేదు. 16 గ్రామాలలో రీసర్వే నెంబర్స్ ఇచ్చి, సెపరేట్‌గా ఐడింటిఫై చెయ్యాలని అడిగారు. అది చాలా సబబు. తప్పకుండా కన్సిడర్ చేసి, ఫైనలైజ్ చేస్తాము. వీలైనంత త్వరలో చెయ్యాలని అనుకుంటున్నాము. అతి త్వరలోనే చేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు(సిరిసిల్ల):- అధ్యక్షా, సర్వే సెటిల్‌మెంట్ కార్యక్రమాన్ని కంప్యూటరైజ్ చేయ్యాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం ముదావహం. ప్రభుత్వాన్ని

అభినందిస్తున్నాను. ఈ ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో యూనిఫార్మ్‌గా చేస్తామంటున్నారు. అది అనుకున్నంత సులభం కాదు. చెయ్యకుండా, ఎక్కడిదక్కడ ఉంచితేనే పరిస్థితి ఇబ్బంది లేకుండా ఉండే అవకాశం ఉంటుంది. తెలంగాణా ప్రాంతంలో 'డోంచ్ టీ పన్, సర్వేకి సంబంధించిన రికార్డ్సు గురించి ఇప్పుడు తయారుగా ఉన్నాయి. వాటిని యథాతథంగా కంప్యూటరైజ్ చేస్తే ఇబ్బంది ఉండదు. అట్లా కాక 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్ట అనే చేసే పద్ధతులలో చెయ్యాలంటే చాలా టైం పడుతుంది. సర్వే హోల్డర్స్ పట్టాదారులు చాలా చిక్కులు పడతారు. లిటిగేషన్ పెరుగుతుంది. కంప్యూటరైజ్ చేస్తే, మార్చుకుందాము. ఇప్పుడు యథాతథంగా ఉన్నది ఉన్నట్లుగా కంప్యూటరైజ్ చేస్తే, చిరిగిపోయే కాగితాలకు బదులు ఖచ్చితంగా రికార్డు ఉంటుంది. తెలంగాణా ప్రాంతంలో జాగీర్దార్లు, మక్తేదారుల అబాలిషన్ వల్ల వందల ఎకరాలకు అసలు సర్వే చెయ్యబడలేదు. లాంఛనప్రాయంగా చేశారు కానీ డిటెయిల్డ్‌గా లేదు. సర్వే సెటిల్‌మెంట్ కానీ గ్రామాలున్నాయి. అయిన గ్రామాలలో కూడా రీసర్వే చెయ్యలేదు. ఇప్పటికీ కాని గ్రామాలున్నాయి. కనుక వెంటనే సర్వే సెటిల్‌మెంట్ చేసి కంప్యూటరైజ్ చెయ్యడానికి టైం బౌండ్ ప్రోగ్రాం ప్రకటిస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, వారు చెప్పిందే ఎగ్జాక్ట్‌గా మేము ఆలోచిస్తున్నాము. రెండు విసయాలున్నాయి. కొన్ని గ్రామాలలో భూములు వారి ఆక్యుపేషన్‌లో ఉన్నాయి. బౌండరీస్ ఫిక్స్ అయినాయి. సర్వే మొదటి నుంచి ఒక ప్రక్క నుంచి స్టార్ట్ అయితే మొత్తం ఇప్పుడు గల భూమి వేరు అయి, పెద్ద లిటిగేషన్స్ పెరిగే ప్రమాదమయింది. వారు చెప్పినట్లు కొన్ని రికార్డులు లేవు. కొన్ని సర్వే కూడా కాలేదు. అటువంటి గ్రామాలలో అవసరాన్ని బట్టి అందుకే ఆ పదం వాడాను, సర్వే కంప్లీట్ చేసి, కంప్యూటరైజ్ చెయ్యాలనే ప్రతిపాదన ఉంది. ఫార్మర్స్‌నుంచి కూడా కొంత కంట్రిబ్యూషన్ చేసుకోగలిగితే ఈజీగా ఉంటుంది. మీరంతా ఆలోచించి చెప్పండి. రు.10 చొప్పున రైతుల నుంచి ఎకరానికి వసూలు చేసుకుంటే, మొత్తం కంప్యూటరైజేషన్‌ను పూర్తి చేసి, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్, అడంగల్, 10 (1) ఏది కావాలన్నా తొందరగా ఒక గంటలో ఎం.ఆర్.వో ఆఫీసులో తెచ్చుకునే అవకాశం ఉంటుంది. ఆ ప్రతిపాదన చేపడుతున్నాము. బాగుంది అని అంటే ఈ సెషన్‌లోనే బిల్లు పెట్టి, టైం బౌండ్ పెట్టి, ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలని పెట్టుకుని నిర్దిష్టంగా ఈ కార్యక్రమాలు పూర్తి చేసే అవకాశం ఉంటుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.ఎల్. రవీంద్రా రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు తెలంగాణాలో, రాయలసీమ ప్రాంతంలో చాలా గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం అయ్యే పరిస్థితి ఉంది. రీసర్వే జరగలేదు. బిల్లు తెస్తే మేము సపోర్టు చేస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నేను బిల్లు తెస్తాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి) :- అధ్యక్షా, మంత్రిగారు బిల్లు తెస్తామని అన్నారు. చాలా సంతోషం. బలహీన వర్గాల వారికి ఇండ్ల స్థలాలు ఇస్తున్నాము కాని ఇంతవరకూ పట్టాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఆక్రమణదారులు కోర్టుకు వెళ్లారు. పట్టాలు ఇవ్వవలసిన పరిస్థితులలో, పట్టాలను ఇవ్వలేకుండా ఉన్నారు. మంత్రిగారు బిల్లు తెస్తామన్నందుకు సంతోషంగా ఉంది. బలహీన వర్గాల వారి పరిస్థితులు మెరుగుపడతాయని మనవి చేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) :- గ్రామాలవారీగా సర్వే నెంబరు అంటున్నారు. హైదరాబాద్ సిటీలో చాలా గందరగోళంగా ఉంది. ప్రభుత్వ భూములేవి, ప్రయివేట్ ఆస్థులేమిటి అనేది చెప్పలేకపోతున్నారు టౌన్ సర్వే జరిగింది. దాని వల్ల ప్రభుత్వ భూములలో దురాక్రమణదారులు ఆక్రమించుకుని ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రతి దానికి ల్యాండ్ గ్రాబింగ్ కోర్టుకు బుక్ చేసినా టౌన్ సర్వే వల్ల కోర్టులో నిలువ లేకపోతున్నది. ప్రభుత్వం కోట్ల రూపాయలను నష్టపోతున్నది. టౌన్ సర్వేని సిటీకి సంబంధించి ఎప్పుడు రీసర్వే చేస్తారు?

---

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో సర్వేకి ఆంధ్ర ప్రాంతంలో సర్వేకి తేడా ఉండి. ఇది బాంబే సర్వే. అది మద్రాస్ సర్వే. తెలంగాణా సర్వే నెంబరులో అయిదారుగురు పంచుకుని 1, 2 3 అంటు సర్వే నెంబరుకు చేరుస్తారు. ఆంధ్రాలో సబ్ డివిజన్ చేసే అవకాశం ఉంది. ఇక్కడ సబ్ డివిజన్‌కు అవకాశం లేకపోవడం వల్ల రైతు స్వాధీనంలో ఎంత ఉందనేది స్పష్టంగా లేదు. దానికోసం సబ్ డివిజన్ చేసే పద్ధతి పెట్టాలి. రెండు సర్వేలు ఒకే రకమైన పద్ధతిలో ఉండకపోతే నష్టం జరుగుతున్నది. సబ్ డివిజన్‌ను ఇక్కడ కూడా ఏర్పాటు చెయ్యాలి. ఇది వరకు కొంత సర్వే చేసి రికార్డు పెట్టారు. దాని తరువాత చెల్లదు అన్నారు. ఆ సర్వే రికార్డు కూడా పనికి వస్తే తీసుకుని, మిగతాది కూడా సర్వే చేస్తే బాగుంటుంది. రైతులకు రు. 10 వేసినా నష్టం ఉండదు. తెలంగాణాలో ప్రత్యేకమైన సర్వే అవసరం ఉంది. లేకపోతే ఒక సర్వే నెంబరులోనే 1, 2 అంటూ వేసుకుంటూ పోతే ఎవరి చేతిలో భూమి ఎంత ఉందన్నది తెలియని పరిస్థితి ఉంది. సబ్ డివిజన్ వారీగా సర్వే చేసుకుంటూ పోతారా?

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ సభలో బిల్లు పెడతాము అన్నారు. చాలా సంతోషం. ముఖ్యంగా వారి దృష్టికి రెండు విషయాలు తెస్తాను. ఈ రోజు పేపర్‌లో చూశాను. ఎక్స్, టి.డి.పి మినిష్టర్ గవర్నమెంటు భూమిని అమ్ముకున్నారని పేపర్‌లో వచ్చింది. ఎక్స్ మినిస్టర్ ఆయన.

(ఇంటరప్షన్స్)

గౌరవ సభ్యుడు :- ఇప్పుడు తెలుగుదేశం కాదు, కాంగ్రెస్.

శ్రీ డి.నాగేందర్:— ఎవరో సరే. ఎక్స్ మినిస్టర్ అమ్ముకున్నారు అని వచ్చింది. ప్రతి దానికి ఇట్లా చెప్పిపోతే ఎట్లా? గవర్నమెంట్ భూమిని అమ్ముకుంటున్నారు అని చెబుతున్నాను. తప్పా? చెప్ప వద్దా?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— నాగేందర్‌ను మాత్రమే నేను ఎలవ్ చేస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్:— మరొకటి. ఈ ఎన్‌కంబరెన్స్‌ల క్రింద మంత్రిగారు చెప్పారు. ప్రాపర్టీ ఒకరి పేరు మీద ఉంటే ఈ సర్టిఫికేటు మరొక పేరుతో దొరుకుతుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో వెరిఫై చెయ్యండి. ప్రాపర్టీ ఒకరి పేరుతో ఉంటుంది. డబ్బులు తీసుకుని సర్టిఫికేట్ ఇస్తారు. కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఈ అవకతవకల మీద చర్యలు తీసుకోవాలి.

(ఇంటరప్షన్స్)

ఉన్న మాట చెబుతున్నాను. భూములు అమ్ముకుంటున్నారు చెప్పాను. తప్పా?

శ్రీ సిహెచ్.విద్యాసాగర్ రావు:— అధ్యక్షా, ఆ మంత్రిగారు టి.టి.పిలో ఉండగా మొదలుపెట్టారు. మళ్లీ టి.డి.పి. వచ్చిన తరువాత అరెస్టు అయినారు. మధ్యలోనే ఎందుకో వదిలిపెట్టారు.

(ఇంటరప్షన్స్)

9.10 ఉ. మరియు 9.20 ఉ. శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:— అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు రీ సర్వే చేయాలంటే కనీసం నాలుగు సంవత్సరాలు, 5 సంవత్సరాలు పడుతుందని అంటున్నారు. ఇప్పుడు మండలాల్లో సర్వే లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వెంటనే ఖాళీగా వున్న సర్వేయర్ పోస్టులను ఫిలప్ చేసే ప్రతిపాదన వున్నదా?

శ్రీ పి.రామస్వామి (మహారాజ్‌గంజ్):— అధ్యక్షా, క్యాపిటల్ సిటీలోనే ఎంతో మంది నాయకులు మహానాయకులు శ్మశాన వాటికలను కూడా అమ్ముకునే పరిస్థితి వున్నది. వాటిని సర్వే చేయించి, బౌండరీస్ ఫిక్స్ చేసి, కాంపౌండ్ వాల్ కడితే కనీసం చచ్చి బొందలో వున్న వాళ్లు సంతోషించి మనలను ఆశీర్వదిస్తారని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ కె.భీక్షం:— అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతాలలో ఐ.టి.డి.ఎ. పరిధిలో భూముల పట్టాలు ఒకరి చేతిలో, వ్యవసాయం మరొకరి చేతిలో వున్నది. ఫారెస్టు వాళ్లు కూడా ట్రయిబల్సును ఇబ్బందులు పెడుతున్నారు. అందుకని ఫారెస్టు వాళ్లతో, రెవిన్యూ వాళ్లతో జాయింట్ సర్వే చేయిస్తారా?

శ్రీ ఆర్.గాంధీ (వేపంజరి):- అధ్యక్షా, ఎస్.సి.,ఎస్.టి., బి.సి., కులాల వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చే దానికి ప్రభుత్వం వెళ్లి పట్టాదారుల వద్ద కంపల్సరీగా ల్యాండ్ ఎక్విజేషన్ క్రింద ఆ భూమిని తీసుకుని వాళ్లకు పట్టాలు ఇచ్చిన తరువాత కూడా ఆ భూస్వాములు కోర్టుకు పోయి స్టే తెచ్చుకున్న కేసులు దాదాపు 15 సంవత్సరాలుగా కోర్టులో వున్నవి. ఆ ఇళ్ల జాగా లేని వాళ్లు ఇంకా అలాగే ఇబ్బంది పడుతున్నారు. రెవిన్యూ మంత్రిగారు బిల్ పెడతామని చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- మెయిన్ క్వశ్చన్ ఏమిటో చదువుకుని ప్రశ్న అడగడం మంచిది. కూర్చోండి.

శ్రీ యన్ వెంకటయ్య (కొడంగల్):- అధ్యక్షా, 1945వ సంవత్సరంలో మా దగ్గర కొన్ని విలేజెస్ సర్వే చేశారు. జాగీర్ అబాలిషన్ తరువాత అది నోటిఫికేషన్ చేసేటప్పటికి 1965వ సంవత్సరం వచ్చింది. అది 1975వ సంవత్సరంలో ఇంప్లిమెంటేషన్‌కు వచ్చింది. ఆ ఇంప్లిమెంటేషన్ చేసిన తరువాత చాలా మార్పులు వచ్చాయి. తగాదాలు వచ్చాయి. అందుచేత ఇలాంటి పరిస్థితి రాకుండా మంత్రిగారు టైమ్ బౌండ్‌గా ఒక సంవత్సరమో, రెండు సంవత్సరాలో పెట్టి పని చేయించగలిగితే మంచిది. 20 సంవత్సరాలు దాటి పోయిన తరువాత దాని స్వరూపమే మరిపోతుంది కాబట్టి దయచేసి టైమ్ బౌండ్‌గా చేయిస్తారా?

శ్రీ ఎం.కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, ఈ ప్రశ్న ప్రధానంగా రీ సర్వే గురించి వేసినది. వ్యవసాయ భూములు కానీ, పట్టణ భూములు కానీ రీ సర్వే చేసేటప్పుడు తెలంగాణాలో ఇప్పటికి కూడా దేవాలయాలకు సంబంధించిన వ్యవసాయ భూములు దాదాపుగా 30, 40 సంవత్సరాల నుంచీ పేద రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు రికార్డులో మాత్రం వాళ్ల పేర్ల మీద లేదు. వాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాళ్ల పేర్ల మీద అయ్యేటట్లుగా చట్టంలో అవకాశం కల్పిస్తారా? హైదరాబాద్ సిటీలో చాలా భూములు సర్వే సక్రమంగా లేకపోవడం వలన అన్యాక్రాంతం జరుగుతూ వున్నదని బద్దం బాల్‌రెడ్డిగారు చెప్పారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్టు వచ్చినప్పుడు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు అయింది. దానికి ప్రత్యేకంగా ఆఫీసులు కూడా పెట్టి చేస్తున్నాము. అందుచేత ఇప్పటి వరకు మిగులు భూములు ఎన్ని తేలాయి? ఆ మిగులు భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదా? సర్వే చేసేటప్పుడు దీనిని కూడా వివరంగా రికార్డు పెడతారా?

శ్రీ ఎం. కాశిరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు సర్వే చేసే దానికి బిల్ ప్రవేశ పెడతామని మంత్రిగారు చెప్పినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. ముఖ్యంగా చాలా చోట్ల బోగస్ సెటిల్‌మెంట్ పట్టాలు పొంది వున్నారు. సర్వే అండ్ సెటిల్‌మెంట్ 11-ఎ ఇనాం అబాలిషన్ యాక్టు క్రింద దొంగ పట్టాలు కోట్లాది రూపాయలు విలువైన ఆస్తులు దర్శి, కనిగిరి ప్రాంతాల్లో పొంది వున్నారు. వీటి మీద సమగ్రమైన విచారణ జరపాలి. రెండవది ఫారెస్టు

వాళ్లు, వాళ్ల ల్యాండ్ అని రెవిన్యూ వాళ్లు వాళ ల్యాండ్ అని అంటున్నారు. రెవిన్యూవాళ్లు అనేక చోట్ల నా నియోజక వర్గంలోనే వాకిరేవు విలేజ్‌లోనే పట్టాలు ఇచ్చారు. చాలా సంవత్సరాలు సాగు చేసుకుంటున్నాపటికి కూడా ఇటీవల ఫారెస్ట్ వాళ్లు అబ్జక్షన్ చేసి రైతాంగాన్ని హెరాస్ చేస్తున్నారు. ఇలాంటి విషయాలను ఎప్పటిలోగా సాల్వ్ చేస్తారు?

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం):- అధ్యక్షా, ఈరోజు రెవిన్యూ రికార్డులలో మాత్రం అన్ సర్వే బ్లాక్ అని, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో మాత్రం వాళ్ల సర్వే రిజర్వ్ ఫారెస్ట్‌లో వున్నదని ఈ రోజు వాళ్లు చెప్పడం జరుగుతూ వున్నది. రిజర్వ్ వల్ల రిజర్వ్ ఫారెస్ట్ దగ్గర వున్న ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతోంది. ప్రభుత్వం ఆ రికార్డు వెరిఫై చేసి ఏ భూమి అనేది తెల్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, చిన్న, చిన్న చెరువులు, కుంటల క్రింద సబ్‌మెర్జ్‌డ్ ల్యాండ్స్‌కు సర్వే నెంబరు, పట్టాలు వుండడం వల్ల, రైతులకు అనుభవంలో భూమి లేకపోయినా రికార్డులలో నీటి మునక వల్ల ఎక్కువ భూమి వున్నట్లుగా నమోదు కావడం వల్ల ఇబ్బందులు వస్తూ వున్నాయి. కొందరు దానిని అడ్వాన్‌టేజ్‌గా తీసుకుని అలాంటి భూములను కూడా బ్యాంకులలో పెట్టి అప్పులు తీసకుంటున్నారు. ఇలాంటి ఇబ్బందులను తొలగించేదుకు రీ సర్వే చేసేప్పుడు వాస్తవంగా అనుభవంలో లేకుంటే అది డిలీట్ చేయాలి. అదే విధంగా కంప్యూటరైజ్ చేస్తామని గౌరవ మంత్రిగారు చెబుతున్నారు. కనుక రైతుకు సపరేట్‌గా కోడ్ నెంబరు పెట్టి వాళ్లకు ఇస్తున్న పాస్ పుస్తకాలలోనే ఆనెంబరు నమోదు చేసినట్లయితే వి.ఎ.ఓ.ల బారిన పడకుండా వాళ్లు నేరుగా పహాని పత్రం కానీ, ఏ కాపీ కావలసి వచ్చినా నేరుగా ఆపరేట్ చేసుకునే సౌకర్యం అందులో కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, చాలా మంది సభ్యులు చాలా ప్రశ్నలు అడిగారు. దీనిని బట్టి చూస్తే ఈ ల్యాండ్ ప్రాబ్లమ్ ఎంత వున్నదో రికార్డ్సు అన్నీ ఏ విధంగా వున్నాయో మనకు అర్థం అవుతుంది. 50 సంవత్సరాలకు మునుపు కొన్ని కొన్ని సర్వే జరిగితే, 70 సంవత్సరాలు, 80 సంవత్సరాలకు మునుపు కొన్ని సర్వే జరిగాయి. మరల అప్పటి నుంచి సర్వే జరగలేదు. అదే మాదిరిగా రికార్డ్సు అన్నీ ఒక దగ్గర లేవు. ఇంతకు మునుపే మిత్రులు కోదండరెడ్డిగారు కూడా కొన్ని, కొన్ని రికార్డ్సు లేవు అన్నారు. ఆ విధంగా రికార్డ్సు లేకపోవడంతో విలేజ్ అసిస్టెంట్స్ డిస్‌ప్యూట్స్ క్రియేట్ చేస్తున్నారు. గౌరవ సభ్యులు బద్దం బాల్‌రెడ్డిగారు హైదరాబాద్ సిటీలో వున్న ల్యాండ్స్‌ను సర్వే చేయిస్తారా అని అడగడం జరిగింది. దానిని ఇంకా కూలంకుషంగా ఆలోచించవలసిన అవసరం వున్నది. సర్వే అయితే చేయించవచ్చు కానీ భారత దేశంలో హైదరాబాద్ మాదిరిగా ఎక్కడా లేదని నా అభిప్రాయం. ఆ విధంగా ఒక ల్యాండ్ ముగ్గురు, నలుగురికి రిజిష్టర్ చేయడం, అగ్రిమెంట్ చేయడం, ఈ ముగ్గురు నలుగురు కోర్టులకు పోవడం ఆ విధంగా చాలా వరకు ల్యాండ్స్ అన్నీ కూడా డిస్‌ప్యూట్‌లో వున్నాయి. ఎలా దీనిని ఓవర్‌కం అవుతాము. అవసరం అయితే లీగల్‌గా కూడా యాక్ట్ ఏ విధంగా తేగలుగుతామో చెప్పండి. దానిని సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం వున్నదని తెలియజేస్తున్నాను. సర్వే ఒక్క దాని వలన సాల్వ్ కాదు. సర్వే చేసినప్పుడు టౌన్స్‌లో వున్న భూములు కూడా సర్వే చేసి ఎవరెవరి

పొజిషన్‌లో భూమి వున్నదో అది వాళ్ళకే ఎంజాయ్‌మెంట్ క్రింద ఇచ్చేటట్లుగా ఆలోచిస్తున్నాం. అది కూడా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. అదే విధంగా రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ సబ్‌డివిజన్ జరిగింది. ఆ రికార్డ్సువున్నాయి, అవి కూడా కన్సిడరేషన్‌కు తీసుకుని వేయమని చెప్పడం జరిగింది. తప్పకుండా తీసుకుంటామని తెలియజేస్తున్నాను. అదే విధంగా రామస్వామిగారు చెప్పినట్లుగా బరియల్ గ్రౌండ్స్ కూడా ఆక్యుపై చేసుకుంటున్నారు అని చెప్పడం జరిగింది. హైదరాబాద్‌లో మరీ ఇదిగా చాలా చోట్ల జరుగుతున్నది. ఈ బరియల్ గ్రౌండ్స్ అన్ని కూడా సర్వే చేయించి, అవసరం అయితే బౌండరీస్ కూడా ఫిక్స్ చేయించి రాబోయే రోజులలో ఎవ్వరు ఆక్యుపై చేసుకోకుండా కఠినమైన చర్యలు తీసుకొనడానికి ప్రయత్నం చేస్తాము. ఈ విషయంలో బాల్‌రెడ్డిగారు చెప్పిన సజెషన్స్ బాగున్నాయి. ఎందుకంటే రాను, రాను బరియల్ గ్రౌండ్స్‌ను కూడా ఆక్యుపై చేసుకుంటే రేపు చనిపోయిన తరువాత వారిని బరియల్ చేయడానికి కూడా స్థలం లేకుండా పోయే ప్రమాదం వున్నది. ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను తొలగించి బరియల్ గ్రౌండ్స్‌కు కాంపౌండ్‌వాల్ కట్టి ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం వున్నది. అది ప్రయత్నం చేస్తామని కూడా తెలియ చేస్తున్నాను. ఇన్‌క్లూడింగ్ ముస్లిం గ్రేవ్ యార్డ్స్ కూడా ఇందులో వుంటాయని తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా జాయింట్ సర్వే ఫారెస్ట్‌కు, రెవిన్యూకు డిస్‌ప్యూట్ వున్నదని చాలా మంది చెప్పారు. జాయింట్ సర్వే చాలా గ్రామాలలో డిస్‌ప్యూట్ వున్నవి ఈ సర్వేలో కవర్ అవుతుంది. ఆ విధంగా ఫారెస్ట్ ల్యాండ్స్ అన్నీ, రెవిన్యూ ల్యాండ్స్ అన్నీ డెమార్కెట్ అవుతాయి. రీ సర్వే వల్ల కొంత వరకు డిస్‌ప్యూట్ తగ్గే అవకాశాలు వున్నాయి. అదే మాదిరిగా కొంత మంది హౌస్ సైట్స్ మీద కోర్టుకు వెళ్ళుతున్నారని చెప్పారు. దానికి దీనికి సంబంధం లేదు. అది వేరే విధంగా డీల్ చేయవలసిన అవసరం వున్నది. ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా కోదండరెడ్డిగారు అర్బన్ ల్యాండ్ సీలింగ్స్ రికార్డు అడిగారు. ఆ రోజు సెంట్రల్ యాక్ట్‌ను అడాప్ట్ చేసుకున్నాము. ల్యాండ్స్ అన్నీ కూడా సెంట్రల్ యాక్ట్ ప్రకారం మనం యాక్ట్ చేసుకోవలసిన అవసరం వున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం వారు కొన్ని ఎగ్జంప్షన్స్ ఇచ్చారేమో కానీ తెలుగుదేశ ప్రభుత్వం మాత్రం ఎవరికి ఎగ్జంప్షన్ ఇవ్వలేదు. ఇవ్వదు అని కూడా తెలియజేసుకుంటున్నాను. అయితే ఈ ల్యాండ్స్‌ను ఏ విధంగా ప్రొటెక్ట్ చేయవలయునో పబ్లిక్ పర్పస్‌కు ఏ విధంగా ఉపయోగించుకోవలయునో ఆలోచించవలసిన అవసరం వున్నది. ఇది కావాలంటే సమ్ అదర్ టైమ్‌లో మనం చర్చించుకోవచ్చు. కాశిరెడ్డిగారు సెటిల్‌మెంట్స్ గురించి మాట్లాడారు. అది కూడా నిజమే. సెటిల్‌మెంట్ పట్టాలు కూడా చాలా వరకు బినామీల పేరుతో ఇల్లీగల్‌గా ఇచ్చారు. వారు ఏదయినా స్పెసిఫిక్‌గా చెప్పగలిగితే దాని పైన చర్య తీసుకోవడం జరుగుతుంది. రాంభూపాల్‌రెడ్డిగారు ఫారెస్ట్ క్రింద మాట్లాడారు. అదే మాదిరిగా చంద్రశేఖరరెడ్డిగారు సబ్‌మెర్జ్ అయిన ల్యాండ్స్‌కు కూడా పట్టాలు ఇస్తున్నారని అవి కూడా బ్యాంకులలో పెట్టి డబ్బులు తీసకుంటున్నారని చెప్పడం జరిగింది. అది కూడా రీ సర్వేలో డిలీట్ చేయించవచ్చని తెలియజేస్తున్నాను. అయితే ఫైనల్‌గా తెలియజేసేది టోటల్ ల్యాండ్ రికార్డ్సును, స్కెచ్‌స్‌ను అన్నీ కూడా కంప్యూటరైజ్ చేయాలి అనుకుంటున్నాం. సర్వే కంప్లీట్ చేయాలి అనుకుంటున్నాం. రెవిన్యూ వ్యవస్థలో మార్పులు తెచ్చి నాగేందర్‌గారు కోరినట్లుగా కంప్యూటరైజ్డ్ పెట్టి 10–1 అడంగల్ ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్స్ అన్నీ కూడా కంప్యూటర్‌లో వచ్చే అవకాశాలు వున్నాయి. అయితే దీనికి కాస్ట్ కూడా అవుతుంది.

ఎకరాకు రు. 10 లు అవుతుంది. అందరు ఒప్పుకుంటేఈ సెషన్‌లోనే బిల్ తెస్తాను. ఒక నిర్దిష్టమైన కార్యక్రమం ఒక సంవత్సరమో, లేక రెండు సంవత్సరాలో ప్రోగ్రామ్ పెట్టుకుందాము. ఆ రెండు సంవత్సరాలలో ఇవన్నీ కంప్యూటర్ చేద్దాము. అదే మాదిరిగా కంప్యూటర్ విషయం చెప్పారు. ఈ కంప్యూటర్‌లో కూడా ల్యాండ్ రికార్డ్స్, స్కెచస్ గాకుండా టోటల్ అందరి సమాచారం కూడా కంప్యూటర్‌లో పెడతామని తెలియజేస్తున్నాను. కాబట్టి ఈ సెషన్‌లోనే దీని మీద బిల్లు తెస్తామని కూడా ఈ సభకు హామీ ఇస్తున్నాను. ఇంకా ఎవరన్నా సజషన్స్ ఇవ్వాలంటే రిటన్‌గా వ్రాసి యివ్వండి. అవి కూడా ఎగ్జామిన్ చేసి ఒక కాంప్రహెన్సివ్ బిల్లు తేవడమే గాకుండా రాబోయే రోజులలో ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయవలయునో ఆ విధంగా ఇంప్లిమెంట్ చేస్తామని తెలియజేస్తున్నారు.

శ్రీ ఎం టి చౌహాన్ :- ల్యాండ్ గ్రాబింగ్ చేశారు అంటున్నారు. ఎవరెవరు ఎంత చేశారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-అయ్యా, ఎవ్వరయితే ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్స్ కాని ల్యాండ్ గ్రాబింగ్ చేశారో ఆవిధంగా చేసిన వారిని ఈ ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుంది. తప్పకుండా చర్య తీసుకుంటాము. పత్రికలలో వచ్చిన దాని మీద చర్య తీసుకుంటాము. వారి దగ్గర అడిషనల్‌గా సమాచారం వుంటే దాని పైన కూడా చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

## కోరుట్ల ఫైనాన్సెస్ రైతులు నుండి నిధులు వసూలు చేయుట

199-

*31- శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:-హోం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వివిధ జిల్లాలలో విస్తరించియున్న ఆర్.కె. ఫైనాన్సెస్, కోరుట్ల ఫైనాన్సెస్, బహుమతులు, ప్రోత్సాహకముల ఆశచూపి రైతులనుండి డిపాజిట్లు వసూలు చేస్తూ కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయిననో, రైతుల ప్రయోజనాలను కాపాడటానికి, ఈ వ్యాపారాన్ని క్రమబద్ధమొనర్చుటకు తీసకొన్న చర్యలేవి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- (అ) అవునండి.

(ఆ) ప్రజలను మోసగించే కంపెనీలపై దృఢమైన, కఠినమైన చర్యలు తీసుకోవలసిందిగా పోలీసు అధికారులందరికి తగిన ఆదేశాలను జారీచేయడమవుతున్నది

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, కరీంనగర్, ఆదిలాబాద్, నిజాంబాద్ హైదరాబాద్ తదితర పట్టణాలలో చాలా మంది రైతులు వారు సంపాదించుకున్న కొద్ది డబ్బుతో ప్రభుత్వ పరంగా ఇచ్చే కిసాన్ వికాస పత్రాలు కానీ, ఇందిరా వికాస పత్రాలు కానీ కొంటున్నారు. 5 సంవత్సరాల తరువాత వాళ్లకు రెట్టింపు పెట్టుబడి వస్తుంది చాలా ఫైనాన్స్ కంపెనీలలో ఇవి పెడుతున్నారు. ఈ ఫైనాన్స్ కంపెనీలు ఎన్నో రెట్లు డబ్బులు సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో ఇస్తామని వాళ్లను ప్రలోభ పెట్టడమే గాకుండా కిలో బంగారం అని, స్కూటర్లు, కార్లు అని ఈ విధంగా ప్రయిజులు పెట్టి కోట్లాది రూపాయలు సేకరిస్తున్నారు. ఈ ఫైనాన్స్ కంపెనీలకు, ఢిల్లీలో అవార్డులు వస్తాయి. పెద్ద, పెద్ద కళాకారులకు కానీ, కృషీవరులకు కానీ, శాస్త్రవేత్తలకు కానీ, విద్యావంతులకు కాని అవార్డ్సు వస్తాయి. వీళ్లు కూడా ఈ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి ఎక్కువ పెట్టుబడి రైతుల దగ్గర నుంచి తీసుకుని వాళ్లు కూడా అవార్డ్సు తీసుకుంటున్నారు. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా నుంచి ఏ విధంగా తీసుకుంటున్నారనేది మంత్రిగారు చెప్పాలి. ఈ అవార్డ్సును తీసుకున్న ఫోటోస్‌ను పత్రికలలో ప్రకటించుకుని ఇందిరా గాంధీగారికి అవార్డు వచ్చింది. రాజీవ్ గాంధీగారికి అవార్డు వచ్చింది, దాని తరువాత నాకే వచ్చింది అనే పద్ధతులలో పబ్లిష్ చేయడం వలన అత్యధిక పెట్టుబడులు అని ఈ కంపెనీ వారు రైతులను మోసపుచ్చి తీసుకుంటున్నారు. వీళ్లకు 'ఘరానా మోసగాడు' అనే అవార్డు ఇస్తే బాగుంటుంది. అది ఇవ్వాలన్నా ఢిల్లీ వాళ్లే ఇవ్వాల్సిన పరిస్థితి కనబడుతున్నది. ఈ విధంగా రైతులను మోసపుచ్చుతున్నారు. ఈ కోరుట్ల ఫైనాన్స్ కంపెనీ, ఆర్.కె.ఫైనాన్స్ కంపెనీ కొన్ని వందల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారు. ఎన్ని వందల కోట్ల రూపాయల వ్యాపారం చేశారు? ఈ కంపెనీలకు ఆథరైజ్డ్‌పెయిడ్ క్యాపిటల్ ఎంత? ఈ కంపెనీలు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం రిజిస్ట్రేషన్ కాబడ్డాయా? మరి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం రిజిష్టర్ కాబడితే ఇలాంటి ప్రోత్సాహక ప్రయిజులు ఇవ్వడం అనేది నిబంధనలకు వ్యతిరేకం కాబట్టి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఈ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాతో రిజిష్టర్ అయితే 1:1 పెయిడ్ క్యాపిటల్ ఎంత వున్నదో అంత బారోయింగ్ చేయాలి. కానీ దానికి భిన్నంగా కోట్లాది రూపాయలు వసూలు చేసిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ఈ కంపెనీలు హైయ్యర్ పర్చేజ్ కంపెనీలుగా రిజిష్టర్ అయినాయా లేక లోన్ ఎక్సెటెండింగ్ కంపెనీలుగా రిజిష్టర్ అయ్యాయా? కోట్లాది రూపాయలు రైతుల దగ్గర నుంచి వసూలు చేసుకుని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగైడ్ లైన్స్‌కు వ్యతిరేకంగా, ఈ రైతులకు ఎలాంటి గ్యారెంటీ, భద్రత యివ్వకుండా హైదరాబాద్, విశాఖపట్టణం, తదితర పట్టణాలలో కోట్లాది రూపాయలు సంపాదిస్తున్న విషయం, అందరికీ తెలుసు. వీటన్నిటికి రైతులను భాగస్వాములను చేయడం కోసం ఏమయినా చర్యలు తీసుకుంటున్నారా? తీసుకుంటే ఇంతవరకు ఏమి చర్యలు తీసుకున్నారు? ఆర్థిక మంత్రిగారు ఇవన్ని ప్రభుత్వ పరంగా చూపెట్టిన ప్రోత్సాహకాలతో తృప్తిపడక డిపాజిట్‌లు తీసుకోలేకపోతున్నారు. కాబట్టి వీళ్లందరి మీద నియంత్రణ చేయడం కోసం సరైన పద్ధతి అనుసరించాలి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లు కోరుట్ల ఫైనాన్స్ కంపెనీ రు. 12 కోట్ల నుంచి రు. 15 కోట్ల టర్నోవర్ వున్నది. ఆర్.కె.ఫైనాన్స్ రు. 2 కోట్ల నుంచి రు. 3 కోట్ల వరకు టర్నోవర్ వున్నది.

ఆర్.బి.ఐ.గైడ్ లైన్స్ ప్రకారం ఫాలో అవుతున్నారు. అదే విధంగా అది రిజిష్టర్ కంపెనీ. రిజిష్టర్ చేసుకుని మొత్తం అన్నీ కూడా అపరేట్ చేస్తున్నారు. ఆంధ్రాలో ఆర్.కె.ఫైనాన్స్ బ్రాంచెస్ 17 వున్నాయి. మహారాష్ట్రలో నాలుగు బ్రాంచెస్ వున్నాయి. ఈ క్వశ్చన్ వేసే వరకు వీటి మీద మాకు ఎలాంటి కంప్లయింట్స్ రాలేదు. అంతేగాకుండా ఫోటోలు తీసుకుని వ్యాపారం చేసుకుంటున్నారని వారు అన్నారు. అది కూడా మాకు సమాచారం రాలేదు. నాకు తెలసింతవరకు ఈ రోజుకు కూడా వ్యాపారాలన్నీ కూడా ఏదో ఇంపార్టెంట్ ప్యూపుల్స్‌ను ఇనాగ్యురేషన్‌కు పిలవడం, ఆ ఫోటోలను పబ్లిష్ చేసుకోవడం ఇవన్నీ సర్వ సాధరణమైన విషయం. మా ఆఫీసుకు కానీ, డిపార్ట్‌మెంట్‌కు కానీ ఎలాంటి కంప్లయింట్ రాలేదని తెలియజేస్తున్నాను.

9.30 ఉ. శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు:- ప్రైజెస్ ఇస్తూ ప్రలోభపెడుతున్నారా అనే ప్రశ్నకు అవును అన్నారు. ఇది రిజర్వ్ బ్యాంక్ గైడ్‌లైన్స్‌కు వ్యతిరేకం. పరస్పరం కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్‌గా ఉంది కనుక మంత్రిగారు దయతో అంగీకరించాలి. హైదరాబాదులో ఒకటి కాదు, కోట్లాది రూపాయలు పెట్టి ఇండస్ట్రీస్ పెట్టారు. రు.6 కోట్లు రు. 12 కోట్లు అన్నారు కాదు, వందల కోట్లకు ఇండస్ట్రీలున్నాయి. విజయభాస్కర రెడ్డిగారు హైదరాబాదులో ఫౌండేషన్ వేశారు. రైతులకు భాగస్వామ్యం ఇస్తున్నారా? ఆరేడు వందల కోట్ల రూపాయల ఎస్టాబ్లిష్‌మెంట్ ఉంది అని రుజువు చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము. నిబంధనలకు వ్యతిరేకంగా చేస్తున్నారు. ఒక గంట నాకు టైం ఇస్తే చెబుతాను. కన్‌స్ట్రక్షన్స్ కానీ ఇండస్ట్రీస్ కానీ, నేను వాటి విషయం దాచడం లేదు. సి.ఎం.గారి చర్చ తరువాతే ఈ ప్రశ్న వేశాము. కోట్లాది రూపాయలు రైతుల డబ్బు వసూలు చేసి, దానికి జవాబుదారీ లేకుండా నమ్మకం కలిగించే ప్రతాలు లేకుండా ఈ విధంగా ఎస్టాబ్లిష్‌మెంట్ చేస్తే దానిని నియంత్రణ చేసే పరిస్థితి లేకుండా మనం కూడా బానిసలుగా అవుతున్నాము. నా వద్ద సమాచారం రెడీగా ఉంది. వారికి సమాచారం రాలేదంటే రానివ్వరు. మన బడ్జెట్ ఎంత? లోటుతో ప్రారంభించాము. వీళ్లు వందల కోట్ల రూపాయలతో వ్యాపారం చేస్తుంటే, దాన్ని మేము రుజువు చేస్తామంటున్నాను. మీ ఛేంబర్‌లో మీటింగ్ పెట్టండి. రిజర్వ్ బ్యాంక్ గైడ్‌లైన్స్‌కి వ్యతిరేకంగా చేస్తున్నారు. ఇంత వరకూ కంప్లయింట్ రాలేదంటే ఎట్లా? మీ జవాబులో చెప్పారు. అడిగిన సప్లమెంటరీకి దానికి సంబంధం లేదు. పెయిడ్ క్యాపిటల్, ఆథరైజ్డ్ క్యాపిటల్ ఎంత? హైర్ పర్చేజ్ ఎంత? మంత్రిగారు వారి ఛేంబర్‌లో సమావేశం పెడితే, ఉన్నతాధికారులతో ఈ సమస్య చర్చించవచ్చు. వేలాది మంది రైతులు వారి అమూల్యమైన సంపదను కోల్పోయే ప్రమాదముంది.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఆర్.కె.ఫైనాన్స్ 1956, కంపెనీ యాక్టు క్రింద, 1971 చిట్‌ఫండ్ యాక్టు క్రింద రిజిస్టర్ అయింది. ఆర్.బి.ఐ. గైడ్‌లైన్స్‌ని ఫోలో అవుతున్నారు. డిపార్ట్‌మెంట్‌కి ఇంత వరకూ ఎటువంటి కంప్లయింట్ రాలేదు. విద్యాసాగర రావుగారు కంప్లయింట్ ఇస్తామన్నారు. నాకు ఇవ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:— మంత్రిగారే ఒప్పుకున్నారు. వాళ్ళు బిజినెస్ చేసుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్:— కంప్లయింట్ ఇవ్వమంటున్నారు కనుక వివరాలు ఇవ్వండి. దాని మీద ఎంక్వయిరీ చేస్తారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:— లాటరీస్‌ని బ్యాన్ చేస్తున్నారు. సామాన్యుడిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటివి కూడా చూడాలి. అథరైజ్డ్ క్యాపిటల్ ఎంత? పెయిడ్ క్యాపిటల్ ఎంత? ఆర్.బి.ఐ. చెప్పిన ప్రకారం 1 : 1 కలెక్ట్ చెయ్యాలి. అట్లా కాక ఎన్నో రెట్లు కలెక్ట్ చేస్తున్నారు. జవాబులో చెప్పారు. రిజర్వ్ బ్యాంక్ గైడ్‌లైన్స్‌ని ఫాలో కావడం లేదు. ప్రైజ్‌లనిచ్చి, వసూలు చేస్తున్నారు. ఇది ఆర్.బి.ఐ. రూల్స్‌కి వ్యతిరేకం. మినిస్టర్‌గారు వారి చేంబర్‌లో మీటింగ్ పెడితే, మా సమాచారం అందిచేస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:— రు. 15 లక్షలు అథరైజ్డ్ క్యాపిటల్. దీని ప్రకారం చేస్తున్నారు. నా ఛేంబర్‌లో మీటింగ్ పెడతాము. వారిని పిలుస్తాను. మాట్లాడుదాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:— దీనికి సంబంధించిన అధికారులను పిలవండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:— అందరినీ పిలుద్దాము.

## మూత్రపిండములను తొలగించుట, మార్పిడి చేయుటలో కుంభకోణం

200—

*413— సర్వశ్రీ కోనేరు నాగేశ్వరరావు (కొత్తగూడెం) బద్దం బాల్‌రెడ్డి, డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):—ఆరోగ్య, వైద్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఈ రాష్ట్రంలో బీద, అమాయకులైన వ్యక్తుల నుండి మూత్ర పిండములను తొలగించుట మార్పిడిచేయుటలో, ఏదైనా కుంభకోణం ఇటీవల బయల్పడినదా;

(ఆ) అయినచో, సంస్థలు, వ్యక్తులు ఇట్టి అక్రమ చర్యకు పాల్పడకుండా నివారించుటకు తీసికొన్న చర్యఏమి?

ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి (శ్రీ ఏ. మాధవరెడ్డి):— (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.నాగేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారు లేదని, ఉత్పన్నం కాదనే అన్నారు. అందరికీ తెలుసు. ఈ మధ్యన పేపర్లలో కూడా వచ్చింది. మన రాష్ట్రం నుంచి ప్రక్క రాష్ట్రమయినా కర్నాటకకు కొందరిని తీసుకువెళ్ళి కిడ్నీలు మార్పిడి జరుపుతున్నట్లు విన్నాము. డబ్బు ఇస్తామని చెప్పి, ఇవ్వలేదని కూడా వచ్చింది ఇది పెద్ద స్కాండల్. దాని గురించి ఈ మధ్య అసెంబ్లీలో వచ్చింది. ఇప్పుడయినా ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం నుంచి పేదలను తీసుకెళ్ళి, ఈ విధంగా దోపిడీ చెయ్యకుండా కట్టుదిట్టాలు చేస్తారా?

శ్రీ ఎ.మాధవ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగారు. మన రాష్ట్రంలో మాత్రం ఇటువంటివి ప్రభుత్వ దృష్టికి రాలేదు. వారు చెప్పినట్లుగా బిల్లు కూడా తెచ్చాము. దాని మీద ఆథరైజేషన్ కమిటీ తీసుకున్నాము. నాన్ రెలిటివ్స్ డోనార్స్ అయితే ఆథరైజ్డ్ కమిటీ ముందుకు రావడం జరుగుతున్నది. ఇంత వరకూ 43 మంది ఈ కమిటీ ముందుకు వచ్చారు. 5 గురికి పర్మిషన్ ఇచ్చారు. మన రాష్ట్రంలో అటువంటివి జరుగుతున్నట్లు ప్రభుత్వ దృష్టికి రాలేదు. బయట రాష్ట్రాలలో జరుగుతున్నట్లు చెప్పారు. మన రాష్ట్ర పరిధిలో ఉన్నంత వరకూ అటువంటివి జరగడానికి వీలు లేకుండా చర్యలు తీసుకుంటాము.

### ఆవాస పాఠశాలలు

201–

*725– సర్వశ్రీ కె. యర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురము):– జి.బాబురావు, (చీపురుపల్లి), నేరెళ్ళ అంజనేయులు (ఎల్లారెడ్డి), సి.కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్):– ప్రాథమిక, సెంకడరీ విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మన రాష్ట్రంలో ఉన్న 92 ఆవాస పాఠశాలలలో ఒక్కొక్క దానిపై రూ. 2 కోట్లు పెట్టుబడిగాను, రూ. 30 లక్షలు ఆవృత వ్యయంగాను, ప్రతి విద్యార్థిపై రూ.6,500 చొప్పున ప్రభుత్వం ఖర్చు పెడుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) 1994వ సంవత్సరంలో ఎస్.ఎస్.సి. విద్యార్థులలో 72 మంది మాత్రమే పరీక్షలో ఉత్తీర్ణులైనారా;

(ఇ) ఆ సంవత్సరంలో 9 పాఠశాలలు నూటికి నూరుశాతం ఫలితాలను సాధించిన విషయం, మహబూబ్ నగర్ జిల్లా మన్ననూర్ ఆవాస పాఠశాల విద్యార్థులు ఒక్కరు కూడా ఉత్తీర్ణులు కాని ప్రత్యేకతను సాధించిన విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, అందుకు గల కారణా లేమి; తీసుకోదలచిన ప్రత్యుపాయ చర్యలేమి?

ప్రాథమిక, సెకండరీ విద్యాశాఖ మంత్రి శ్రీ చిక్కాలరామచంద్రరావు:– (అ) లేదండీ. 107 సంస్థల పై ప్రధాన పనులకు గాను ఇప్పటివరకు రూ.20.31 కోట్లను ఖర్చు చేయడమయింది. ఒక్కొక్క పాఠశాలపై ఏడాదికి రూ.20.85 లక్షల ఆవృత పైకం మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది. సగటున ఒక్కొక్క విద్యార్థికి అయ్యేఖర్చు రూ. 6,110.00.

(ఆ) లేదండీ. 1993–94 విద్యా సంవత్సరంలో 4913 మంది విద్యార్థులు ఎస్.ఎస్.సి. పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారు.

(ఇ) 1993–94 సంవత్సరంలో 33 సంస్థలు నూటికి నూరు శాతం ఫలితాలను సాధించాయి. మన్ననూరులోని ఆంధ్రప్రదేశ్ బాలుర నివాసిక పాఠశాలలో 48 మంది విద్యార్థులకు గాను 31 మంది విద్యార్థులు ఎస్.ఎస్.సి. పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారు.

(ఈ) మన్ననూరు నివాసిక పాఠశాలను ఆదిమ గిరజన తెగలవారి కోసం ఉద్దేశించడమయింది. విద్యా ప్రమాణాలను మెరుగుపరచెందుకు విద్యా సంవత్సరం ప్రారంభిం నుండి బోధనల ద్వారా ముమ్మర కోచింగును చేపట్టడం జరిగింది.

శ్రీ గద్దె బాబూరావు:– అధ్యక్షా, ఈ పాఠశాలలలో ఒక్కొక్క విద్యార్థికి రు.610 ఖర్చు అన్నారు. ఈ పాఠశాలల వల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు, మంచి రిజల్ట్సు వస్తున్నాయా? అయితే ఈ సంవత్సరం క్రొత్తగా అటువంటి పాఠశాలలను పెట్టే ప్రతిపాదనలున్నాయా? 1993–94వ సంవత్సరంలో 33 సంస్థలలో నూటికి నూరు శాతం రిజల్ట్సు వచ్చాయన్నారు. స్వచ్ఛందంగా వచ్చాయా? అట్లా వస్తే అక్కడ గల టీచర్స్ వాళ్ళ శిక్షణకు తీసుకున్న చర్యలేమిటి? మంచి రిజల్ట్సు వచ్చాయి కనుక స్వచ్ఛందంగా వచ్చి ఉంటే, ఇతర పాఠశాలలలో కూడా ఆ పద్ధతులు అవలంభించడానికి చర్యలు తీసుకుంటారా? ఇప్పటికే ఏమైనా మొదలు పెట్టారా? అట్లాగే మన్ననూరు పాఠశాలలో ఎస్.టి. విద్యార్థులకు విద్యాప్రమాణాలు మెరుగుపరచడానికి, విద్యాసంవత్సరం ప్రారంభం నుంచి చక్కదిద్దడానికి ముమ్మర కోచింగ్‌ను చేపట్టడం జరిగిందన్నారు. అంటే అదనంగా క్లాసులు పెడుతున్నారా? నైట్ క్లాసెస్ పెడుతున్నారా? వాటి వల్ల ఫలితాలు వచ్చాయా, లేదా?

శ్రీ చిక్కాల రామచంద్ర రావు:– ఈ రాష్ట్రంలో 114 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. 99 పాఠశాలలు ఉన్నాయి. 1 నుంచి 10వ తరగతి వరకూ ఉన్నాయి. 13 జూనియర్ కాలేజీలు, 2 డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. మొత్తం 86 స్కూల్స్ నుంచి ఎస్.ఎస్.సి. పరీక్షలకు హాజరయిన విద్యార్థులు 5,645 మంది. అందులో ఫస్ట్ క్లాస్‌లో పాసయిన వారు 3808 మంది. సెకెండ్ క్లాస్, 855 మంది థర్డ్ క్లాసు 250 మంది. 732 మంది ఫెయిల్ అయినారు. 4193 మంది పాస్ అయినారు. 87 శాతం రెసిడెన్షియల్ స్కూల్స్‌లో రిజల్ట్సు వచ్చాయి. ఇంకా పటిష్టం చేసేందుకు చాలా చర్యలు తీసుకుంటున్నాము. అడిషినల్ కోచింగ్ ఇచ్చి 100 శాతం రిజల్ట్సు తెప్పించాలని కోరుతున్నాము. రాష్ట్రవ్యాప్తంగా దీని కోసం 1995–96లో రు.35 లక్షలు

9.40 ఉ. కేటాయించాము. అన్ని చర్యలు తీసుకుంటున్నాము. మన్ననూరులో 45 మందిలో 31 మంది పాసయ్యారు. 29 ఫస్ట్ క్లాసులు. 2 సెకెండ్ క్లాసులు వాచ్చాయి. ఈ సంవత్సరం కూడా స్కూల్సులో విద్యాప్రమాణాలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## అంతర్జాతీయ వ్యవసాయ నిధినుండి సహాయం

202-

*545- శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- గిరిజన సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ) కు రోమ్‌లోని అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి నిధి (ఐ.ఎఫ్.ఎ.డి.) సమకూర్చిన సహాయం చాలా లాభదాయకంగా ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఎంత సొమ్ము సమకూర్చారు; లాభం పొందిన జిల్లాల పేర్లేమి?

గిరిజన సంక్షేమ శాఖమంత్రి (శ్రీ జి. నగేష్):- (అ) అవునండీ.

(ఆ) ఆంధ్రప్రదేశ్ గిరిజనాభివృద్ధి ప్రాజెక్టును మొత్తం రూ.77.97 కోట్ల ఖర్చుతో 1991-92లో ప్రారంభించడమయింది. ఇది ఏడు సంవత్సరాల కాలంపాటు అమలులో ఉంటుంది. ఇది నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజన్సీలలో అంటే శ్రీ కాకుళం జిల్లా శీతంపేట, విశాఖపట్నం జిల్లా పాడేరు, విజయనగరం జిల్లా పార్వతీపురం తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరంలలో గుర్తించిన ప్రాంతాలలోని 63,371 షెడ్యూలు తెగల కుటుంబాలకు వర్తిస్తుంది "ఆంధ్రప్రదేశ్ పార్టిసిపేటరి గిరిజనాభివృద్ధి ప్రాజెక్టు అనే రెండవ ప్రాజెక్టును మొత్తం రూ.185.50 కోట్ల ఖర్చుతో 1994-95లో మంజూరు చేయడమయింది. ఇది మరో అయిదు సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజన్సీలలో అంటే, ఖమ్మం జిల్లా, భద్రాచలం, వరంగల్లు జిల్లా, ఏటూరు నాగారం పశ్చిమ గోదావరి జిల్లా, కోట-రామచంద్రాపురం, ఆదిలాబాదు జిల్లా, ఉట్నూరు. కర్నూలు జిల్లా, సున్నిపెంట మరియు రంగారెడ్డి నల్గొండ మహబూబ్‌నగర్, కర్నూలు ప్రకాశం, గుంటూరు జిల్లాలలోని కొన్ని భాగాలలో గుర్తించిన ప్రాంతాలలోని కుటుంబాలకు వర్తిస్తుంది.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- అధ్యక్షా, రోమ్ లోని అంతర్జాతీయ వ్యవసాయ అభివృద్ధి నిధులు నుంచి దాదాపు 28 కోట్ల రూపాయలు శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేటలో, విశాఖపట్నంలో పాడేరు. తూర్పుగోదావరి జిల్లాలోని రంపచోడవరం, విజయనగరం జిల్లాలోని పార్వతీపురం యీ నాలుగు ఏజెన్సీ ప్రాంతాలలో 63371 గిరిజన తెగల వ్యవసాయ పరంగా అభివృద్ధిపరచి తద్వారా ఆర్థికంగాప్పైకి తీసుకురావడానికి గత

నాలుగు ఏళ్లలో, 1991-92 నుంచి ప్రయత్నం చేయడం జరుగుతున్నది. 1994-95 కూడా పూర్తి కావస్తున్నది. ఏ ఏ కార్యక్రమాలు తీసుకున్నారు. ఆ కార్యక్రమాల ద్వారా 63371 కుటుంబాలలో ఎంతమంది అభివృద్ధి చెందారు? 185 కోట్లతో 8 జిల్లాలలో ప్రత్యేకంగా కొన్ని ప్రాంతాలను తీసుకున్నారు. ఆ ప్రాంతాలను తీసుకోవడానికి గల కారణాలు ఏమిటి? మైదాన ప్రాంతంలో వున్న గిరిజనులను యీ పథకం క్రింద ఎందుకు తీసుకోకూడదు? తీసుకుంటారా? తీసుకోవడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? మైదాన ప్రాంతంలో వున్న 50 శాతం గిరిజనులను 'మాడా' పథకం క్రింద తీసుకువస్తారా?

శ్రీ జి. నాగేష్:- అధ్యక్షా, మొదటి సమాధానానికి భూసార పరిరక్షణ, నీటి సంరక్షణ విద్యావంతులను చేయడం వ్యవసాయాభివృద్ధి చేయడం, పశుగణాభివృద్ధి చేయడం ప్లేన్ ఏరియాలో ఎందుకు తీసుకోవడం లేదని చెప్పడం జరిగింది. యీ పథకాల్లో వాటర్ షెడ్ ప్రకారం చెయడం జరుగుతున్నది. నాలుగు కిమిటీల ద్వారా అమలు జరుగుతా వున్నది. వాటర్‌షెడ్ ప్రాంతాలను గుర్తించడానికి యీ నిబంధనలను పాటించాలి. ఆ గ్రామాలలో 80 శాతం కంటె ఎక్కువ గేదెలు వుండాలి. 80 శాతం కంటె ఎక్కువ భూములు ఉండాలి. మారుమూల ప్రాంతాలలో యీ కార్యక్రమాన్ని చేపట్ట వలసి వున్నది. సభ్యులు 'మాడా' క్రింద తీసుకురావాలని అడిగారు. దానికి ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే సమాధానం చెపుతాను.

## స్వల్పవ్యవధి ప్రశ్న

గౌరవనీయులైన రోడ్లు భవనాలు ఓడరేవులు శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:- (అ) సుమారు 2000 అసిస్టెంట్ ఇంజనీర్ల (డిప్లొమా హోల్డర్ల) పదవులను గెజిటెడ్ పదవులుగా మార్పుచేసిన మాట నిజమేనా,

(ఆ) సదరు ఖాళీలను సత్వరమే భర్తీచేయవలసిందని మంత్రి గారు ప్రకటించాలా?

(ఇ) అయితే, సదరు పదవులను ఎప్పటికల్లా భర్తీచేయడమవుతుంది?

రోడ్లు భవనాల శాఖమంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు):- (అ) లేదండీ.

(ఆ) (ఇ) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

Sri Asaduddin Owaisi:- I request the Hon. Minister to look into this because there are vacancies in the Department This will go a long way in helping to curb red-tapism in the Government.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు:- గౌరవసభ్యులు 2000 అసిస్టెంట్ ఇంజనీర్సు అని అని చెప్పారు. అసలు డిపార్టుమెంటులో 790 మంది అసిస్టెంటు ఇంజనీర్లు పని చేస్తున్నారు. వీరిని గజిటెడ్ (డిప్లొమా హోల్డర్సు) ఆఫీసర్సుగా ట్రీట్ చేయాలని

అడుగుతున్నారు. పరిశీలించి, వారిని గజిటెడ్ ఆఫీసర్స్‌గా తీసుకోవడానికి పరిశీలించడం జరుగుతుంది. 10 సంవత్సరాల సర్వీసు వున్నవారిని గజిటెడ్ ఆఫీసర్స్‌గా తీసుకోవాలని ప్రభుత్వానికి వున్నది. ఇది పరిశీలన చేయాలని గంగోపాధ్యాయ కమిషన్ గారు ఒక రిపోర్టు పంపారు. ఫైనల్ రిపోర్టు యిచ్చిన తరువాత తగిన చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- 2000 అనే విషయం మాట్లాడము లేదు గాని కొంతమంది డిప్లోమా హోల్డర్స్‌ను గజిటెడ్ ఆఫీసర్స్‌గా చేయడం జరుగుతుందా? ఎపిపిఎస్‌సి ద్వారా అసిస్టెంట్ ఇంజనీర్స్‌ను సెలెక్టు చేసి పంపించడం జరిగింది. 1993 మార్చి నెలలో 78 అసిస్టెంటు ఇంజనీర్స్ పోస్టులకు నోటిఫికేషన్ సర్వీసు కమీషన్ వారు ఇచ్చారు. ఎగ్జామ్స్ కండక్టు చేశారు. రిజల్ట్స్ వచ్చాయి. కొన్ని జోన్స్‌లో వచ్చాయి. ప్రమోషన్స్ యివ్వడం వల్ల అడ్జెస్టు చేయడంలేదు. కాబట్టి, వారిని ఎప్పాయింటు చేయలేమని చెపుతున్నారు. ఉద్యోగాలు ఖాళీ లేవంటున్నారు. పబ్లిక్ సర్వీసు కమిషన్ ద్వారా ఎగ్జామ్స్ ఎందుకు కండక్టు చేశారు. రోడ్ల మీద మరియు మీ దగ్గరికి వారిని ఎందుకు త్రిప్పుతున్నారు. సెకండు జోన్‌లో క్వాలిఫై అయినవారిని అసిస్టెంటు ఇంజనీర్లుగా భర్తీ చేస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం వాస్తవం. సర్వీసు కమిషన్‌లో ఉత్తీర్ణులు అయిన తరువాత ఆర్. అండ్ బి. డిపార్టు మెంటుకు ఎలాట్ చేయడం జరిగింది. వెకెన్సీస్ తక్కువ వుంటె, ఎక్కువ మందిని ఎలాట్ చేయడం జరిగింది. కొన్ని జోన్స్‌లో అందరిని తీసుకున్నాము. కొన్ని జోన్స్‌లో తీసుకోలేదు. అందరిని కూడా న్యాయపరంగా తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. కాబట్టి సూపర్‌న్యూమరరీ పోస్టులను క్రియేట్ చేయాలని వ్రాయడం జరిగింది. అది ఫైనాన్సు డిపార్టు మెంటు పరిశీలనలో ఉంది. అంగీకరించాక అందరిని తీసుకోవడం జరుగుతుంది.

## సభాకార్యక్రమము

శ్రీ.డి.రమేష్ బాబు (వరంగల్):- అధ్యక్షా, వరంగల్లు జిల్లాలో ప్రభుత్వానికి సంబంధించిన మహాత్మాగాంధి మెమోరియల్ హాస్పిటల్ వున్నది. దాదాపు మూడు జిల్లాల ప్రజలు దాన్ని ఉపయోగించుకుంటున్నారు. సిల్వర్ జూబిలి ఫంక్షన్ అయి దాదాపు 10 సంవత్సరాలు అవుతున్నది. నేను అక్కడ రోగుల అవసరాలు మాట్లాడకుండా, బ్రతికున్న వారి గురించి మాట్లాడకుండా, చనిపోయినవారి గురించి మాట్లాడదలచుకున్నాను. అంతా

9.50 ఉ. చెప్పాలంటె, యీ జీరో అవర్ సరిపోదు. మా వద్ద కోల్డ్ స్టోరేజ్ లేదు. పోస్టు మార్టం రేటు చాలా ఎక్కువగా ఉంది. 1992లో 948 మందినీ, 1993లో 935 మందినీ 1994లో 1450 మందిని పోస్టుమార్టం చేశారు. కోల్డ్ స్టోరేజీ లేక ఇబ్బందిగా ఉంది. అన్ ఐడింటిఫైడ్ బాడీస్ చాలా వస్తున్నాయి. కార్పొరేషన్‌కి చెప్పినా 10, 15

రోజులయినా తీసే పరిస్థితి లేదు. దుర్వాసన బాగా వస్తోంది. డాక్టర్లు కూడా మనుషులే. ఆ శవాలను ప్రక్కన పెట్టుకుని, పోస్ట్‌మార్టం చెయ్యలేక పోతున్నారు. 6 బాడీస్ పట్టే కోల్డ్‌స్టోరేజ్ కావాలి. 7 జిల్లాలలో తప్ప ఫోరెన్సిక్ డాక్టర్లు లేరు. టీచింగ్ హాస్పిటల్స్‌లో మాత్రమే ఈ డాక్టర్లున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ కేడర్‌తో నియమించాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):- నేను జీరో అవర్ ఉపయోగించుకోను. 304 నోటీసు అనంతపురం జిల్లా కో ఆపరేటివ్ అధికారి పైన ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్:- రేపటికి పోస్ట్ అవుతుంది.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా, 31 సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో హోంగార్డ్స్ వ్యవస్థ సృష్టించడం జరిగింది. 11 వేల మంది ఇందులో పని చేస్తున్నారు. వీరికి రోజు వారి బత్తెము రు.22 మాత్రమే ఇస్తున్నారు. 7, 8 సంవత్సరాల నుంచి ఇదే ఉంది. ఈ మధ్య హోం మినిస్టర్‌గారు రు.22 ని రు.65 చేస్తామని చెప్పారు. ఆ ప్రకటన అమలుకి రాలేదు. వారు చేసేది పోలీసు కానిస్టేబుల్ డ్యూటీ. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ చూస్తారు. నైట్ అండ్ డే చేస్తుంటారు. ఇంతకంటే దారుణం లేదు. వీరికి మామూలు గుమాస్తా కాదు కదా. అటెండర్ జీతం కంటే తక్కువ. హ్యూమనటేరియన్ గ్రౌండ్స్ మీద పెంచుతారా లేదా? వాళ్ల ఫ్యామిలీలను ఎట్లా మెయిన్‌టెయిన్ చేస్తారు? గ్రాడ్యుయేట్స్, అండర్ గ్రాడ్యుయేట్స్ కూడా ఉన్నారు. పోలీస్ కానిస్టేబుల్స్ రిక్రూట్‌మెంట్‌లో హోంగార్డ్స్‌కు కొంత పర్సంటేజి పెట్టి, వీరికి ఇవ్వాలనే డిమాండ్ ఉంది. మంత్రిగారి ప్రకటన అమలు చేస్తారా? సగం సెంట్రల్ గవర్నమెంటు భరిస్తుంది కాదా? ఎందుకు మీ ప్రకటన ఎగ్జిక్యూట్ చెయ్యరు? డి.జి.పి బాస్కరరావుగారూ ఉండగా ఆయన కూడా ప్రకటించారు. సెంట్రల్ గవర్నమెంట్ యాక్సెప్ట్ చేసింది. రిక్రూట్‌మెంటలో వారికి కూడా ఇస్తాము. జీతాలు. వసతులు పెంచుతాము అన్నారు. రు.65 బత్తెం వెంటనే ఇస్తారా?

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, హోం గార్డ్స్ విషయం చెప్పారు. రు.22ను రు.65 చెయ్యడానికి ఫైనాన్స్‌కు పంపడం జరిగింది. ఈ విధంగా చేస్తే బాగుంటుందని హోం మినిస్టర్‌గా క్రొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత సిఫార్స్ చేశాను. ఫైనాన్స్ శాఖ వారు సానుభూతితో పరిశీలిస్తున్నారు. వేతనం పెంచే అవకాశం ఉంది. జిల్లాల వారిగా ఎస్.పి.లకు ఆదేశించాము. 5 శాతం నుండి 10 శాతం వరకూ అర్హత గల హోంగార్డ్స్‌ను కానిస్టేబుల్ పోస్టులలో నియమించాలని ఆదేశం ఇచ్చాము. కొందరు హోంగార్డ్స్‌ను ఆ విధంగా పెట్టడం జరిగింది. ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి అంచెల వారీగా పోలీసు కానిస్టేబుల్స్‌గా తీసుకోవడం, హోంగార్డ్స్ వేతనాలు పెంచడం అనేవి పరిశీలిస్తున్నాము.

శ్రీ పి.నాగేశ్వర రావు: చంద్రబాబునాయుడు గారు సానుభూతితో చూడాలి.

శ్రీ బి వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా 28 వేల మంది యూనివర్సిటీ, అట్లాగే ప్రభుత్వ ప్రయివేటు కళాశాలలలో పనిచేసే అధ్యాపకులు 3 కేంద్రాలలో ధర్నా చేస్తున్నారు. అని వార్త పరిస్థితులలో గత ప్రభుత్వం చేసిన ఒప్పందాన్ని గౌరవించలేదని ఉంది. దేశవ్యాప్తంగా ఇటువంటి ధర్నాలు జరుగుతున్న పరిస్థితి ఉంది. విద్యాశాఖ మంత్రిగారు సభలో ఉంటే పాజిటివ్‌గా స్పందించి ఉండేవారు. ఎవరు నోట్ చేసుకుంటున్నారు? కేంద్రప్రభుత్వం వారి ఉద్యోగులకు ఇంటిరం రిలీఫ్ క్రింద రు.100 ఇచ్చారు. పే రివిజన్ కమిటీ ఇవ్వడమే కాకుండా. ఇంటిరం రిలీఫ్ ఇచ్చారు. అట్లాగే రాష్ట్రప్రభుత్వం 1993లో సవరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చారు కాని కళాశాలల వారికి ఇవ్వలేదు. యు.జీ.సి. కూడా రు 100 ఇంటిరం రిలీఫ్ ఇవ్వాలని చెప్పింది దానిని మన ప్రభుత్వం అమలు చెయ్యడం లేదు. డి.ఎలో కొంత భాగాన్ని పెన్షన్ బెనిఫిట్ క్రింద పరిగణించాలని డిమాండ్. 1994 సెప్టెంబరులో వాళ్ళతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చెయ్యాలని ఈ డిమాండ్స్ మీద వాళ్ళు ఈ రోజు ధర్నా చేస్తున్నారు. 5-9-94న అప్పటి ప్రభుత్వం. ఆర్డర్స్ ఇస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఎన్నికల వల్ల వాయిదా వేశారు. దాన్ని అమలు చేయ్యాలని కోరుతున్నారు. ఇవి చాలా న్యాయమైన కోరికలు. మంత్రిగారు పాజిటివ్‌గా స్పందించి, చెయ్యాలని కోరుతున్నాను. కేవలం రు.100 ఇంటిరం రిలీఫ్ అడుగుతున్నారు. ప్రభుత్వం దీనిని వెంటనే అమలు చెయ్యాలని కోరుతూ ఆర్థిక శాఖ మంత్రిగారయినా ప్రకటన చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు:- వారు చెప్పింది నోట్ చేసుకున్నాము. చర్య తీసుకునేందుకు సంబంధిత మంత్రిగారి నోటీస్‌కు తీసుకువేడతాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- అధ్యక్షా, పవిత్రమైన తిరుమల కొండపైన కాంగ్రెస్ పార్టీ ఎం.ఎల్.ఎ. మబ్బు రామిరెడ్డి హోటల్ నిర్మాణం చేస్తున్నారు, లాడ్జిలు నిర్వహిస్తున్నారు. టి.టి.డి. అభివృద్ధికి వ్యతిరేకంగా ఉన్నారని శాసన సభలో మా పార్టీపరంగా దృష్టికి తెచ్చాము. అప్పుడు విజయభాస్కరరెడ్డిగారు హామీ ఇచ్చారు. అయినా కానీ యధావిధిగా యధేచ్ఛగా హోటల్ నిర్మాణానికి అనుమతినిచ్చారు. నిర్మాణం జరుగుతోంది. అక్కడి పవిత్రతకు భంగం కలిగించే విధంగా జరుగుతోంది. మళ్ళీ ఇప్పుడు 47 ఎకరాల భూమిని తిరుమలలో అన్యాక్రాంతం చెయ్యడానికి రంగం సిద్ధమయింది. 47 ఎకరాల భూమిని తాళ్ళపాక అన్నమాచార్యులవారికి 1494లో అప్పటి ప్రభువు కృష్ణదేవరాయులు ఇచ్చారు. పూల తోటలు పెంచడానికి, భగవంతుడికి పూజలు చెయ్యడానికి ఇచ్చారు. 47 ఎకరాలను 1984లో సెటిల్‌మెంట్ పట్టా అని దానికి శాంక్షన్ తెచ్చి, అమ్మే ప్రయత్నం చేస్తే అడ్డం పెట్టారు. కానీ ఇప్పుడు మళ్ళీ ఆ 47 ఎకరాలను కోట్లాది విలువ గల భూమిని అమ్మేందుకు రంగం సిద్ధమయింది. దేశంలో ప్రఖ్యాతి చెందిన సినీ, నటి, రాజకీయ నాయకులు. అడ్వకేట్లు, ప్రభుత్వ ఉన్నతాధికారులు సి.ఎం.ను తప్పుదోవ పట్టించి, చేస్తున్నారు. రెవెన్యూశాఖ మంత్రి చంద్రబాబు నాయుడు ఈ భూమిని రక్షించాలి. ఈ 47 ఎకరాలకు సంబంధించి హైకోర్టు, సుప్రీంకోర్టుకి పోయిందని అంటున్నారు. కొన్ని కోట్ల రూపాయల విలువ గల భూమిని అమ్మడానికి రంగం సిద్ధమయింది.

10.00 ఉ. అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆ మాజీ ఎం.ఎల్.ఏ. మీద యాక్షన్ తీసుకోకపోవడంలో వైఫల్యం వల్ల, యథేచ్ఛగా అక్కడ కట్టడాలు నిర్మిస్తున్నారు. మీరు సరికొత్త కుంభకోణాలకు సిద్ధంగా ఉన్నారా? వెంటనే వీటి అన్నింటిపై విచారణ జరిపించి, రాష్ట్ర శాసనసభకు నమ్మకం కల్గించే విధంగా రెవెన్యూ మినిస్టర్‌గారు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను. అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారి మీద నాకు నమ్మకం ఉంది. మేము అడిగింది ఏనాడు కాదనలేదు. "చేస్తాం, చూస్తాం" అనే అంటారు. జీరో అవర్‌లో దీనిని మెన్షన్ చేశామని కాకుండా, వెంటనే యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- మీరు జీరో అవర్‌లో మెన్షన్ చేసినప్పటికీ తప్పకుండా యాక్షన్ తీసుకొంటాం.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- యాక్షన్ ఎటు వైపు తీసుకొంటారు?

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- మీ వైపు మాత్రం కాదు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, నిన్న ఎటువంటి ప్రియర్ ఇంటిమేషన్ లేకుండా కరెంట్ తీసివేయడం వల్ల, ఉస్మానియా ఆసుపత్రిలో నిన్న జరగవలసిన సీరియస్ ఆపరేషన్లు జరగలేదు. దానివల్ల జనం చచ్చిపోతున్నారు. మనం ఇక్కడ హాయిగా, ఏ.సి.లో కూర్చొని ఉంటే పాపం అక్కడ జనం చచ్చిపోతున్నారు. కాబట్టి ఎప్పుడు ఏ టైమ్‌లో కరెంట్ తీసేస్తారో క్లియర్ కట్‌గా చెప్పితే, ఎన్ని గంటలు కరెంటు ఇస్తారో చెపితే, ఆ టైమ్‌లోనే ఆపరేషన్స్ చేసుకోవడానికి వీలుంటుంది.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- నేను ఇప్పుడే ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాను. మీరు చెప్పిన దాని మీద తప్పకుండా యాక్షన్ తీసుకొంటాం.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- హాస్పిటల్స్ గురించి అస్యూరెన్స్ చెప్పండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- మీరు ఏదయితే చెప్పారో, దాని మీద యాక్షన్ తీసుకొంటాం.

(Interruptions)

Mr.Speaker:- The Minister has said that he would take all necessary action.

Sri Asaduddin Owaisi:- Mr.Speaker, Sir, it has always, been the practice with the Municipal Corporation of Hyderabad to provide sports material during summer months to all play

gorunds in the Hyderabad City. Of late, they are not providing the material. Sir, I quote three grounds where the material has not been given. In my Constituency there is a model town colony ground to which no sports material has been given during the summer. Inspite of many representations to the Municipal Corporation of Hyderabad that the ground in Jaha Numa should be levelled no action has been taken so far. Another thing is, there is swimming pool in the Old City maintained by the Quli Qutub Shah Urban Development Authority. It has not been working for the last one year. Despite the leakage in the pipes no action has been taken. In the summer months the students want to avail of the swimming pool. The last one, is the ground at Red Hills has not been provided with any sport material. I request the Hon'ble Minister for Municipal Administration to look into the matter and provide the needed material immediately.

శ్రీ టి.వి.మోహన్‌రెడ్డి:- అధ్యక్షా, గ్రౌండ్ లెవెల్ చేయడానికి, స్విమింగ్ పూల్ రిపేర్స్ చేయడం కోసం నేను ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను. రేపో, ఎల్లుండో అయిపోతుంది. ఎక్కడయినా మెటీరియల్ ఇవ్వకపోయినా రెండు రోజుల్లో ఇస్తాం.

మిస్టర్ స్పీకర్:- నో పిటీషన్స్.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- సార్, రెడ్యానాయక్‌కు ఒక అవకాశం ఇవ్వండి.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే ముందు తమరికి, సభలోని గౌరవ సభ్యులందరికీ ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు నేను ప్రస్తావించబోయే విషయం ఈ సభలోని ఒక గౌరవ సభ్యునికి సంబంధించినది. పేరు చెప్పను. ఒక గౌరవ సభ్యుని వ్యక్తిగత జీవితానికి చెందినది. ప్రజా జీవితంలో మనం అడుగు పెట్టాక, ప్రజాప్రతినిధుల యొక్క వ్యక్తిగత జీవితం యొక్క నడవడిపై ప్రజలందరూ దృష్టిని కేంద్రీకరిస్తారు. ఎందుకంటే ప్రజా ప్రతినిధుల వ్యక్తిగత జీవితం పది మందికి ఆదర్శప్రాయం కావాలని కోరుకొంటారు. అధ్యక్షా, ఆంగ్లంలో ఒక సామెత ఉంది "మ్యారేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవన్" అని. మన మానవ చరిత్రలో వైవాహిక విధానాలు, సంబంధాలు పలు రకాలుగా ఉంటాయి. అధ్యక్షా, మన భారతీయులకు ఆదర్శప్రాయుడు సాక్షాత్తు శ్రీరామచంద్రుడు. ఆయనది ఒకటే మాట, ఒకే బాట, ఏకపత్నీవ్రతుడు. అధ్యక్షా, తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక శాసనసభ్యుడు అగ్నిసాక్షిగా వివాహమాడిన భార్య ఉండగానే, ఏ కారణం లేకుండానే, ఆమె అనుమతి లేకుండానే, మరో వివాహం చేసుకొనే ప్రయత్నంలో ఉన్నాడు....

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ డోంట్ మేక్ వైల్డ్ అలిగేషన్స్.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- అధ్యక్షా, కావాలంటే మీకు వేరుగా వచ్చి పేరు చెబుతాను. అధ్యక్షా, అతని భార్య, పిల్లలు కూడ ఇక్కడ వచ్చారు. తమకు జరగబోయే అన్యాయం గురించి, పిల్లలకు జరగబోయే అన్యాయం గురించి కొందరు పార్టీ నాయకులకు ఆమె వివరించింది. అయినా ఏమి చర్య తీసుకోలేదు. పనికందుల్నైన ఆ పిల్లలకు ఈ తతంగం అంతా తెలియదు. వారికి జరగబోయే అన్యాయం గురించి తెలియదు. ఆ సభ్యుని యొక్క పేరును నేను స్పెసిఫిక్‌గా చెప్పదలచుకోలేదు. అధ్యక్షా, మీకు తెలుసు కొద్ది రోజుల క్రితం మన ముఖ్యమంత్రిగారు మహిళల కోర్టులను ఏర్పాటు చేసే విషయం గురించి మాట్లాడుతూ చెప్పారు. కాబట్టి ముఖ్యమంత్రిగారి యొక్క ఆశయాలను బలపరిచే విధంగా తమకు తాముగా చొరవ తీసుకొని, ఆ కుటుంబం యొక్క సమస్యను పరిష్కరించగలిగితే, మన విధానాలు గౌరవవింపబడతాయి, అప్పుడు శాసనసభ యొక్క గౌరవం, ప్రతిష్ఠ పెరుగుతాయి. దయచేసి ఈ విషయంపై ఆలోచించాలని మీకు మనవి చేస్తున్నాను. మీకు కావాలంటే ఆ గౌరవ సభ్యుని పేరును మీకు ప్రత్యేకంగా చెపుతాను.

మిస్టర్ స్పీకర్:- నో పిటీషన్స్.

శ్రీ కె.రామకృష్ణ:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ కాలేజ్ టీచర్స్....

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సార్, మొన్న గురువారం నాడు కొర్వేల్‌లో జరిగిన సంఘటన మీద, సంఘ బహిష్కరణ మీద ఇక్కడ డిస్కషన్ అయిన తరువాత, మంత్రిగారి అధ్యక్షతన అఖిలపక్షాన్ని ఆ గ్రామానికి పంపి 24 గంటల్లో రిపోర్టు వచ్చే విధంగా చర్య తీసుకొంటామని అన్నారు. 24 గంటలు అయిపోయింది. 48 గంటలు కావస్తోంది. మరి ఏమి చర్య తీసుకొన్నారు? చర్య తీసుకొంటున్నది, లేనిది మీరు చెపుతారా? మీ ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం వెళ్ళారు. దేవాలయాల్లోకి వెళ్ళనీయకుండా, సంఘ బహిష్కరణకు హరిజనులు గురికాబడ్డారు. అందులోనూ వారికి అన్యాయమే, ఇక్కడ రిపోర్టు వచ్చే దాంట్లో కూడా అన్యాయం జరిగింది. ఏమి యాక్షన్ తీసకొన్నారో తెలియ చేయండి.

10.10 ఉ. శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- మేము ఏమాత్రం అశ్రద్ధ చేయడం లేదు. మీరు రమ్మంటే రాలేదు. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ తయారు చేస్తున్నారు. మేము ఏ ఒక్కర్నీ షీల్డు చేయడం లేదు. సి.ఎం.గారు వచ్చి ఆన్సర్ చేస్తారు.

(Interruptions from Sri P.Janardhana Reddy)

Mr.Speaker:- Please hear me first... Today it is being placed. Yesterday I have received the copies. Today it is being placed.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ముఖ్యమంత్రి గారిని పిలిపించండి. దళితులపైన సంఘ బహిష్కరణ జరిగింది., అన్యాయం జరిగింది.

Mr.Speaker:- Yesterday I received copies. Today it is being placed.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు.- ముఖ్యమంత్రి గారు వస్తారు. తప్పకుండా స్టేట్‌మెంటు యిస్తారు. మీ మాదిరిగా మేము ఎవరినీ షీల్డు చేసే క్వశ్చన్ లేదు. ఎవరినీ షీల్డు చేయం.

## అర్జీల సమర్పణ

శ్రీ కె.రామకృష్ణ:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ కాలేజ్ టీచర్స్ అసోషియేషన్ కు సంబంధించింది. They are observing Dharna before the Secretariat, demandi.. sanction of interim relief to all the College and University Teachers w.e. from 16-2-1992, conversion of D.A., into Pay and implementation of agreement reached by the College Teacher's Association with the State Government. దాదాపు రాష్ట్రంలో వున్న వేలాదిమంది టీచర్సుకు సంబంధించిన విషయం. వెంటనే దీనిమీద చర్య తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

(పిటిషన్ స్పీకరు గారికి పంపించారు.)

డా.అబ్దుల్ రెహమాన్ షేక్:- హోం మినిస్టరు గారి కైండ్ నోటీస్ కొరకు మీ ద్వారా కోరుతున్నాను. విశాఖపట్నం సిటీలో నడిబొడ్డున జగదాంబా సెంటరో 3-4-95 సాయంత్రం 4 గంటలకు నర్సీపట్నానికి చెందిన సయ్యద్ హుసేన్ తన మిత్రుడితో కలసి వెడుతుండగా..

మిస్టర్ స్పీకర్:- విషయం చెప్పండి.

డా.అబ్దుల్ రెహమాన్ షేక్:- అతనికి ప్రాణరక్షణ కల్పించాల్సిందిగా కోరుతున్నాను. హోం మినిస్టరు గారు వెంటనే తగు చర్య తీసుకోవాలి.

(పిటిషన్ స్పీకరు గారికి పంపించారు.)

శ్రీ డి.చినమల్లయ్య:- ఎ.పి.ఎస్.ఇ.బి. స్టాఫ్ శ్రీ చంద్రయ్య అప్లికేషను పెట్టుకున్నాడు. ఆయనకు అన్యాయం జరిగిందని, ఒక జి.ఓ.కాపీయిచ్చారని, 750 రూపాయలకు నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్ యిచ్చారని, ప్రమోషను యివ్వకుండా ఆపుతున్నారని పేర్కొన్నాడు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటిషను స్పీకరు గారికి పంపించారు.)

శ్రీ బద్దంబాల్‌రెడ్డి.- 1992-93, 1993-94లలో ఆంధ్రకేసరి బీ.ఇడి. క్రైస్తవ మైనారిటీ కాలేజీలో విద్యార్థులకు 23-10-93న హైకోర్టు పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. నాగార్జున యూనివర్సిటీలో 6 కాలేజీలలో సుమారు 1200 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయలేని పరిస్థితి వచ్చింది. వారికి పరీక్షలు జరిపే విధంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటిషను స్పీకరు గారికి పంపించారు.)

శ్రీ కె.సుబ్బరాజు.- ఆంధ్రప్రదేశ్ భవననిర్మాణ కార్మికులు పెట్టుకున్న పిటిషన్ ఇది కేరళ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణాల విషయంలో పెట్టిన స్కీమును మన రాష్ట్రంలో కూడా అమలు జరిగేలా చూడాలని కోరుతున్నారు. వెంటనే తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటిషనును స్పీకరు గారికి పంపించారు.)

శ్రీ ఎం.కాశిరెడ్డి:- కనిగిరిలో ఇందిరాప్రియదర్శిని ఎడ్యుకేషనల్ సొసైటీ బినామీ పేర్లతో పోస్టుచ్ గ్రాంటును దుర్వినియోగం చేశారని ఆధారాలతో అర్జీని పంపుతున్నారు. ముఖ్యంగా, ఎం.ఎన్.ఎం. జూనియర్ కళాశాల, కాటమరాజు జూనియర్ కళాశాల వెలిగండ్ల, వెంగమాంబ జూనియర్ కళాశాల, వరికొండపాడు, టి.పి.అండ్ వై.పి.ఆర్. కళాశాల కనిగిరి, ఇటిఎస్ అండ్ లక్ష్మమ్మ డిగ్రీ కళాశాల, పామూరు, పొట్టి శ్రీరాములు కళాశాల, దర్శిలలో లక్షలాది రూపాయలు, షాలరుషిప్పుల పేరుతో దుర్వినియోగం చేస్తున్నారు. అధికారులు లాలూచీపడ్డారు. స్వయంగా దర్యాప్తు జరిపించాలని కోరుతున్నాను.

(పిటిషను స్పీకరు గారికి పంపించారు.)

శ్రీ పి.అరుణమ్మ:- అధ్యక్షా, ఇది నాన్‌పార్మల్ సూపర్‌వైజర్సు, టీచర్సు గురించినది. గత 16 సంవత్సరాల నుంచి నాన్‌ఫార్మల్ సూపర్‌వైజర్సుగా పనిచేస్తున్నవారిని యింతవరకూ రెగ్యులర్ చేయలేదు. 1991లో మెమో నెం.2152 ద్వారా టి.టి.సి., బి ఎడ్. స్కేలుస్ కల్పిస్తామని అన్నారు గాని ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. వాళ్ళ డిమాండ్సు వున్నాయి అనియత విద్యలో పనిచేస్తున్న వారికి వేతనాలు స్కేలు, 5 సంవత్సరాల సర్వీసు వారికి రెగ్యులర్ చేయాలని కోరుతున్నారు. అలాగే టి.ఎ., డి.ఎ.లు కూడా యివ్వాలని మరొక డిమాండు పెట్టారు. పుస్తకాలు, పలకలు మొత్తం యివ్వాలంటున్నారు. జస్టిస్ కే. సింగ్ న్యాయమూర్తి గారు యిచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ద్వారా వారిని రెగ్యులర్ చేయాలని, రూ.420 నుంచి రూ.700 వరకూ చేయాలంటున్నారు.

(పిటిషను స్పీకరు గారికి పంపించారు.)

శ్రీ డి.రామమూర్తి:- మా నియోజకవర్గంలో చిలకుర్తిలో కొంతమంది భూస్వాములు ల్యాండు సీలింగు వస్తుందని తెలిసి బీదవాళ్ళకు భూములు అమ్మారు. ఆయా భూములను ఖరీదు చేసినవాళ్ళకే సర్టిఫికెట్సు యిచ్చి, అస్సైన్‌మెంటు కమిటీలో పెట్టి యిప్పించాలని.

త్రిపారం గ్రామంలో 360 ఎకరాల ఖరీదు చేశారు. ఖరీదు చేసిన వాళ్ళకే పట్టా సర్టిఫికెట్సు యివ్వాలని మనవి చేస్తున్నాను.

(పిటీషను స్పీకరు గారికి పంపించారు.)

శ్రీ గాదె లింగప్ప:- గుంతకల్ మునిసిపాలిటీలో పైపులైను లీక్ కావడం వల్ల మురికినీరు అందులో చేరి కలుషితమైన నీరు త్రాగడం వల్ల 200 మంది ప్రజలు ఆసుపత్రులలో ఎడ్మిట్ అయ్యారు. పైపులైను పాతబడిపోవటం వల్ల చాలా ప్రమాదకరమైన సంఘటనలు జరుగుతున్నాయి. పైపులైను షిఫ్టుచేయడానికి మునిసిపల్ మనిస్టరు గారు చర్య తీసుకోవాలి. మందులు, గ్లూకోజు సరఫరాతో బాటు బెడ్స్ సౌకర్యం కూడా కల్పించాలని మంత్రిగారిని మీద్వారా కోరుతూ పిటిషను సబ్మిట్ చేస్తున్నాను.

(పిటీషను స్పీకరు గారికి సంపించారు.)

శ్రీ ఎ జె వి బి మహేశ్వరరావు:- 1983-84లో అన్న ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రి వున్నపుడు హరిజన, గిరిజన కాలనీలలో రామాలయాలు కట్టుకోవడానికి రూ.5 వేలు కడితే రూ.25 వేలు యిస్తామని చెప్పడం జరిగింది. గత 5 సంవత్సరాల నుంచి వీటికి గ్రాంట్సు యివ్వడం లేదు. చాలామంది మా నియోజకవర్గంలో దరఖాస్తుల పెట్టి వున్నారు. రూ.5 వేలకు డిమాండు డ్రాఫ్టులు కమీషనరుకు పంపించారు. ఫండ్సు రిలీజు కాకుండా దేవాలయాల నిర్మాణానికి అవకాశాలు లేవు. ఎండోమెంట్సు మినిస్టరు గారు సత్వర చర్యలు తీసుకుని ఫండ్సు రిలీజు చేయించాలని కోరుతున్నాను.

శ్రీ డి.నాగేందర్:- అధ్యక్షా, ఇది హోం మినిస్టరు గారి దృష్టికి తెచ్చేది. తాండూరులో ముషీరాబాదు మండలంలో ఒక మైనారిటీ సోదరుడు పోలీసుల చేతిలో, తప్పులేమీ చేయనప్పటికీ, తన్నులు తిని కాలు ఫ్రాక్చరుకు గురి అయినాడు. హోం మినిస్టరు గారు వచ్చి స్వయంగా చూసి, అతనితో ఫోటో కూడా దిగేరు. పేపర్లో స్టేట్ మెంట్ యిచ్చారు పోలీసులమీద కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. జుడీషియల్ కస్టడీ నుంచి తీసుకువెళ్ళి యిష్టం వచ్చినట్లు కొట్టారు. మైనారిటీ ముస్లిములను రక్షిస్తామని ఒక పక్క చెబుతారు. మైనారిటీలకు రక్షణ ఎక్కడ వుంది. ముస్లిముల మీద దౌర్జన్యాలు జరుగుతున్నాయి. ఆ పిల్లవాడు ఏ తప్పు చేయకపోయినా కొట్టారు. వారి మీద చర్య తీసుకుంటామని హోం మినిస్టరు గారు చెప్పారు. ఈ విధంగా కొట్టి, హింసించిన పోలీసు అధికారులను సస్పెండు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

10 20 ఉ

శ్రీ పి జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, నిన్న, కాజాగూడ గ్రామం, రాయదుర్గ్ పోలీసుస్టేషన్ పరిధిలో డెకాయిట్ జరిగింది. ఒక వ్యక్తి చనిపోవడం కూడా జరిగింది

## ప్రకటన

### 28-4-95న బిల్లులు తీసుకొనుట గురించి

Mr.Speaker:- I am to announce to the House that the following two Bills will be taken up for consideration tomorrow, i.e., 28-4-1995.

1. The Andhra Pradesh Lotteries (Amendment) Bill, 1995 (L.A.Bill No.26/95), and.

2. The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 1995 (L.A.Bill No.27/95).

Amendments to the Bills will be received upto 5.00 p.m. today.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- 24 మందికి కాళ్ళు చేతులు నరికివేశారు. అది నా కానిస్టిట్యుయెన్సీ సార్. హోం మినిస్టరుగారు కూడా వెళ్ళారు.

మిస్టర్ స్పీకర్:- హోం మినిస్టరుగారు, దీనిపైన మీరేదన్నా చెబుతారా?

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, జనార్ధన రెడ్డిగారికి తెలుసు. నిన్న వారు కూడా వెళ్ళారు. అది వారి కానిస్టిట్యుయెన్సీయే. నిన్న రెండు గంటలవరకు ఆ గ్రామంలో నుండి ఉస్మానియా హాస్పిటల్‌కి వెళ్ళడం జరిగింది. జరిగిన సంఘటనను పరిశీలించాము. వీరు-మహారాష్ట్రకు చెందిన గ్యాంగ్ దాడిచేసినట్లు మా దృష్టికి వచ్చింది. డిఐజి గారి పర్యవేక్షణలో దర్యాప్తు జరుగుతున్నది. ఈ విషయంలో ఈ డెకాయిట్సను నిరోధించడానికి ఇతర రాష్ట్రాలతో కలిపి కోఆర్డినేట్ కమిటీ కానిస్టిట్యుట్ చేయడం జరుగుతుంది. వారిపైన కఠినమయిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్:- తాండూరు గురించి చెప్పండి.

శ్రీ పి.ఇంద్రారెడ్డి - తాండూరు నేను వెళ్ళాను. నాగేందర్‌కు తెలుసు. చర్య తీసుకోవడం జరుగుతుంది.

Mr.Speaker:- Statement to be made by Revenue Minister.

Sri P.Nageswara Rao:- One submission, Sir....

Mr. Speaker:- With regard to what?

శ్రీ పి.నాగేశ్వర రావు:- ఒక సబ్మిషన్ సార్. మేము రోజుకు 12 గంటలు కూర్చుంటున్నాము. పద్దుల మీద డిస్కషన్ జరగలేదు. We are also interested and we are cooperating with the Chair. సడెన్‌గా బిల్స్ తెచ్చిపెడుతున్నారు. అది. ఇదీ ఎక్సర్‌సైజ్ చేయాలంటే చాలా కష్టంగా ఉంది. అవసరం అయితే ఒకరోజు రెండు రోజులు పెంచుకుంటే ఇబ్బంది లేదు. డిమాండ్స్ డిస్కషన్ చేయాలి కదండి.

Mr. Speaker:- Today and tomorrow we are going to have evening sittings.

శ్రీ పి.నాగేశ్వర రావు:- ఈరోజు అసలు కుదరదు. ఈరోజుయితే వద్దు. మాకు మీటింగ్స్ వున్నాయి. మేము పాల్గొనలేము. మీరు పిలిచి మాతో మాట్లాడతామంటే మాట్లాడండి. ఎనౌన్స్ చేస్తే ఎట్లా? మిమ్ముల్ని అగౌరవపరిచినట్లు భావించవద్దు. మాకు వేరె మీటింగ్స్ వున్నాయి.

Mr. Speaker:- I will talk to you in my Chambers.

శ్రీ బి.వెంకటేశ్వర రావు:- అధ్యక్షా, మళ్లీ రెండు బిల్స్ ఇచ్చారు. వారం రోజుల ముందు ఇవ్వాలి. అంతేకాని చస్తారా బ్రతుకుతారా అనే వైఖరి సరైనది కాదు. మేము ఎమెండ్‌మెంట్స్ ఇవ్వాలి. ఆ ఛైర్‌మీద వున్న గౌరవంతో, బిల్స్ చర్చించాలనే దృష్టితో వున్నాముగానీ రోజూ చేయలేము. మాకు సమీక్షా మీటింగ్ వుంది. దయచేసి మేము ఏమీ చేయలేము. దానికి సవరణ ఇవ్వడానికి గడువు ఇవ్వాలి. కనీసం వారం రోజులయినా ఇవ్వాలి అని మీరు ఇక్కడ వున్నప్పుడు అన్నదే. మీరు కూడా అప్రజాస్వామికం చేయడం ఏమిటి?

---

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:- నన్ను చెప్పనివ్వండి సార్. తరువాత మీరు సజెషన్స్ ఇవ్వండి. ఇది బిల్లు కాదు. మీరు బి.ఏ.సిలో ఏమనుకున్నారు?

(కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌరవసభ్యులు, సిపిఐ, సిపిఎం పార్టీలకు చెందిన గౌరవసభ్యులు కొందరు లేచి అభ్యంతరం తెలుపసాగారు)

Mr. Speaker:- Please hear me... I will talk to you... I will invite you to my chamber. (Sri. P.Janardhana Reddy tried to speak) Janardhana Reddy Garu, what do you want?

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మీమీద వున్న గౌరవంతో వర్కింగ్ లంచ్ ఇచ్చినా, లేకున్నా కూర్చుంటున్నాము. నిన్న రెండు గంటలకు ఎడ్జర్న్ చేస్తామని అన్నారు. మీరే చెప్పారు.

Mr.Speaker:- I told you that I did not want to continue the House after 1.30 p.m., but you suggested to sit till 4.00 p.m.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ఈ రోజు మళ్ళీ లేబర్, హోం, ఇండస్ట్రీస్ అన్నీ కలిపి డిమాండ్స్ డిస్కషన్ చేయమని అంటున్నారు. ఇది పద్ధతి కాదు. ఈరోజు వద్దు 1.30కి ఎడ్జర్న్ చేయండి. ఈ బిల్స్ తరువాత పెట్టండి. కావాలంటే మీరు ఎక్స్‌టెండ్ చేయండి. మేము మాట్లాడు తాము. ఒకవైపు నొటీస్ అవుతున్నాయి. ఉదయం నుండి సాయంత్రం వరకూ కూర్చోవడం ఇది బాండెడ్ లేబర్‌కంటే ఎక్కువ అయిపోయింది. మమ్ముఁలను పిలిచి మాట్లాడండి. 1.30కి క్లోజ్ చేయండి.

Mr. Speaker:- I will discuss with all the Floor Leaders in my chambers ... Please take your seats...

శ్రీ సిహెచ్.విద్యాసాగర రావు:- అధ్యక్షా, మీ పర్మిషన్‌తో వారు స్టేట్‌మెంట్ చదవబోతున్నారు. ఇది ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్స్‌కు సంబంధించింది సార్. దీంట్లో 5 సంవత్సరాల....

Mr. Speaker:- Let him (Minister) read out the statement.

Sri Ch. Vidyasagara Rao:- Sir, my objection may kindly be recorded. Please give a ruling on that... ఇందులో 5 సంవత్సరాల సీనియారిటీ ఈ ల్యాండ్ గ్రాబింగ్ కేసులలో ఉంటే డిక్లరేషన్ చేయాలి. మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తుంటే....

Mr. Speaker:- Please hear me first...This is a statement to be made by the Revenue Minister. What is your objection?

Sri Ch. Vidyasagara Rao:- Sir, the Hon'ble Minister for Revenue is providing an application form. Basing on which law the Hon'ble Minister is issuing a statement?

Mr. Speaker:- Which rule is allowing you to raise an objection? It is a statement to be made by the Minister. After it is made, an objection can be raised and for which you have to give a notice.

Sri Ch. Vidyasagara Rao:- I am quoting rule...

Mr. Speaker:- There is no rule at all please.. Please take your seats... Statement to be made my the Minister for Revenue.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:- 'వినే ఓపిక లేకపోతే ఎట్లా? చెప్పింది వినండి. తరువాత రియాక్ట్ అవుదురు. ఇది మరీ అన్యాయమండి. ఇప్పుడు మేము జి.వో ఇష్యూ చేయవచ్చు. గవర్నమెంట్‌కు అధికారం ఉంది. సభలో కూడా మీ అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. అవసరం అయితే ఎమెండ్‌మెంట్ చేయాలి. ఆ విధంగా ఇష్యూ చేయాలని మేము అనుకుంటే దానికి కూడా వద్దంటే ఎట్లా? మీరు సజెషన్స్ ఇవ్వండి. నేను మాట్లాడిన తరువాత సజెషన్స్ ఇవ్వండి. తీసుకుంటాను. ముందు నన్ను చెప్పనివ్వండి. తరువాత మాట్లాడుదురు.

Mr. Speaker:- I am asking one question. The Minister wants to make a statement on the Floor of the House. So what is your point of raising the issue? I do'nt understand. No rule will permit you...Please take your seats. After the statement is made, you may raise your objections.

శ్రీ పి.నాగేశ్వర రావు:- మా అభిప్రాయం చెప్పనివ్వండి. మీరు అట్లా అంటే ఎట్లా?

Sri Ch. Vidyasagara Rao:- We do'nt have any objection... My only clarification is...

Mr. Speaker:- Either clarification or question or small question can only be raised if the Chair permits you...

(Interruptions)

Sri Ch. Vidyasagara Rao:- Hon'ble Minister is providing me with an application form.

Mr. Speaker:- I am requesting you once again...No rule or no procedure will permit you before the statement is made by the Minister. If you have any objection, you come in another form. You give a notice. Notice can be given on the statement given by the Minister. If the Speaker permits you, you can raise...

Sri M. Kodanda Reddy:- Point of order Sir...

Mr. Speaker:- No Point of order Please. This is a Statement to be made by the Minister. What is your objection? I do not know.

10.30 ఉ. Sri Ch.Vidyasagara Rao:- Sir, we are not objecting to his reading the statement. Let him read the statement. మీరు మమ్మల్ని చెప్పనివ్వకపోతే ఎట్లా? ఆనరబుల్ మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ చదవడానికి మీకేమీ అభ్యంతరం లేదు. చదవనివ్వండి. మొత్తం ల్యాండ్స్ అన్నీ రెగ్యులేట్, వేద్దాము. మంత్రిగారు ఒక అప్లికేషను ఫాం కూడా ఎన్‌క్లోజ్ చేశారు. వారు సీనియారిటీ ఆఫ్ ఎన్‌క్రోచ్‌మెంట్ ప్రకారం అప్లికేషను పెట్టవచ్చును అంటే, ఈ రోజు పేపర్‌లో వచ్చిన తరువాత Everybody will apply. Under what authority and under what rule this application form is provided to the people? Let him clarify.

Sri M. Kodanda Reddy:- Point of order, Sir...

Mr. Speaker:- What is your point of order?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఇందులో మంత్రిగారు స్టేట్‌మెంటు చేస్తున్నారు. రూల్ నెం.298 క్రింద ఇందులో "ప్రజా ప్రాముఖ్యం గల విషయాలపై మంత్రి సభాపతి అనుమతితో స్టేట్‌మెంట్ ఇవ్వవచ్చు" అంతవరకూ కరెక్టే. " స్టేట్‌మెంటు ఇచ్చే సందర్భంలో ఎటువంటి ప్రశ్నలూ అడుగరాదు" అంటే, మేము ఏ విధంగా అడగాలి; స్టేట్‌మెంట్‌కు సంబంధించినంతవరకూ మాకు అభ్యంతరం లేదు. స్టేట్‌మెంట్ చేయమనండి కాని ఇది చర్చకు ఇవ్వవలసిన అవసరం ఉంది. మేము చట్టప్రకారంగా, రూల్ ప్రకారంగా ప్రశ్నించడానికి వీలు లేదు.

మిస్టర్ స్పీకర్:- అందుకే మీరు నోటీసు ఇవ్వండని అంటున్నాను. స్టేట్‌మెంట్ చదివిన తరువాత మీరు నోటీసు ఇస్తే...

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఇందులో అవకాశమే లేదు. నేను మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

Mr. Speaker:- Kodanda Reddy Garu, there are procedures and precedents. Whenever you desire to give a notice on any statement made by the Minister, you can give it. You are at liberty to do so. But before making a statement, you are not supposed to ask for any clarifications.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- ఇది స్టేట్‌మెంట్ కాదు, ఇది పరోక్షంగా ల్యాండ్ గ్రాబర్స్‌ను ఎంకరేజ్ చేయడానికే కాని....

(అంతరాయం)

Mr. Speaker:- Hear me please....I am not hearing anyone please..

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను మీ అనుమతితో ఈ స్టేట్‌మెంట్ చేస్తున్నాను. ల్యాండ్ గ్రాబర్స్‌ను ఎంకరేజ్‌చేయాలని మాకు లేదు. మీరు సజెషన్స్ ఇవ్వండి నిలబడండి. అన్ని గవర్నమెంట్ ల్యాండ్స్ టెకోవర్ చేద్దాము. విథిన్ ఎ వీక్ టైమ్.

(అంతరాయం)

Please Cooperate...నన్ను చెప్పనివ్వండి. We are free to discuss.

(సభ్యులు శ్రీ డి. నాగేందర్‌చే అంతరాయం)

Mr. Speaker:- You are not supposed to talk like that... Please take your seats...you must have patience..Janardhana Reddy Garu, you have to control your Member.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- ల్యాండ్ గ్రాబర్స్‌ను ఎట్టి పరిస్థితులలోనూ ఒదిలిపెట్టే ప్రశక్తే లేదు. ఎవ్వరిని ఒదిలిపెట్టము. మీకు ఆ భయం అక్కరలేదు. అధ్యక్షా.. నేను మీ అనుమతితో స్టేట్‌మెంటును సభముందుకు తెస్తున్నాను. దీనిమీద సభ్యులందరూ ఏ విధంగా చర్చిస్తారో చర్చించి, లేకపోతే అవసరమైతే వేరే నోటీసు ఇస్తారో, లేక మీ అధికారాలను ఉపయోగించి ఇప్పుడు అనుమతిస్తారో మీ ఇష్టం. దీనిపైన సూచనలు కూడా ఇస్తే, లేక మీరందరూ స్టేట్‌మెంట్ తరువాత ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్స్ అన్నీ, కట్టిన బిల్డింగులు అన్నీ కూడా గవర్నమెంటు టెకోవర్ చేయాలని కూడా ఒక యాక్టు పాస్ చేస్తే, ప్రభుత్వం ప్రిపేర్డ్ గా ఉంది. గవర్నమెంట్ సిద్ధంగా ఉంది. మనం గవర్నమెంటు ప్రాపర్టీని ప్రొటెక్టు చేసుకోవాలి. అది కూడా లీగల్‌గా, ప్రాక్టికల్‌గా ఉండే విధంగా సజెషన్స్ ఇస్తే, దానిని అనుసరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను

1991 జనాభా లెక్కలలో పట్టణ ప్రాంతంగా ప్రకటించిన ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించి మార్కెట్ విలువ చెల్లింపుపై....

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

Mr. Speaker:- I am once again telling you.. Please do'nt make commentary.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- ఇది చాలా సీరియస్ విషయం. సీరియస్ విషయం కూడా అర్థం చేసుకోకపోతే ఎట్లా? స్పీకర్ గారికి అధికారం ఉంది అధ్యక్షా. మీరు అనుమతిస్తే సెపరేట్ నోటీసు ఇచ్చి ఇప్పుడే డిస్కస్ చేయమనండి. వారిని ప్రొసీజర్ తెలుసుకోమనండి. ఎందుకు అనవసరంగా డిస్టర్బ్ చేస్తారు? ఇది సీరియస్ ఇష్యూ. మేము మీ సజెషన్స్ అడుగుతున్నాము మీరు సెపరేట్ నోటీసు ఇవ్వండి.

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

Mr. Speaker:- I am not allowing... Then I have to announce that the statement is deemed to have been placed on the Table of the House. It is a statement to be made by the Minister. If you have any objection, you have to raise it later.

(తిరిగి అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:- ల్యాండ్ గ్రాబర్స్ ల్యాండ్ ఎన్‌క్రోచ్ చేసుకోడానికి కాదు. నమూనా పెట్టాము. దానిమీద సూచనలు ఇమ్మన్నాం. అది కూడా అర్థం చేసుకోకపోతే ఎలా? ఫార్మెట్ ఇవ్వడం సాంప్రదాయం. మిమ్మల్ని సూచన ఇమ్మంటున్నాము

రెవిన్యూశాఖ మంత్రిగారి వివరణ: ప్రభుత్వ భూముల అన్యాయాక్రమణను క్రమబద్ధీకరించేందుకు ప్రతిపాదిత మార్గదర్శక సూత్రాలకు సంబంధించి

1991 జనాభా లెక్కలలో పట్టణ ప్రాంతంగా ప్రకటించిన ప్రాంతాలలో వున్న ప్రభుత్వ భూములకు సంబంధించి, మార్కెటు విలువ చెల్లింపుపై అన్యాక్రమణలను క్రమబద్ధీకరించే విషయాన్ని పరిశీలించాలని ప్రభుత్వం సంకల్పించింది. అయితే, అన్యాయాక్రమణదారు నిర్దిష్ట సమయంలోపల తమ దరఖాస్తును సమర్పించాలి. ఈ క్రింది షరతులకులోబడి, ఈ భూములను క్రమబద్ధీకరించాలని ప్రతిపాదించడమయింది.

1. అన్యాయాక్రమణ 31-3-1990 తేదిన లేదా అంతకుముందు నుంచి ఉండాలి అంటే అన్యాయక్రమణ 5 సంవత్సరాలకు పూర్వమే జరిగి ఉండాలి.

2. ఆ భూమిపై ప్రస్తుతానికి నివాస కట్టడాలు మాత్రమే ఉండాలి.

3. అన్యాయాక్రమణదారు, ఆక్రమించుకున్న భూమి విస్తీర్ణం పట్టణ భూ గరిష్ఠ పరిమితి చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా ఉండరాదు. మొత్తం కమతాన్ని లెక్కకట్టేటపుడు, ఆ వ్యక్తికి సొంత భూమి ఏదైనా ఉన్నట్లయితే, ఆ భూమి విస్తీర్ణాన్ని, పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టంలోని నిబంధనల ప్రకారం, కచ్చితంగా లెక్కలోకి తీసుకోవడమవుతుంది.

4. అన్యాయాక్రమణ ఆక్షేపణీయమైనదికాని సందర్భాలకు మాత్రమే ఈ క్రమబద్ధీకరణను కచ్చితంగా పరిమితం చేయడమవుతుంది. అన్యాయాక్రమణ క్రిందగల భూమి ఏదైనా ప్రజాప్రయోజనం కోసం మరింత యోగ్యమైనదని కనుగొన్నయెడల ప్రభుత్వం తాము యోగ్యమని భావించిన విధంగా అట్టి ప్రజాప్రయోజనం కోసం ఆ భూమిని ప్రత్యేకించడానికి హక్కు కలిగివుంది. అన్యాయాక్రమణదారుడ్ని ఆ భూమిలో నుంచి ఖాళీ చేయించాలి.

5. ఈ అన్యాయాక్రమణలను క్రమబద్ధీకరించినంత మాత్రాన పట్టణాభివృద్ధి సంస్థలు లేదా మునిసిపలు సంస్థలు లేదా ఏదైనా ఇతర చట్టబద్ధమైన సంస్థల జోనింగు రెగ్యులేషన్లు లేదా ఏదైనా ఇతర నిర్బంధాల నుంచి వారిని మినహాయించినట్లుగా పరిగణించరాదు. అవసరమైన మినహాయింపులను దరఖాస్తుదారుడే కోరవలసి ఉంటుంది. వారు కోరే మినహాయింపులను, ఈ చట్టం నియమావళి లోని నిబంధనలు ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారం, పరిశీలించడమవుతుంది.

2. ఏదైనా ప్రభుత్వ భూమికి సంబంధించి 1905, ఆంధ్రప్రదేశ్ భూ అన్యాయాక్రమణ చట్టం లేదా 1982 భూదురాక్రమణ (నిషేధం) చట్టం క్రింద ఒక వ్యక్తిపై ప్రొసీడింగులు పెండింగులో వున్న యెడల లేదా ఆయనకు, ప్రభుత్వానికి మధ్య ఏదైనా న్యాయస్థానంలో సివిలు వివాదం పెండింగులో వున్నయెడల సదరు వ్యక్తి తన

స్వాధీనంలోవున్న భూమికి మార్కెటు విలువ చెల్లించడానికి ఇష్టపడిన యెడల, అట్టి అన్యాయాక్రమణను క్రమబద్ధీకరించే విషయాన్ని పరిశీలించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.

3. ప్రభుత్వం భూమిని అనధికృతంగా ఆక్రమించుకొనివున్న వ్యక్తులందరూ, అట్టి అన్యాయాక్రమణకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుపుతూ, ఇందు వెంట జతపరిచిన నిర్ణీత నమూనాలో జిల్లా కలెక్టరుకు దరఖాస్తును సమర్పించాలి. ప్రతిపాదిత ఉత్తరువును జారీచేసిన తేదీ నుంచి 45 రోజులలోపల ఈ దరఖాస్తును దాఖలుచేయాలి. దరఖాస్తుదారు, ప్రభుత్వం నిర్ణయించిన విధంగా భూమి మార్కెటు విలువను చెల్లించడం ద్వారా తన భూమి స్వాధీనాన్ని క్రమబద్ధం చేయించుకొనేందుకు తాను సిద్ధంగా వున్నానని విషయాన్ని తెలియపరచాలి. కలెక్టరుకు ఆవిధంగా దరఖాస్తు చేసుకున్న తర్వాత, ఆ భూమిని ఆక్రమించుకొనివున్న వ్యక్తి ప్రస్తుతమున్న కట్టడానికి మార్పులు చేయకుండా లేదా కొత్త కట్టడాలను నిర్మించకుండా యధాతధంగా ఉంచాలి. సదరు వ్యక్తి, పై నిబంధనను పాటించకపోయిన సందర్భంలో, ఈ ప్రతిపాదన క్రింద ప్రయోజనం పొందకుండా అట్టి వ్యక్తి కలెక్టరు నిరోధించవచ్చును. పైన పేర్కొన్న సమాచారాన్ని తెలుపుతూ నిర్ణీత సమయంలోపల ఒక వ్యక్తి ఎట్టి దరఖాస్తును దాఖలు చేయనియెడల, అట్టి వ్యక్తిపై కఠిన చర్య తీసుకోవాలి. ఆయన ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమి నుంచి ఆయనను ఖాళీ చేయించాలి.

4. క్రమబద్ధీకరణకు సంబంధించిన కేసులన్నిటిని పరిశీలించడానికి ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించి సంఘంలో ఈ క్రింది వారుంటారు:—

1. భూ సంస్కరణలు, పట్టణ భూగరిష్ట పరిమితుల కమీషనరు ... ఛైర్మను
2. హైదరాబాదు కలెక్టరు లేదా రంగారెడ్డి జిల్లా కలెక్టరు (సందర్భాన్నిబట్టి) ... సభ్యుడు
3. హైదరాబాదు జాయింట్ కలెక్టరు లేదా రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టరు (సందర్భాన్నిబట్టి) ... సభ్యుడు
4. హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ (హుడా) వైస్ ఛైర్మను. ... సభ్యుడు
5. భూ సంస్కరణల కమీషనరు కార్యదర్శి/సంయుక్త కార్యదర్శి లేదా భూ సంరక్షణ కమీషనరుకు సహాయపడుతున్న ఒక సీనియర్ అధికారి. ... కన్వీనరు

సంబంధిత రెవిన్యూ డివిజనలు అధికారిని, మండల రెవిన్యూ అధికారిని సంఘం సమావేశానికి ఆహ్వానించవచ్చును.

5. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలు మినహా ఇతర జిల్లాలకు సంబంధించి, సంఘంలో ఈ క్రింది సభ్యులుంటారు:—

| | | | |
|---|---|---|---|
| 1. | కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేటు | ... | ఛైర్మను |
| 2. | జాయింట్ కలెక్టరు మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేటు | ... | సభ్యుడు |
| 3. | మునిసిపలు కమీషనర్లు | ... | సభ్యుడు |
| 4. | పట్టణాభివృద్ధి సంస్థ ఏర్పాటు అయిన చోట్ల సదరు సంస్థ వైస్ ఛైర్మను | ... | సభ్యుడు |
| 5. | జిల్లా రెవిన్యూ అధికారి | ... | కన్వీనరు |

సంబంధిత రెవిన్యూ డివిజనలు అధికారిని, మండల రెవిన్యూ అధికారిని సంఘం సమావేశానికి ఆహ్వానించవచ్చును.

6. ఈ సంఘాలు, క్రమబద్ధీకరణకు సంబంధించిన కేసులన్నిటిని పరిశీలించి, అన్యాయాక్రమణను క్రమబద్ధీకరించాలా లేదా అనే విషయాన్ని నిర్ణయించాలి, ఎప్పటి నుండి అన్యాయాక్రమణలో ఉన్నదనే విషయాన్ని, ఏ ప్రయోజనం కోసం అన్యాయాక్రమణ జరిగింది ఆ భూమి మీద ముఖాముఖిగా ప్రభుత్వం లేదా ఎవరైనా ఇతర వ్యక్తి మీద అన్యాయాక్రమణదారు క్లెయిము, తదనుగుణమైన న్యాయస్థానాలలో పెండింగులోవున్న ఏదైనా సివిలు వివాదం లేదా ఏదైనా భూ దురాక్రమణ కేసును, ఈ సంఘాలు పరిగణనలోనికి తీసుకోవాలి. కేసును పరిశీలించిన తరువాత సంఘాలు ఆ విషయంలో యుక్తమైన నిర్ణయాన్ని తీసుకోవాలి.

7. భూముల మార్కెటు విలువ చెల్లింపుపై క్రమబద్ధీకరణ నిమిత్తం కేసులను పరిష్కరించెందుకు సంఘాలు అధికారం కలిగివుండాలి. ప్రతిపాదన పథకం క్రింద వర్తించే భూమి మేరకు 2-7-1990 తేదీగల రెవిన్యూ (అసైన్.(iii) శాఖ ఎంఎస్ నెం.635 జి.ఓ.లోను 6-12-1994 తేదీగల రెవిన్యూ (అసైన్(iii) శాఖ ఎంఎస్.నెం.1213 జి.ఓ లోను భూమిశిస్తు కమీషనరుకు, "జిల్లా కలెక్టర్లుకు నిహితమయివున్న అధికారాలను వినియోగించుకొనేందుకు సంఘాలు అధికారం కలిగివుండాలి.

8. సమర్థ అధికార వర్గం నిర్ణయించినట్టి భూమి విలువ మొత్తం పైకాన్ని, క్రమబద్ధీకరణను కోరే అన్యాయాక్రమణదారుడు ఏక మొత్తంగా ఒకేసారి చెల్లించాలి. వాయిదాల ప్రకారం చెల్లించడానికి అనుమతించకూడదు.

9. అన్ని వనరుల నుంచి వార్షికాదాయం రూ.10 వేలకు మించనట్టి భూములులేని ప్రజలు, పేద ప్రజలు నివాసిక కార్యాలకోసం ఆక్రమించుకొని వున్న అన్యాయాక్రమాణలను 50 చదరపు గజాల మేరకు మార్కెటు విలువ చెల్లించవనవరం లేకుండా ఉచితంగా క్రమబద్ధీకరించాలి. లేఆవుట్ నియమావళి ప్రకరాం, గృహనిర్మాణ పధకం, క్రమబద్ధీకరణకోసం దరఖాస్తు చేసిన భూముల నిమిత్తం సాధ్యపడేటట్లయితే, అన్యాయాక్రమణ భూమి కనీస సౌకర్యాలతో పట్టణ గృహనిర్మాణ పధకంలో భాగంగా ఉంటుందన్న షరతుకు లోబడి, క్రమబద్ధీకరణను చేయవచ్చును.

10. ఏదయినా ప్రత్యేక సందర్భంలో, కమబద్ధీకరణ సక్రమంగా జరగలేదన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లయితే సంబంధిత వ్యక్తులకు నోటీసులను తరువాత, అట్టి కేసులను ప్రభుత్వం సమీక్షించవచ్చును.

## నమూనా

తేదీగల ఎంఎస్ ఎం జి ఓ ప్రకారం ప్రభుత్వ భూమిపై అన్యాయ క్రమణను క్రమబద్ధీకరించేందుకు దరఖాస్తు

1 ఆక్రమితదారు పేరు .
2 తండ్రి పేరు :
3 ప్రస్తుత నివాస చిరునామా
4 ఆక్రమించిన భూమి వివరాలు
ఎ సర్వే నెం /గ్రామం/వార్డు నెం
బి ఆక్రమించిన భూమి విస్తీర్ణం
సి ఆక్రమించిన తేది
డి ఆక్రమణ స్వభావం :
1 నివాస కట్టడం క్రిందవున్న విస్తీర్ణం:
2 ఖాళీగావున్న ప్రాంతం :
గమనిక: పై సమాచారానికి మద్దతుగా అడంగల్/పహాణీ ఉదాహృతులను జత పరచండి

సమర్థ అధికార వర్గాల నుండి ఆక్రమణ : దారుకు ఏవైనా నోటీసులు అంది నట్లయితే, వాటి వివరాలు

భూమి అన్యాయాక్రమణ చట్టం క్రిందగాని . భూదురాక్రమణ (నిషేధం) చట్టం క్రింద గానీ దరఖాస్తుదారునిపై పెండింగులోవున్న ప్రొసీడింగుల వివరాలు

న్యాయస్థానంలో ఏవైనా సివిలు వివాదాలు : పెండింగులో వున్నట్లయితే, వాటి వివరాలు

వార్షిక ఆదాయం, అన్ని వనరుల నుండి, : రూ 10,000/-లకు మించనట్టి భూములేని పేద ప్రజల విషయంలో, మండల రెవిన్యూ అధికారికి తక్కువకానట్టి హోదాగల ఎవరైనా రెవిన్యూ శాఖ అధికారి, జారీచేసినట్టి అవసరమైన ఆదాయపు ధృవపత్రాన్ని జతపరచాలి

ప్రభుత్వ భూముల అన్యాయాక్రమణను క్రమబద్ధీకరించేందుకు ప్రతిపాదిత మార్గదర్శక సుత్రాలకు సంబంధించి·

<u>ప్రకటన</u>

శ్రీ····················గారి కుమారుడు/భార్య/కుమార్తెనయిన ·········· అనే నేను పైనతెలియచేసినసమాచారం సరియైనదని ప్రకటిస్తున్నాను ········ తేదీగల ఎంఎస్·నెం ·········· జీ·ఓ· క్రింద సమర్థ అధికార వర్గం వారు నిర్ణయించిన మార్కెటు విలువ చెల్లింపుపై- ఉచితంగా నా భూమి స్వాధీనాన్ని క్రమబద్ధం వేయించుకొనేందుకు నేను ఇష్టపడుతున్నాను·

సంతకం

తేది: పేరు పొడి అక్షరాలలో

10.40 ఉ. ఒక ఫైనల్ డ్రాఫ్ట్ తయారు చేశాము. ఇంతవరకూ జి వో ఇవ్వలేదు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ క్రింద ఎంక్రోచ్‌మెంట్స్‌కాకుండా ప్రభుత్వ ఆస్తులను కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. ఓవర్ ఎ పిరియడ్ ఆఫ్ టైమ్, కొన్ని ల్యాండ్స్ కొంత మంది ఆక్యుపై చేసుకోవడం అందులో పర్మనెంట్ స్ట్రక్చర్స్‌కి ఇవ్వడం జరిగింది. అవన్నీ ఈనాడు రెగ్యులరైజ్ చేయకపోతే ప్రభుత్వానికి ఆదాయం రాదు. ఎంక్రోచ్‌మెంట్ చేసినట్లవుతుందనే ఉద్దేశ్యంతో ఇది పెడుతున్నాము దీనిని దృష్టిలో పెట్టుకొని ఏ విధంగా ప్రభుత్వ ఇంటెరెస్ట్ కాపాడాలో, ప్రజల ప్రాపర్టీ కాపాడాలో సజెషన్స్ ఇవ్వమనండి తప్పకుండా వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రొసీడ్ అయి చర్యలు తీసకుంటామని మనవిచేస్తున్నాను

(అంతరాయం)

**Mr. Speaker:-** No clarifications Please.. You give a notice. I will definitely consider, but not now.. You give a notice.

**శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-** సజెషన్స్ ఇవ్వమన్నారు. To be on safe side...

**Mr. Speaker:-** Give a notice. Definitely I will give time.

**Sri P.Nageswara Rao:-** Tomorrow you discuss. Sir, post it tomorrow.

**Mr. Speaker:-** (Addressing Sri Ch.Vidyasagara Rao) What is your suggestion? Please tell me.

**శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-** వారనేది మేము వెల్‌కమ్ చేస్తాము. వారి ఉద్దేశ్యం ప్రభుత్వ ఆదాయం. ఎంక్రోచ్‌మెంట్‌తో బాధపడేకన్నా లీగలైజ్ చేద్దామని అన్నారు. కానీ ఒక ప్రమాదం ఉంది. At the same time you must give statement.

**Mr. Speaker:-** Minister has made a suggestion that he is seeking information or suggestions from you What is your Suggestion?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నా సజెషన్ ఏమంటే స్టేట్‌మెంట్‌లో ఇంకొకటి పెట్టండి. ల్యాండ్ గ్రాబింగ్ అని కాదు. ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ చేసినవారిని శిక్షించడానికి చట్టాలు ఉన్నాయి. అందులో ఇది భాగం కావడానికి వీలులేదు. లేకపోతే ఈనాటి నుండి ఎంక్రోచ్‌మెంట్ స్మెమల్‌టేనియస్‌గా ఉంటుంది.

Mr. Speaker:- I am asking you a different question.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అయితే వార్నింగ్ ఇవ్వాలి మంత్రిగారు.

Mr. Speaker:- How do you take up the issue which you want to discuss?

Sri Ch. Vidyasagar Rao:- I want only the Hon'ble Minister to give a warning. ఎంక్రోచ్‌మెంట్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌లో భాగంగా చెబుతున్నారు. They are not part of it. స్మెమల్‌టేనియస్‌గా ఆ లాసెస్ ఉన్నాయి. కాబట్టి ఈ రోజు ఎంక్రోచ్‌మెంట్ చేసి 5 సంవత్సరాల నుండి ఉన్నారని చిత్రీకరించే ప్రమాదం ఉంది. కాబట్టి దానిమీద ప్రికాషన్ తీసుకోవాలి. దీనివల్ల ప్రమాదం ఏర్పడుతుంది.

(అంతరాయం)

Mr. Speaker:- I am taking suggestions. Minister for Revenue, do you want to clarify at this juncture?

(Interruptions)

I will give you time. I am asking the Minister whether he is prepared to clarify. I am asking everybody. After Minister's clarification, I will come to you..

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- తమద్వారా అన్ని రాజకీయ పార్టీలవారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ల్యాండ్ గ్రాబింగ్ మొన్నటివరకూ జరిగింది. అందరికీ తెలుసు. హైదరాబాదులో కొంతమంది కండబలం, మందబలం ఉన్నవారు ప్రభుత్వ ల్యాండ్స్‌ని ఎంక్రోచ్‌మెంట్ చేసుకోవడం, ఇష్టం వచ్చినట్లు అమ్ముకోవడం జరుగుతోంది. రాబోయే రోజులలో ఎవరూ ఎంక్రోచ్‌మెంట్ చేయకుండా కఠినమయిన చర్యలు తీసుకోవాలనే దృఢ నిశ్చయంతో ఉన్నాము. ఇప్పుడు ఉండే యాక్ట్ చాలదు. ఇంకా ఏమయినా అమెండ్‌మెంట్స్ తేవాలంటే ప్రభుత్వం దానికి తయారుగా ఉంది. ఈ రోజు మేము ఒక డ్రాఫ్ట్ తెచ్చాము. ఒక స్టేట్‌మెంట్ ముందు పెట్టాము. దానిని ఆలోచించమనండి. అవసరమయితే రెండు గంటలు దానిమీద చర్చిస్తామంటే, చర్చించి ఫైనల్‌గా సూచనలను ఇవ్వమనండి. దాని ప్రకారంగా ప్రభుత్వం ముందుకు పోతుందని తమద్వారా సభకు తెలియజేస్తున్నాను.

స్పీకర్‌గారు అనుమతి ఇచ్చినట్లయితే వారంతా ఇప్పుడే సజెషన్స్ ఇచ్చినా తీసుకోడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఏది ఏమయినప్పటికీ ప్రభుత్వ భూములను కాపాడాలి. ప్రభుత్వంతో అందరూ సహకరించాలి. దానికి మేము సిద్ధంగా ఉన్నాము.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- మేము అర్థం చేసుకున్నాము. మంత్రిగారు మా సలహాలు అడుగుతున్నారు. పట్టణాలలో విలువగల భూములు కండబలం, మండబలం ఉన్నవారు ఆక్రమించుకుంటున్నారు. వందల కోట్ల రూపాయల నష్టం జరుగుతోంది. కాదనడం లేదు. [illegible] మా అభిప్రాయం చెప్పమంటే సమయం కావాలి. రేపు రెండు గంటల టైమ్ కేటాయించినట్లయితే మా అభిప్రాయాలు చెప్పుకుంటాము.

[illegible] ఇల్లీగల్ ఎంక్రోచ్‌మెంట్స్‌ని లీగలైజ్ చేయడంకోసం ఒక [illegible] ప్రభుత్వ భూముల మీద కొంత ఆదాయం [illegible] ఈ భూములు పోకుండా ఉండాలంటే ఇది [illegible] It needs to be thoroughly [illegible] మేము ఇందాక అడిగాము. ఇప్పుడే స్టేట్‌మెంట్ ఇచ్చి క్లారిఫికేషన్ అంటే రూల్ ప్రకారంగా కోదండరెడ్డిగారు చెప్పినట్లు క్లారిఫికేషన్స్ అడగడానికి వీలులేదు. unless you dispense with the rule మమ్ములను అడిగితే It has to be thoroughly discussed. రెండు గంటలు డిస్కషన్స్ [illegible] సజెషన్స్ ఇస్తాము. పాజిటివ్‌గా ఉంటే తీసుకోమనండి. లేకపోతే We will give our suggestions. We will expose this Government also.

శ్రీ [illegible] కోదండరెడ్డి:- అధ్యక్షా, [illegible] మనవిచేశాను. మంత్రిగారు ఏ ఉద్దేశ్యంతో ఈ ప్రకటన చేశారో దానిమీద మాకు అభ్యంతరం లేదు. రూల్-298 క్రింద ప్రకటన చేశారు. నేను నా వాదనను [illegible] మనవిచేస్తున్నానంటే, [illegible] ఉండాలి. వీరు [illegible] ఉండాలి. ఇదే ప్రొసీజర్ అయితే [illegible] ఉంటుంది. [illegible] ప్రకటనలు [illegible] ఉంటుంది. ఇది [illegible] రూల్-298 క్రింద ప్రకటించవలసింది కాదు. ఇది, చాలా ప్రధానమయిన సమస్య. ఇది కోర్ట్‌లో పెండింగ్‌లో ఉంది. [illegible] చేసేప్పుడు [illegible] ఉండరాదు. [illegible] చేసేది ల్యాండ్ గ్రాబర్స్‌కి ఉపయోగపడే విధంగా ఉండరాదనేది నేను మనవిచేస్తున్నాను. [illegible] అధికారం ఉంది [illegible] ఆదేశం [illegible] దీనిని బాగా సుదీర్ఘంగా చర్చించాలి. [illegible] మంచి ఉద్దేశ్యంతో దీనిని తీసుకురావాలనుకున్నారో, దానికి [illegible] సహకారం ఉంటుంది. [illegible] ఇది ప్రొసీజర్ [illegible] మనవిచేస్తున్నాను. [illegible]

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, ఈ స్టేట్‌మెంట్‌కి మేము వ్యతిరేకం కాదు· కానీ చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి· ఇవి ప్రభుత్వ ల్యాండ్స్ అయి ఉండవచ్చు· సర్‌ప్లస్ ల్యాండ్స్ ప్రభుత్వ ల్యాండ్స్ అంటారు· వక్ఫ్ ల్యాండ్స్ డీమ్డ్ టుబీ గవర్నమెంట్ ల్యాండ్స్· పువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పినట్లు రెండు గంటల డిస్కషన్‌కి ఎలౌచేస్తే బాగుంటుంది· రేపు ఎలౌ చేస్తే ఇంకా బాగుంటుంది· దీనిమీద చర్చ జరిగితే బాగుంటుంది·

10·50 ఉ· Sri Asaduddin Owaisi:- Speaker Sir, I fully agree with the demand for discussion on this subject. More over, the Statement speaks about the poor people whose income is below Rs. 10,000/-. How can these people provide information in the proforma? Most of them are illiterate. I feel that this Statement needs to be discussed.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, సెక్షన్ 298 క్రింద మీకు పర్మిషన్ ఇచ్చే అధికారం ఉంది· వారు స్టేట్‌మెంటు ఇవ్వడానికి అధికారం ఉంది· భూములు అన్యాక్రాంతం అౌతున్నాయి· దానిని రెగ్యులరైజ్ చేయాలని పాలసీ స్టేట్‌మెంటు అయితే ఫర్వాలేదు కానీ దీంట్లో కమిటీ కాన్‌స్టిట్యూట్ చేస్తున్నట్లు, అప్లికేషన్ డ్రాప్ట్ చేస్తున్నట్లు ఉంది· ఎవరికి అధికారం ఉంటుంది· ఏమిటి అని పాయింట్ వేయడం అనేది either by way of amendment to the Act or by way of issuance of G.O., రెండవది ఈ మధ్యనే మన ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చారు·

Mr. Speaker:- It is about the discussion. Please don't go into the details.

Sri Gade Venkata Reddy:- I am not going into the details.

Mr. Speaker:- When you speak about the subject you can go into the details.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- స్టేట్‌మెంటు ఇచ్చారు· హైకోర్టులో పెండింగ్ ఉంది· దీనిని దృష్టిలో పెట్టుకొని by way of amendment తీసుకు వచ్చారు· తొందర పడడానికి వీలు లేదు· This is not the way. ఇది న్యాయం కాదు, పద్ధతి కాదని చెపుతున్నారు· Anyhow, let it be discussed in a broad way. 3-4 hours discussion is required on this. The Government has to come forward with all the details in shaping a Legislation. We expect a legislation on this.

Mr. Speaker:- About the discussion...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీ అందరి డిస్కషన్‌కోసం ఈ సబ్జక్ట్‌ను చర్చకు తీసుకొని వచ్చానని చెపుతున్నాను.

Mr. Speaker:- That is allowed. I will post it for tomorrow.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను ఒప్పుకొంటున్నాను. చాలామంది సభ్యులు ఎందుకు ఈ విధంగా తెచ్చారని అంటున్నారు. ఇది పాలసీ మ్యాటర్ కంటే ఒక డెసిషన్ తీసుకొనే సమయంలో మీ అందరి అభిప్రాయాలు తీసుకోవాలి. అందుకని 298...

Mr. Speaker:- I have allowed it for two hours' discussion. Tomorrow, we will have discussion.

Sri N. Chandrababu Naidu:- I am prepared for discussion. అదేమాదిరిగా నాలుగు, అయిదు బిల్లులు మీరు పెట్టమని చెప్పారు. అన్ని బిల్లులు పెడుతున్నాము. ఇక హైకోర్టులో కూడా అది విత్‌డ్రా అయినది. డిస్మిస్ చేశారు. లీగల్‌గా స్టడీ చేసుకొందాము. మీరు స్టడీ చేసుకురండి. పకడ్బందీగా యింప్లిమెంటు అయ్యేట్లు సజెషన్స్ ఇవ్వండి. ఇంప్లిమెంట్ చేస్తాము.

(Interruptions)

Mr. Speaker:- At the time of discussion, you can raise the questions. Now, 304, ...

## రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము: పాఠ్యపుస్తకాల ముద్రణలో నిధుల దుర్వినియోగమును గూర్చి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మన ఆర్థిక మంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుగారు రీసోర్సెస్ మొబిలైజేషన్ గురించి చాలా కష్టపడుతున్నారు. మన దగ్గర ఉన్న రీసోర్సెస్ స్పిల్ చేస్తూ ఉంటే — వారు చూస్తున్నారని నేను అనడం లేదు. కానీ, మొత్తము పైన ఈ ప్రభుత్వము చూస్తూ ఉరుకొంది. ఈ పాఠ్యపుస్తకాలకు కావలసిన ప్రింటింగ్ పేపర్ గురించి ఈ ఒక్క సంవత్సరంలోనే దాదాపు ఆరు కోట్ల రూపాయల నష్టం వస్తోంది. 304 క్రింద రిప్లయి చదివిన తరువాత ఛాలెంజ్ చేయకూడదు కానీ విత్ ఆల్ రెస్పాన్సిబిలిటీ ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయదలచుకొంటే ముందే ఏ రకమైన ఎంక్వయిరీకైనా సిద్ధమే అంటున్నాను. Because I have got some documentary proof. గత సంవత్సరం కూడా ఈ పాఠ్యపుస్తకాలకు సంబంధించి పేపర్ తీసుకొనేటప్పుడు ఆఖరు నిమిషం వరకు డెసిషన్ తీసుకోలేదు. దానివల్ల...ముద్ర

వచ్చినప్పుడే వంక ఎక్కాలంటారు. కరెంటు కట్ ఉన్నప్పుడు పేపర్ కావాలంటే ఎలా వస్తుంది వారు క్రెడిట్పై సప్లయి చేస్తామన్నప్పుడు You kept quiet. మీకు పేపర్ కావాల్సి వచ్చినప్పుడు కరెంటు కోత ఉంటుంది. కావాలంటే తేదీలవారీగా చెపుతాను. ఫిబ్రవరి 1994లో టెండర్లు కాల్ఫర్ చేసి నవంబర్, 1994లో ఫైనలైజ్ చేశారు. తొమ్మిదినెలల కాలం వెయిట్ చేశారు. ఇప్పుడు ఈ సంవత్సరానికి సంబంధించి (1995-96) వారన్నట్లు 8 వేల మెట్రిక్ టన్నులు అంటున్నారు. కానీ, నాకు తెలిసిన సమాచారం ప్రకారం 10వేల మెట్రిక్ టన్నులు కావాలి. Subject to correction. Whatever it is.. దీనిని టెండర్లద్వారా పిలవాల్సి ఉన్నా చివరి నిమిషం వరకు పిలవడానికి ఇష్టపడలేదు. I am not charging the present Director or the present Finance Secretary because they are helping..Infact... ఈ చివరి నిమిషంలో ఈ మాత్రమైనా సేవ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. I have got some authentic information. రిటైర్ అయిన అధికారులకు టర్మ్ ఎక్స్టెండ్ చేస్తున్నారు వారు. ఇలా నష్టం చేయడానికా అని అడుగుతున్నాను. ఎక్కడైనా టెండర్లు పిలిచిన తరువాత వారి దగ్గర పేపర్ ఉందా? లేదా? ఉంటే మంచి పేపర్ సబ్మిట్ చేస్తారా లేదా అని టెస్ట్ చెక్ చేస్తారు. కానీ ఇందులో చూస్తే ఈ నాగపూర్ కంపెనీ which is closed a that time has offered tender. How have you accepted it?లే ఆఫ్లో ఉండి ఆరునెలల నుండి మూత పడ్డ పేపర్ మిల్లుకి How you could able to negotiate with them.కాని టెండర్స్ వారికే ఇచ్చారు. With certain purposes of getting some bride you have given to them. మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు అయితే ఇక్కడ సేల్స్ టాక్స్ వస్తుంది. ఆ రకంగా వచ్చే డబ్బుని వదిలిపెట్టుకొని ఇతర రాష్ట్రాలకు సంబంధించిన ఫ్యాక్టరీలకు ఆర్డర్స్ ఇచ్చారు. అది ఆపరేషన్లో లేని ఫ్యాక్టరీ వారికి ఆర్డర్స్ ఇచ్చారు. అసలు స్యాంపిల్స్ చెక్ చేయకుండా ఆర్డర్స్ ఇచ్చారు. అదీకాక 31.3.1995 నాడు ఒక కంపెనీకి బిల్స్ పే చేశారు. మీరు కావాలనే నెల్లూరు కంపెనీకి బిల్స్ పే చేశారు. ఎట్లా పే చేశారు. I say that with certain intentions you have paid it. మా బాధ ఏమంటే రాష్ట్ర ఖజానాకు ఆరు కోట్ల రూపాయల నష్టం వచ్చింది. సెకండరీ విద్యాశాఖ మంత్రి శ్రీ చిక్కాల రామచంద్రరావుగారు ఎంత సిన్సియర్గా పనిచేసిన జూలై మాసము లోపల పాఠ్యపుస్తకాలు సప్లయి చేయలేదు. ఆగస్టు వరకు టైం కూడా పట్టవచ్చు. పాఠశాలలను 15, 20 రోజులు ఆలస్యంగా తెరవవచ్చునన్న అభిప్రాయంలో ప్రభుత్వం ఉన్నట్లు కొంతమంది అనుకొంటున్నారు. గతంలో అనేక సందర్భములలో ఈ పాఠ్యపుస్తకాలకు సంబంధించి ప్రింటింగ్ ఆర్డర్స్ తొందర తొందరగా ఇవ్వడం జరిగింది. చివరి నిమిషం వరకు టెండర్లు ఇచ్చే అవకాశం లేని పరిస్థితులు కనిపిస్తున్నాయి ఈ నష్టాన్ని ప్రభుత్వం భరించాలి. There should be an Inquiry Committee. Who is responsible? అన్న ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఒక దశలో

19.10.1994న కొన్ని మిల్లుల వారు మేము పేపర్ సప్లయి చేస్తామని అప్లయి చేసుకొన్నారు. కానీ మా గొడౌన్స్‌లో ఖాళీలేదని మాకు ప్రస్తుతం పేపరు అవసరం లేదని చెప్పి పంపేశారు. ప్రింటింగ్ మిషనరీవారికి మీరు పేపర్ ఇస్తే గొడౌన్ ఖాళీ అవుతుంది. మీరు ఇవ్వలేదు. మీరు ఆర్డర్స్ ఇవ్వడానికికూడా ఆఖరువరకు ఆగారు. thereby causing loss to the tune of Rs. 6.00 crores. ఇది చాలా అన్యాయంగా
11.00 కనిపిస్తున్నది. I can give a copy of the representation
ఉ. dt. 19.10.94 saying that the local mills want to reduce much by which the Government can save misuse of Rs.10,000/- per metric tonne. You did not answer for that representation, and you kept quiet. On the other hand, you have threatened the sub-ordinate Officers who are dealing with the subject. If you want, I can name them. But I don't want to name them. You know fully well. I don't want to name them because as a responsible Leader. ఎంక్వయిరీ వేస్తే నేను ప్రూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాను. అధ్యక్షా, నేను తొందరగానే పూర్తి చేస్తాను. 304లో మనకు గవర్నమెంటుకు డబ్బు మిగులుతుందని ఈ విషయం ప్రస్తావిస్తున్నాను. పిల్లల పాఠ్యపుస్తకాల ధరలు పెరుగుతున్నాయి. మీ పిల్లలకు, మా పిల్లలకు కూడా వర్తిస్తుంది. పెద్దవాళ్ళమైతే మనవలు మనవరాళ్ళకు వర్తిస్తుంది. పుస్తకాల ధరలు పెరుగుతున్నాయి. ఎక్‌చెకర్‌కు నష్టం జరుగుతోంది. సరైన టైములో స్కూల్స్ తెరువరు. పుస్తకాలు యివ్వలేరు. వాటి రేట్స్ పెరుగుతున్నాయి. ఇప్పుడు పవర్ కట్ కూడా వచ్చింది. ఇక పుస్తకాలు ప్రింటుకావు. ఏ మిల్ కూడా సప్లై చేయలేదు. అప్పుడు మేము సప్లై చేస్తామని, 21 వేల రూపాయలకు చేస్తామని అంటే మీరు తీసుకోలేదు. ఈ రోజు 27వేల రూపాయలకు నెగోషియేట్ చేసి వాళ్ళ కాళ్ళు పట్టుకుని అడగవలసి వచ్చింది. మరి ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? ఈ తేదీలను చూసినట్లయితే నాకు తప్పకుండా యిందులో కుంభకోణం జరిగినట్లుగా అనిపిస్తోంది. చాలా సంవత్సరాల నుంచి ఈ విషయంలో మాల్ ప్రాక్టీసు జరుగుతోందని తెలుస్తోంది. ఇప్పుడు అయితే అక్టోబరులో ప్రారంభించడం జరిగింది. ఇప్పుడు మే నెలలో వున్నాము. మొన్న ఫైనలైజ్ చేశారు. కొంత మార్చిలో ఫైనలైజ్ చేశారు. ఇప్పుడు మళ్ళీ మీరు నెగోషియేట్ చేస్తున్నారు. ఇంకా ప్రమాదం - 30వేల వరకూ పోలేదు. I am happy atleast to that extent. ఆఫీసు వాళ్ళు నెగోషియేట్ చేసి 27 వేల రూపాయలకు వైట్‌పేపరు, 28 వేల రూపాయలకు కవర్ పేపరు యిస్తాం అన్నారు. ఏదో పెద్ద సేవింగ్ చేసినట్లు. అసలు రూ.21 వేలలో కావలసినది 27 వేలకు ఎందుకు రావలసి వచ్చింది? ఆ రోజు మీరు తీసుకుని వుంటే ఈ రోజు ఎక్‌చెకర్‌కి నష్టం వచ్చేది కాదు కదా? సరైన సమయంలో పుస్తకాలు ప్రింట్ అయ్యేవి. ప్రింటింగుకి ఈ పవర్ కట్ అడ్డువచ్చేది కాదు. ఇప్పుడు ఈ ప్రింటింగ్ మిషన్స్ పని చేయవు. ఎందుకంటే 5, 6 గంటల పవర్ కట్, యింకా ఈ సింగరేణీ కాలరీస్ వారి సమ్మె కారణంగా కట్ ఎక్కువయింది. who is responsible for all these things? I say

certain Officers are responsible. I am not blaming the higher-ups and I am not blaming the Minister concerned. You are very well present here for so many days. మీరు అందుబాటులో ఉన్నారు. అప్పుడు ఫైలు పంపించకుండా కాకినాడకు వెళ్ళినప్పుడు అక్కడికి ఫైలు పంపించి సంతకం చేయించుకోవలసిన అవసరం ఏమి వచ్చింది తెలుపవలసిందిగా మీద్వారా కోరుతున్నాను కనుక ఆ పాఠ్య పుస్తకాలకవసరమైన పేపర్‌ను ప్రొక్యూర్ చేయడంలో అనేక అవకతవకలు జరిగాయి. కావాలంటే జిరాక్స్ కాపీలతో సహా చూపుతాను. ఏపి టైములో ఎంతకు నెగోషియేట్ చేయడానికి వారు యిస్తామన్నదీ, మీరు తక్కువలో వున్నప్పుడు మాట్లాడకుండా పూరుకున్నదీ, అన్నీ వున్నాయి. మీరు ఎంక్వయిరీ వేయండి. సభా సంఘాన్ని వేయండి. పేర్లు చెప్పకపోయినా ఆయన కూడా రిటైర్ అయిన తరువాత ఎక్స్‌టెంక్షన్‌కు తయారు అవుతున్నాడు. మీరు క్లీన్ అడ్మినిస్ట్రేషన్ యివ్వడమే మా ధ్యేయం. అలా చేస్తాం అంటున్నారు. కానీ కొన్ని ప్రత్యేక పేపర్స్‌ను ఒప్పుకోవడంతో అనాలోచితంగానో, ఆలోచితం గానో, మీకు కూడా యిందులో భాగస్వామయ్యం వుందని అనుకుంటారు. అడుగుతారు కూడా. కనుక జరిగిన మాల్ ప్రాక్టీస్ మీద జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయించండి. ఎవరినో ఒకరిని శిక్షించాల్సి వుంటుంది. భవిష్యత్తులో యిలాంటివి రాకుండా సభా కమిటీ వేయండి. మేము డాక్యుమెంట్స్ ప్రొడ్యూస్ చేస్తాము. In whatever way they are prepared, I am ready to discuss with them. సప్లిమెంట్స్ మా. వీరల్ రెడ్డిగారు చూస్తారు

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, పిల్లల పాఠ్యపుస్తకాలకు సంబంధించిన విషయం, పిల్లల పాఠ్యపుస్తకాలు కొనుక్కోవాలన్నా బజారులో దొరికే స్థితిలేదు. ఎందుకంటే పుస్తకాలు బజారులోకి ఆలస్యంగా వస్తున్నాయి. ఇది నిజంగా బాధ కలిగించే విషయం. అసలు ఈ ఆలస్యం జరగడానికి కారణం ఏమిటి? జాగ్రత్తగా ఆలోచిస్తే కావాలని కొంతమంది అధికారులు అవకతవకలు జరిపినట్లు వుంది. 147 వ జి.ఓ. ప్రకారం ప్రభుత్వం తనకు ప్రింటింగు కానీ, కాగితంగానీ అవసరం అయితే ఈ రాష్ట్రంలోని సంస్థల ద్వారాగాని, మిల్లుల ద్వారాగానీ కొనాలని ఉంది. నాగేశ్వరరావుగారు చెప్పినట్లు ఈ విషయంలో ఎంతో పెద్దమొత్తంతో డబ్బులు చేతులు మారడం జరిగింది. అందుకనే ఉద్దేశ్య పూర్వకంగా జి.ఓ.ను వారు విస్మరించి ఢిల్లీకి చెందిన కోరల్ న్యూస్ ప్రింట్ వారినుండి ప్రింటింగ్ మెటీరియల్, నాగపూర్‌కు సంబంధించిన గౌరవ్ పేపర్‌మిల్స్ వారి నుండి పేపర్ పర్చేజ్ చేయడానికి ప్రయత్నించారు. అంతేగాకుండా ఆ మిల్లు క్లోజ్ అయిన సంగతి తెలుసు. ఇంకోటి పేపర్ సప్లై చేసేందుకు వారివద్ద పేపరు కూడా లేదు. ఒకవేళ గతంలో వారు పేపర్ సప్లై చేసి వున్నా సి గ్రేడ్ సప్లై చేశారు. మన పాఠ్య పుస్తకాలకు బి గ్రేడు పేపరు కావాల్సి వుంది. సి గ్రేడ్ పేపర్ పనికి రాదు. కానీ డబ్బు మాత్రం పెద్ద మొత్తాలలో చేతులు మారింది. అందువల్ల మనకు ఎన్నో విధాలుగా నష్టం వచ్చింది. డబ్బు తిన్నా పిల్లలకు పుస్తకాలకు యిబ్బంది కలుగుతోంది. ఆరు కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకి నష్టం వాటిల్లుతోంది. మరి అది నిజంగా 6 కోట్లా లేక ఇంకెంతో నిర్దిష్టంగా

తెలియాలంటే తప్పకుండా ఒక కమిటీ వేసి తెల్సుకోవాలి. కమిటీ వేస్తే, ఇందులో అవకతవకలు ఎలా జరిగాయి? ఎంత నష్టం వచ్చింది? ఎవరెవరికి ఈ కుంభకోణంలో భాగం ఉంది అన్నది తెల్సుకోవచ్చు. అలాగే నాగేశ్వరరావుగారు చెప్పినట్లు సంబంధిత మంత్రిగారి నుండి, కాకినాడలో సంతకం చేయించుకోవడము, చాకచక్యంతో ముఖ్యమంత్రిగారితో సంతకం చేయించుకోవడం కూడా జరిగింది. నిజంగా యిది ఎంత నేరం? మరి గౌరవ మంత్రిగారికి అనుభవం ఉంది. ఉద్దేశ్యపూర్వకంగా చేసినట్లుగా మనకు స్పష్టంగా తెలుస్తున్నది. స్థానిక మిల్లుల నుండి పేపర్‌ను కొంటే మంచికి మంచి పేపరూ వస్తుంది. ప్రభుత్వానికి కమర్షియల్ టాక్స్ రూపకంగా ఆదాయం చేకూరుతుంది. కనుక వారు యిలా చేసి నిజంగా క్షమించరాని నేరం చేశారు. ప్రభుత్వానికి నష్టం తెచ్చారు. అంతేగాకుండా సంబంధిత మంత్రిగారు ఏ విషయాలను చూడకుండా, ఆలోచించకుండా ఫైల్‌పై సంతకం చేశారు గానీ, తరువాత పేపరు వచ్చిందా లేదా ఏమైంది అన్న విషయాలను పరికించలేదు. ఉద్దేశ్యపూర్వకంగా కాకపోతే ఒక సప్లయర్ పోయి, మిల్లు యజమాని పోయి నేను పేపరు సరఫరా చేస్తాను. అది కూడా డిసెంబరులోగా చేస్తాను. అంటే మా దగ్గర గొడౌన్ ఖాళీగా లేదు అన్నారట. అంటే ఇది కొత్త గొడౌనా? ఇదివరకు గొడౌన్స్ లేవా? కనుక ఈ విషయంలో నేరం చేయబడింది. ఇందులోకి మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కూడా తప్పు దోవ పట్టించారు. ఎవరైనా దీంట్లో మరి మిమ్ములను కూడా, అపార్థం చేసుకొనే

11.10 ఉ. అవకాశం ఉంది. మంత్రిగారిని కూడా అపార్థం చేసుకొనే అవకాశం ఉంది. దీంట్లో కూడా మీకు ఏమైనా డబ్బు ముట్టిందా అంటున్నారు ప్రజలు. అందువల్ల ఈ వివరాలు అన్నీ బయటకు రావాలంటే నేరస్థులకు శిక్ష పడాలంటే ఎంక్వయిరీ జరగాలి. విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు రావడానికి మనం చేసిన జి.ఒ. 147 ను కూడా ధిక్కరించారు. దీనిమీద సభాసంఘం వేసి జరిగిన నష్టం జరిగిపోయింది. 6 కోట్ల రూపాయలు అంటున్నారు, ఇంకా ఎక్కువే ఉంటుంది. ప్రభుత్వం ఏమాత్రం వెనుకాడరాదు. దీనికి ఆధారాలు ఉన్నాయి. కాబట్టి సభా సంఘం వేసి నేరస్థులను శిక్షించాలని కోరుతున్నాను. ఇప్పటికే ఆలస్యం జరిగిపోయింది.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, ఈనాడు అసలు పాఠ్య పుస్తకాలు సకాలంలో రాకపోవడం వలన అనేకమంది రాష్ట్రంలో ఆందోళన చేస్తూ ఉన్నారు. దీనికి కారణం ఏమంటే ఈ విధంగా ముద్రణాలయంలో కొంతమంది స్వార్థపర అధికారులు ఉన్నారు. అందువల్లనే కుంభకోణాలు, అవినీతి మేరకు సకాలంలో పేపరు మిల్లుల వద్ద నుండి పేపరును సేకరించకపోవడం జరుగుతా వున్నది. జూన్ మాసంలో పాఠశాలలు రీఓపెన్ అయితే జూన్‌లో పుస్తకాలు ఇవ్వడం మానేసి సెప్టెంబరు, అక్టోబరు నెలలో ఇస్తున్నటువంటి పరిస్థితి ఉంది. అందుచేత రాష్ట్రంలోఒక వైపున పాఠ్యపుస్తకాలు సకాలంలో ఇవ్వకపోవడం జరుగుతున్నది. అధిక ధరలకు పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కొనుగోలు చేయలేకపోవడం జరుగుతున్నది. ఈనాడు సుమారు 6 కోట్ల రూపాయలు పైబడే నష్టం ఉన్నది. ఈనాడు పాఠ్య పుస్తకాల సేకరణకు అనేక నిబంధనలు ఉన్నప్పటికి స్థానిక మిల్లుల వద్ద పేపరు సేకరించకుండా ఇతర రాష్ట్రాలకు ఆర్డర్లు ఇవ్వవలసిన అవసరం ఏమి

వచ్చింది. అనేక పర్యాయాలు టెండర్లు పిలిచి సంప్రదింపులు జరిపి దానికి కాలయాపన చేశారు. సకాలంలో టెండర్లు పిలిచి సకాలంలో పని పూర్తి చేయకపోవడానికి నిరసన వ్యక్తం చేస్తున్నాను. ఈనాడు పాత ధర మెట్రిక్ టన్ను 20,700/- రూపాయలు ఉంటే అధికారుల అవకతవకలు, స్వార్థపర అవినీతి కార్యకలాపాల వలన 30 వేల రూపాయల ధరకు ఇవ్వడం జరుగుతున్నది. తమిళనాడు, కర్నాటక, ఇతర రాష్ట్రాలలో ఉన్నటువంటి పేపరు మిల్లుల నుంచి కొనకూడదని స్పష్టంగా మన ప్రభుత్వం నిబంధన ఉన్నది. ఇటువంటి నిబంధనలు ఉండగా ఢిల్లీలో ఉన్నటువంటి కోరల్ పేపర్ మిల్సు నుంచి నాగపూర్‌లో ఉన్నటువంటి గౌరవ్ పేపరు మిల్సు నుంచి పేపరు సేకరణ చేశారు. స్థానిక మిల్లులు నుండి కాకుండా ఇతర ఏరియాల నుండి పేపర్ సేకరణ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఇందులో అధికారుల లావాదేవీలు, పర్సెంటేజీలు ఉన్నాయి. స్థానిక మిల్లుల నుండి కొనకుండా ఇతర ఏరియాల మిల్లుల నుండి కొన్నారంటే స్పష్టంగా అర్థం అవుతుంది. ఇతర మిల్లుల నుండి కొన్నారంటే స్పష్టంగా అర్థం అవుతుంది. ఇతర మిల్లుల నుండి తేవడానికి ఆల్ ఇండియా టెండర్సు అనే పేరుతో బ్రహ్మాండంగా టెండర్సు పిలిచారు. అక్కడ నుండి తీసుకురావడానికి టెండర్లు పిలవడం జరిగింది. అట్లాగే స్పష్టంగా పాఠ్యపుస్తకాల కోసం స్థానిక మిల్లు యజమానులు వచ్చి, పాత ధర ప్రకారంగానే వాళ్ల టైము అయిపోయినప్పటికి 1000 టన్నుల పేపరు ప్రభుత్వానికి ఇచ్చారు. వారు ఇచ్చినందుకు కీర్తి ఏమంటే వాళ్లకు షోకాజ్ నోటీసు ఇచ్చారు. నోటీసు ఇచ్చి ఆయనను బెదిరించారు. పాత ధరకే ఆయన పేపరు ఇవ్వవలసిన గడవు దాటినా విద్యార్థుల గురించి ఆయన వెయ్యి టన్నుల పేపరు సరఫరా చేస్తే ముద్రణాలయ అధికారులు ఆయనకు షోకాజ్ నోటీస్ ఇచ్చి బెదిరించారు. ఈనాడు స్థానికంగా ఉన్న 5 మిల్లులు కలిసి సంవత్సరానికి 75 వేల మెట్రిక్ టన్నుల పేపరు ఉత్పత్తి చేస్తున్నారు. విచిత్రం ఏమంటే అధికారులు మంత్రిగారి సొంత జిల్లాకు పోయి ఫైల్సు మీద అక్కడ సంతకం పెట్టించుకొని మరల ముఖ్యమంత్రిగారి సంతకం పెట్టించారు. ముద్రణాలయ అధికారులు వాళ్లయొక్క స్వార్థ, ఆర్థిక లాభం కోసం ఈ ప్రభుత్వానికి సుమారు 6 కోట్ల పైబడి నష్టం వచ్చే పరిస్థితి కల్పించారు. స్థానిక మిల్లు నుండి కొనుగోలు చేసే కాగితంపై 6.44% పైసలు అమ్మకం పన్ను ప్రభుత్వానికి వస్తుంది. స్థానిక మిల్లుల నుండి కాగితం కొనకపోవడం వలన ఇతర ఏరియాల నుండి కొనడం వలన ప్రభుత్వానికి నష్టం జరిగింది. ప్రభుత్వానికి, మంత్రిగారికి చిత్తశుద్ధి ఉంటే సభా సంఘాన్ని వేయండి, మేము నిరూపిస్తాము. రాజకీయ పార్టీలకు అతీతంగా ఎవరెవరికి లావాదేవీలు ఉన్నాయో అవి అన్నీ నిరూపించగలము. అవినీతి కుంభకోణంలో కూరుకుపోయిన అధికారులు మిమ్ములను మిస్ లీడ్ చేశారు. ముఖ్యమంత్రిగారిని మిస్ లీడ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరిగింది. నిజంగా చిత్తశుద్ధి ఉంటే సభా సంఘాన్ని వేయాలని మాపార్టీ తరఫున డిమాండు చేస్తున్నాము. ఇట్లా దీనిని విడచి పెట్టి వేస్తే అన్ని శాఖలలోనూ కుంభకోణాలు జరుగుతాయని ఆందోళన, ఆవేదన చెందుతున్నాను. అధికారులు

ఇచ్చిన జవాబు చదువుతున్నాను. అధికారులు మిమ్ములను తప్పుదోవ పట్టించారు. మీరు చెక్ అప్ చేసుకోండి. చివరిగా సభా సంఘాన్ని వేసి న్యాయం చేసి కుంభకోణాన్ని వెలికి తేయాలని మీద్వారా మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, వారి జవాబులోనే స్థాయీ సంఘం నిర్ణయించిన రేట్లను ప్రభుత్వం ఆమోదించింది. పేపరు సేకరణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల ముద్రణాలయ డైరెక్టరును 11-3-95వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది అందుచేత టెండర్లు ఖరారు చేయడంలో ఎలాంటి అవకతవకలు లేవని చెప్పి, ఇటువంటివన్నీ మీద్వారా మంత్రిగారు చాలా అమాయకంగా తమ జవాబును శాసనసభలో పెట్టడం జరిగింది. ఇవి అన్నీ జరుగుతాయని చట్టబద్ధమైన అవినీతి, జీఓలు తేయడం, మెమోలు తీయడం టెండర్లు పిలవడం, క్యాన్సిల్ చేయడం మొదలైనవి చూస్తే అధికారులు పకడ్బందీగా పథకం వేసి తాము చేసే కుంభకోణాలు బయటకు రాకుంటే గతంలో మంత్రిగారికి అనుభవం లేదు అని తలంచి మంత్రిగారి అమాయకుడు అని ఎంచి అమాయకంగానే వారిచేత సంతకాలు తీసుకోవడం ఇటువంటివన్నీ అవినీతికి ఆధారాలుగా చాలా స్పష్టంగా కనబడతాయి ఇది ఎట్లా ఉందంటే, మంత్రిగారింట్లో ఒక టి వి పోయింది

11.20 ఉ. మంత్రిగారు ఇంట్లో లేనప్పుడు తాళాలు బద్దలుకొట్టి, టి.వి.ని. దొంగతనం చేసింది కాదు. మంత్రిగారు ఇంట్లో ఉన్నప్పుడే టి.వి.ని. తేసుకొని పోయారు. అది కూడా మంత్రిగారు ఎక్కడో వుండి, టి.వి. ఎక్కడనో వుండడం కాదు. మంత్రిగారు టి.వి. చూస్తున్నప్పుడే టి.వి. పోయింది సార్. ఆ విధంగా ఈ సంతకాలు చేయించడం, ఈ కథలన్నీ సమర్థవంతంగా, మంత్రిగారు లేనప్పుడే - ఇందులో చాలా స్పష్టంగా 6 కోట్ల కుంభకోణము జరిగింది. ఇటువంటి దాన్ని అరికట్టవలసిన అవసరముంది. చాలీచాలని నిధులని ఇందులో జవాబులో చెప్పారు. మనకు ఎన్ని నిధులున్నాయి? ఎన్ని నిధులు కేటాయించారు? ఎన్ని ఖర్చు అయిపోయాయి? అనే ప్రశ్నలు గమనించినట్లయితే, ఇది నిధులకు మించిన కుంభకోణంగా కనిపిస్తున్నది. టెండర్లు కూడా ఏవిధంగా పెట్టారంటే, అది చాలా దారుణంగా వుంది. కాబట్టి సభా సంఘాన్ని ఏర్పాటు చేయటానికి మంత్రిగారు ఒప్పుకుంటే, వారిమీద ఎలాటి అపవాదు రాదు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మంచి సూచనలు చేయటానికి అవకాశముంటుంది. కనుక సభా సంఘానికి ఒప్పుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, ప్రతి సంవత్సరము పిల్లలకు పాఠ్యపుస్తకాలు సరఫరా చేయడం అనేది ఎకడమిక్ ఇయర్ అయిన తరువాత లేట్‌గా అందిస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మనకు తెలిసిన కుంభకోణాలలో ఇదొకటి. ఇందులో క్లుప్తంగా చెప్పడం జరిగింది. పర్ మెట్రిక్ టన్‌కు 29,712.50 రూపాయలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. దీనికంటే తక్కువ రేటులో మేము ఇస్తామని కొందరు పేపరు మిల్లుల వారు వస్తే, వారికి ఇవ్వకుండా, ఈ ఢిల్లీ వారికి, పూనా మిల్లుల వారికి ఇవ్వడంలో చాలా అవకతవకలు జరిగి నట్లు ఇతర సభ్యులు కూడా చెప్పారు. దానితో నేను ఏకీభవిస్తున్నాను. సమగ్రమైన

దర్యాప్తు జరగవలసిన అవసరం ఎంతయినా ఉంది. అధికారులు, మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి తెలియకుండా సంతకాలు తీసుకొని, అది మంత్రిగారు లేనటువంటి సమయంలో సిగ్నేచర్స్‌కు పేపర్లను పంపించడం అనేది....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మంత్రిగారు లేని సమయంలో సంతకాలు తీసుకోవడం ఎట్లా వీలవుతుంది సార్?

శ్రీ సి. కృష్ణయాదవ్:– నో, నో. మంత్రిగారు ముఖ్యమంత్రిగారు లేనప్పుడు ఫయిల్ పంపించడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారు లేకుండా, ముఖ్యమంత్రిగారు లేకుండా, వాళ్లు సిగ్నేచర్స్ ఎట్లా తీసుకుంటారు? ఇది టి.వి.ని. ఎత్తుకొని పోయినట్లుగా ఉంది.

శ్రీ సి. కృష్ణయాదవ్:– ఇటువంటి కుంభకోణాలు ఆ టెక్స్ట్‌బుక్ ప్రెస్‌లో జరిగి నటువంటివి ఉన్నాయి. మేము కూడా మాకు అందిన రిపోర్ట్స్ ప్రకారం మేము తెలియ జేయటానికి సిద్ధంగా ఉన్నాము. నేను, ఇతర సభ్యులు కోరినట్లుగా సభా సంఘం వేసి నట్లయితే, కుంభకోణము బయటికి తీయడానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను. కనుక ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. పాఠ్య పుస్తకాలు సకాలములో సప్లయి చేస్తామని అంటున్నారు, జూన్‌లో చేయనీ, ఆగస్టులో చేయనీ, అది తరువాత విషయము. ఇటువంటి కుంభకోణాలు జరిగేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకో వలసిన అవసరముంది. అటువంటి అధికారులకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చే పద్ధతి బాగా లేదు. ఎక్స్‌టెన్షన్ ఇవ్వకూడదని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ అల్లు వెంకట సత్యనారాయణ:– అధ్యక్షా, పేపరు కుంభకోణములో సుమారుగా 6 కోట్లవరకు నష్టము జరిగిందని ఇంతకుముందే సభ్యులు చెప్పడం జరిగింది ఇదే మిల్లుద్వారా సప్లయి చేసినటువంటి పేపరులో సుమారు 60 లక్షల వరకు తేడా వున్నట్లు పేపరులో వచ్చింది. 24–12–94వ తేదీకి పేపరు మిల్లులతో చేసుకొన్న ఎగ్రిమెంట్ ముగిసింది. అప్పుడు లోకల్‌గా వున్న నాలుగు మిల్లులతో సుమారు 600 టన్నుల వరకు సప్లయి చేయమని కోరడం, ఆ రోజున మెట్రిక్ టన్ను ఒక్కింటికి రు.21,320 కవర్ పేపరు, రు. 20,712 వ్హైట్ పేపరు కొనడానికి ఒప్పందము కుదుర్చుకొని ఫిబ్రవరి 11, 12 తేదీలలో పేపరు సప్లయి చేయడం జరిగింది. తరువాత, మార్చి నెలలో రేట్లు పెరగడం, ఆ రోజున కవర్ పేపరు రు.28,908లకు, వ్హైట్ పేపరు రు.27 వేలకు దొరికింది ఫిబ్రవరిలో సప్లయి చేసిన పేపరు 42 టన్నులు. ఇది సర్కారు పేపరు మిల్లు, నెల్లూరు వారు సప్లయి చేసినట్లు రిసీట్ కూడా ఇవ్వడం జరిగింది. దానిమీద పది మంది

అక్కడ పనిచేసే సిబ్బంది సంతకాలు పెట్టడం జరిగింది. కానీ దానికి ఈ రోజున సుమారుగా రు 21,320లకు కొనుగోలు చేసిన దాన్ని రు 28,900లకు కొనుగోలు చేసి ఎక్కువ రేటు పెట్టడం జరిగింది. అలాగే తక్కిన, మూడు మిల్లులకు కూడా రేటు ఎక్కువ ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నటువంటి ఆఫీసరు మీద తగు చర్యలు తేసుకొని, వారిని సస్పెండ్ చేసి, హౌస్ కమిటీ ద్వారా చర్యలు తేసుకోవలెనని కోరుతున్నాను

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విఠల్ – మాకు క్లారిఫికేషన్ అడగటానికి అవకాశమివ్వండి.

శ్రీ చిక్కాల రామచంద్రరావు.– అధ్యక్షా, ఆరుగురు గౌరవ సభ్యులు 304 మీద మాట్లాడారు, వారి విధానాన్ని చెప్పారు. పాఠ్యపుస్తకాలు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు పంపిణీ చేయటానికి, ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం ముందుగానే కొన్ని నిర్ణయాలు తేసుకొంటారు. 1994-95కు, 95-96కు కావలసిన పాఠ్య పుస్తకాలు కొనుగోలు చేయడానికి ముందు నిర్ణయం తేసుకుంటారు. దీనికి స్టేట్ లెవెల్లో ఒక ప్లానింగ్ కమిటీ ఉంది. దానికి ఛైర్మన్గా విద్యాశాఖ మంత్రి, వైస్ ఛైర్మన్గా విద్యాశాఖ కార్యదర్శి, డైరెక్టరు ప్రింటింగ్ ప్రెస్, ఇంకా మెంబర్సుగా ఫయినాన్స్ సెక్రటరీ, ఇండస్ట్రీస్, లా సెక్రటరీలు వారంతా మెంబర్సుగా వుంటారు. 31-8-94న ప్లానింగ్ కమిటీ మీటింగ్ జరిగింది. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు 6 కోట్ల 42 పాఠ్య పుస్తకాలు కావలెనని ఆ స్థాయీ సంఘ సమావేశములో తీర్మానము చేశారు. దాని కోసము ప్రింటింగ్ చేయటానికి వైట్ పేపరు 10 వేల 5 టన్నులు కావలెనని నిర్ణయం తేసుకొన్నారు. దానికి కవరు పేపరుకు 800 ఎం. టన్నులు కలుపుకుంటే మొత్తం 11.300 టన్నులు కావలెనని ఆనాడు నిర్ణయం చేశారు. ఇందుకు 24-9-94లో టెండర్లు వేశారు. టెండరు వ్యవధి 3 నెలల టైం ఉంటుంది. 24-12-94తో టెండర్ కాలం పూర్తి అయింది. ఆ టెండర్ ప్రకారం రు 20,712.50లకు మెట్రిక్ టన్ను వైట్ పేపరు రు.20,489.70లకు మెట్రిక్ టన్ను ఒక్కింటికి కవర్ పేపరు కొనుటకు ఆనాడు నిర్ణయించారు. దానికి టెండర్లు ఆనాడే వేశారు. అయితే 20.12.94 నాటికి లాస్ట్ డేట్ అయిపోయింది.

11 30 ఉ అయితే కొత్త గవర్నమెంటు వచ్చింది. మా మంత్రివర్గం డిశంబరు 17వ తేదీన ప్రమాణ స్వీకారం చేసింది. 24వ తేదీ లాస్ట్ డేట్ అవుతుంది. ఇది మా దృష్టికి 29.12.94న వచ్చింది టైమ్ అయిపోయిందని చెప్పేసి, అప్పుడు మేము 31న స్టాండింగ్ కమిటీ మీటింగు వేశాము. అయితే దీని పూర్వాపరాలు ఎలా ఉన్నాయి అంటే దీనికి కావలసిన సొమ్ము మొత్తం బడ్జెట్లో రు.9 కోట్ల ప్రింటింగ్ ప్రెస్కి కేటాయించారు. అందులో గత సంవత్సరం స్పిల్ ఓవర్ వర్క్సుకి బిల్స్ రు.5.90 కోట్ల పే చేశారు. రు. 9 కోట్లలో మిగిలింది రు.3.10 కోట్లు. 1995-96లో ప్రింట్ చేసే పుస్తకాలకు రు.3.10 కోట్లు మాత్రమే ఉంది. అయితే అప్పుడు ఏమి చేశారు అంటే ఈ టెండర్స్ అన్ని అయిపోయాయి

కాబట్టి రు. 12 కోట్లు కావాలని ఫైనాన్స్ డిపార్ట్‌మెంటు వారికి మా డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్ వారు వ్రాశారు. 15-11-94న డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్ వ్రాశారు. 18-11-94న ఎడ్యుకేషన్ సెక్రటరీ ఫైనాన్స్ డిపార్ట్‌మెంటుకి వ్రాశారు. అయినప్పటికి ఫైనాన్స్ డిపార్టుమెంటు నుంచి ఒక్క పైసా కూడా రాలేదు అప్పుడు. అప్పుడు ఎన్నికలు జరిగిన టైములో గవర్నమెంటు మారిన టైములో జరిగిన విషయం. ఈ రు.3.10 కోట్లతో 1620 మెట్రిక్ టన్నుల వైట్ పేపర్ 200 మెట్రిక్ టన్నుల పల్ప్ బోర్డు మనము అప్పుడు కొనడం జరిగింది. తరువాత 31-12-94న మీటింగు పెట్టాము. 17వ తేదీన ప్రమాణ స్వీకారం చేశాము. 29వ తారీఖున మా దృష్టికి వచ్చింది. 31-12-94న మీటింగు పెట్టి నప్పుడు అప్పుడు ఏమన్నాము అంటే 23వేల పైచిలుకు, దానికి అప్పుడు వారు రు.20,750 కి ఇవ్వమని చెప్పారు. టైము అయిపోయింది కాబట్టి మేము ఆ రేటు ప్రకారంగా ఇవ్వలేము అప్పటికే రేటు చాలా తీవ్రంగా ఉందని చెప్పారు. అయినప్పటికీ కూడా మేము నెగోషియేషన్స్ చేశాము. అప్పుడు మేము ఏమి చేశాము అంటే ఎప్పుడయితే 31-12-94న ఇయర్ ఎండింగ్‌లో దానికి స్టాండింగ్ కమిటీలో వారికి త్రీ మంత్స్ అయి పోయింది. కాబట్టి ఈ రేట్‌కు ఇవ్వలేమని చెప్పేసి వారు చెప్పడం జరిగింది. దానిమీద ఎన్నోసార్లు నెగోషియేషన్స్ చేయడం జరిగింది. డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్, ఇంకా అధికారులు చాలాసార్లు చెప్పారు. అయినా రాలేదు. దీనిని ఏమి చేశాము అంటే ఈ టెండర్స్, రు.20,750కి మనకి వస్తుందేమోనని జాతీయ టెండర్స్ పిలవాలని ఆనాడు కమిటీలో మేము సూచన చేశాము. దానికిగాను ఆనాడు మరి టెండర్స్ పిలవాలని చెప్పాము. టైమ్స్ ఆఫ్ ఇండియా, హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఈ పేపర్స్ అన్నిటిలో కూడా ఇవ్వడం జరిగింది. 10-2-95న మళ్ళా టెండర్స్ పిలవడం జరిగింది. దీనికి 9 మిల్లుల నుండి 29 వేలు, 30 వేలు, 31 వేలు ఇలా ఇస్తామని చెప్పారు. 10-2-95న టెండర్స్ పిలిచినప్పుడు టైమ్ ప్రకారంగా పిలిచాము. 31 డిసంబరున మేము తీసుకున్నాము. నెల వ్యవధి కావాలి, పేపర్స్‌లో ఇవ్వడానికి పేపర్స్‌లో వేయించాము. 10-2-95న టెండర్స్ రూల్స్ ప్రకారంగా పిలిచాము. పిలిచినప్పుడు 9 మిల్లులు వచ్చాయి. దానికి రు.29 వేల కన్నా ఎక్కువ రేటుకు వారు 29 వేలు, 28 వేలు, 29 వేలు, 31 వేలు ఇలా రకరకాలుగా రేట్లు వేసి ఇచ్చారు. దానికి ఏమి చేశారు అంటే నెగోషియేషన్స్ చేసి దీనిని 24-2-95న 27 వేల వరకు కూడా వైట్ పేపర్ మెట్రిక్ టన్నుకి, పల్ప్ బోర్డుకి ఎన్.టి. కలిపి 28 వేలు ఇవ్వడానికి నిర్ణయం చేయడం జరిగింది. నెగోషియేషన్స్‌లో 29 వేలు, 30 వేలు, ఆనాడు ఉన్న మార్కెట్ రేటు 24-2-95కి అంతవరకు కూడా పెరిగింది. అయితే దీనికి మీరు చెప్పినట్లుగా ఆరు కోట్ల కుంభకోణం ఇందులో ఏమీ జరగలేదు. ఒకటి మాత్రం యధార్థం. ఆనాడు మనకు ఫైనాన్స్ క్లియరెన్స్ రాకపోవడం వల్ల, వారు అప్రూవల్ ఇవ్వకపోవడం వల్ల 12 కోట్ల అడిషనల్ బడ్జెట్ కావాలని అన్నప్పుడు, గవర్నమెంటు మారుతున్న టైములో సరయిన విధానములో రాకపోవడం వల్ల, ఆలస్యం జరగడంవల్ల ప్రభుత్వానికి నష్టం వచ్చిన మాట వాస్తవం. మొత్తం రు. 3.83 కోట్లు ఇంతవరకు యధార్థం అయిన విషయాలు, దాపరికం ఇందులో ఏమీ లేదు. ఈ అధికారులు ఎవరు

చేసినప్పటికి ఇందులో తప్పు మాత్రం ఫైనాన్స్ డిపార్ట్మెంట్ డిలే అవడం వల్ల జరిగిన మాట మేము ఒప్పుకుంటున్నాము. ఫైనాన్స్ డిపార్ట్మెంటుని రు.12 కోట్లు కావాలని అన్నప్పుడు వారు డబ్బులు ఇవ్వలేదు. అయితే ఏమి చేశారు అంటే మేము 31-12-94న అడిగినప్పుడు రు.12 కోట్లు కావాలని అన్నప్పుడు రు.9 కోట్లు ఇస్తామన్నారు. తరువాత ఏమి చేశారు అంటే నాలుగున్నర కోట్లు మాత్రమే ఇచ్చారు. మిల్లర్స్ ఏమన్నారు అంటే మా టెండర్ డేట్ త్రీ మంత్స్ అయిపోయింది, రేటు పెరిగిపోయింది కాబట్టి ఇవ్వమని చెప్పేసి అన్నారు. గత్యంతరం లేక అప్పుడు తక్కువకు వస్తారేమోనని లోకల్ మిల్లర్స్ రింగ్ అవకుండా ఉండడానికి జాతీయ టెండర్స్ పిలవడం జరిగింది. టైమ్స్ ఆఫ్ ఇండియాలో కూడా ఇవ్వడం జరిగింది. మొత్తం రేటు కొనబోయేది ఇప్పుడు ఉన్నది కలిపితే రు.3.83 కోట్లు మనకు ప్రభుత్వానికి నష్టం. ఆనాడు ఫైనాన్స్ డిపార్ట్మెంటు వారు క్లియర్ చేసి ఉంటె దీనికి ఈనాడు ఇంత నష్టం వచ్చేది కాదని సభ్యులకు మీ ద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను.

అనేక విషయాలు పెద్దలు నాగేశ్వరరావుగారు, కోదండరెడ్డిగారు, విద్యాసాగరరావు గారు, రాజగోపాల్‌గారు, యాదవ్‌గారు, సత్యనారాయణగారు చెప్పారు. తమకు మనవి చేసేది ఇప్పుడు మొత్తం కావలసినది వైట్ పేపర్ ఎంత అంటే ఇప్పుడు మాదగ్గర రెడీగా-3 వేల టన్నులు మాకు వైట్ పేపర్ కావాలి. 1400 టన్నులు మే 5 తారీఖులోగా ఇస్తామని మిల్లర్స్ ఒప్పుకున్నారు. 27 వేల రేటుకి ఇస్తామని ఒప్పుకున్నారు. ఈనాడు మార్కెట్లో 33 వేల వరకు ఉందని మీకు తెలుసు. న్యూస్ ప్రింట్ విషయములో పేపర్స్ వారు సమ్మె అని తరువాత విరమించుకున్నారు. నిజముగా రేటు చాలా దారుణంగా ఉంది. అయితే దీనికి 3 వేల టన్నులు మాకు కావలసి ఉండగా 1400 టన్నులు మే 5 నాటికి ఇస్తామని అన్నారు. అది కాకుండా ఇంకొక 1628 టన్నులు మే 15 తారీఖుకి పూర్తి చేస్తారని మిల్లర్స్‌తో అగ్రిమెంటు పెట్టుకున్నాము. అది కూడా మే 15 నాటికి పేపర్ అంతా మాకు వస్తుంది. అయితే ఈనాడు మార్కెటు రేటు చెపుతాను. సిర్‌పూర్ పేపర్ మిల్స్ 33 వేలు, హిందూస్థాన్ పేపర్ మిల్స్ రు.29,970, ఆంధ్ర పేపర్స్ మిల్స్ రు.34,500 ఉంది.

శ్రీ పి.నాగేశ్వరరావు:- మేము డిస్‌ప్యూట్ చేయడం లేదు....

(ఇంటరప్షన్స్)

శ్రీ చిక్కాల రామచంద్రరావు:- రేట్స్ తెలియజేస్తున్నాను. దీనిని కంపేర్ చేయమనడం లేదు. నేను మొట్టమొదటే ఒప్పుకున్నాను. డిలే అయిన మాట వాస్తవం. ఫైనాన్స్ డిపార్ట్మెంట్ క్లియరెన్స్ లేక డిలే అవడం వాస్తవం. దాని వల్ల రు.3.83 కోట్లు నష్టం వచ్చింది. నేను ఇది ముందే మనవిచేశాను ఇది ఎవరి వల్ల, చేతులు మారింది ఇందులో ఏమి లేదు. ఇందులో అన్నీ ఓపెన్ రికార్డ్స్. ఇందులో కుంభకోణం ఏమి లేదు. ఎవరు ఏమో చేసింది మాకు కనపడలేదు. ఉంటే మేము మొదటి వ్యక్తులం...

(ఇంటరప్షన్స్)

అవసరం ఉంటే తప్పకుండా చేద్దాము. ఎందుకంటే ఇందులో అవసరం ఉన్నట్లు కనపడడం లేదు. ఏ రకంగాను కుంభకోణాలు లేవు. డిపార్ట్‌మెంటల్ డిలే, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వల్ల డిలే అవడం వల్ల నష్టం తప్ప ఇది ఎవరు చేసిన కుంభకోణం కాదు. ఇంకా మేము రు.3 కోట్లు సేవ్ చేశాము. 1993-94 సంవత్సరములో స్టాండింగ్ కమిటీ మూడు సార్లు మీట్ అయింది. నేను ఆరు సార్లు స్టాండింగ్ కమిటీ మీటింగ్ చేశాను. ఒకసారి వారితో కూడా నెగోషియేషన్స్ కండక్ట్ చేసి ఏడవసారి కూడా వేశాను నేను వచ్చిన తరువాత మేము ఎంతో శ్రద్ధగా ఉన్నాము.

(ఇంటరప్షన్స్)

Sri P. Nageswara Rao:- Sir, the Government is a Contiuity You are the Minister concerned.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:- 31-12-94 నుంచి ఇప్పటి వరకు ఆరు సార్లు స్టాండింగ్ కమిటీ వేశాము. వారం వారం మీటింగు పెడుతున్నాము. రెవ్యూ చేస్తున్నాము అని చెప్పి మనవి చేస్తున్నాను. పాఠ్య పుస్తకాలు - మనకు కావలసిన పుస్తకాలు 3,87,35,000 రెడీగా ఉన్నాయి. ఇంకా మనకు కావలసిన పాఠ్య పుస్తకాలు 1,67,00,060. రాష్ట్రములో 1 నుంచి 10వ తరగతి వరకు ప్రింట్ చేయవలసిన అవసరం ఉంది. అయితే 25-5-95 నాటికి ఫస్ట్ నుంచి 7వ క్లాసు వరకు మొత్తం ప్రింటింగ్ పూర్తి అవుతుంది. మన రాష్ట్రములో అందరికి ఇస్తామని మనవి చేస్తున్నాను. అయితే 8, 9, 10 తరగతులకు మాత్రం 6-6-95కి పూర్తి అవుతుందని చెప్పేసి సభ్యులకు మనవి చేస్తున్నాను. జూలై వరకు అక్కరలేదు. జూన్‌లో మనము పుస్తకాలు ఇస్తాము. దానికి సకల చర్యలు తీసుకుంటున్నాము. వారం వారం కూడా రెవ్యూ చేస్తున్నాము. మీటింగ్ పెడుతున్నామని మనవి చేస్తున్నాను. తరువాత, ఇందాక చెప్పారు. నాగపూర్ గౌరవ్ మిల్లు ఢిల్లీలో కరోల్ మిల్లు అని చెప్పి అన్నారు. నాగపూర్ మిల్లు సిక్ అవలేదు, తెరిచే ఉంది. మా డైరక్టర్‌గారు నిన్న ఫోన్‌లో మాట్లాడారు, సిక్ అవలేదు.

(ఇంటరప్షన్స్)

11.40 ఉ. | ఫోన్‌లో కూడా మాట్లాడారు, నాగపూర్ మిల్లు సిక్ కాలేదు, అది పని చేస్తోంది....

Sri P. Nageswara Rao:- Sir, I will Prove. I will prove it.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:- నిన్ననే నాగ్‌పూర్ మిల్ ఎం.డి.తో ఫోన్‌లో మాట్లాడాము. మేము రెడీగా ఉన్నాం, నెలకు 720 టన్నులు ఇస్తామని ఫోన్ చేశారు. అయినా మేము వారి దగ్గర టన్ను కూడా తీసుకోలేదు. ఇక కోరల్ మిల్స్‌వారు మాత్రం మేము ఇస్తామన్న తరువాత రేటు పెరిగిపోయింది. కాబట్టి మేము ఇవ్వలేమని చెప్పడం జరిగింది. రాష్ట్రంనుంచే పేపర్ కొనుగోలుచేస్తే మిల్స్ అన్నీ రింగ్ అయిపోతాయన్న ఉద్దేశంతో జాతీయ స్థాయిలో టెండర్స్ పిలిచాం తప్ప వేరే దురుద్దేశం ఏమీలేదు. ఎందుకంటే ఇండస్ట్రీస్ కమిషనర్‌ను కూడా మీటింగ్‌కు పిలిచాం, వారు ఏమన్నారంటే అమ్మకం పన్నుకూ, దీనికి సంబంధం లేదు, ఇది మేజర్ ఇండస్ట్రీ అని అన్నారు. మేజర్ ఇండస్ట్రీస్‌కు జీ.ఓ.నెంబర్ 147 వర్తించదు, అది చిన్న తరహా పరిశ్రమలకు మాత్రమే వర్తిస్తుంది, ఇది మేజర్ ఇండస్ట్రీ కనుక అమ్మకం పన్ను నష్టపోయే ప్రమాదం ఏమీలేదని వారు చెప్పారు. అయినా మేము వారి దగ్గరనుంచి ఇంతవరకూ ఒక్క టన్ను కూడా తీసుకోలేదు. ఏది ఏమైనా విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని జూన్ నెలలో వారికి పాఠ్య పుస్తకాలు అందించడానికి సకల చర్యలూ తీసుకొంటామన్నారు. ఆనాడే ఆ నిర్ణయం తీసుకొని ఉండకపోతే ఈనాడు న్యూస్ ప్రింట్ కొరతవల్ల ఇంకా చాలా ప్రమాదకరంగా ఉండేది. ఈనాడు 33 వేలు, 34 వేలకు కూడా పోతున్నది, ఆనాడు ఉన్నది 27 వేలు. కాకినాడ పోవలసి ఉంది, పాఠ్య పుస్తకాలకోసం ఎమర్జెన్సీ వుండడంవల్ల ఈ చర్య తీసుకొన్నాం తప్ప మరొకటి కాదు. సంతకం పెట్టేముందు నేనూ, ముఖ్యమంత్రిగారు అన్నీ ఆలోచించాం. ప్రభుత్వం ఉందంటే డబ్బు దుర్వినియోగం కాకుండా ప్రజలకు న్యాయం చేయడానికి ఉంది. అందువల్ల ఈ పని చేశాం తప్ప ఇందులో ఏమైనా తప్పు జరిగితే ఏ అధికారి ఇన్‌వాల్వ్ అయి ఉన్నా మేము క్షమించం...

శ్రీ పి.నాగేశ్వర రావు:- ప్రూవ్ చేస్తాము...

శ్రీ డి.రాజగోపాల్:- హౌస్ కమిటీని వేయండి....

శ్రీ చిక్కాల రామచంద్ర రావు:- ఇందులో ఏమీ లేదు. ఇందులో ఏమైనా ఉంటే మాకు రికార్డ్స్ ఇవ్వండి, మేము చర్య తీసుకొంటాం.

(అంతరాయము)

మీకంటే మాకు ఎక్కువ ఆందోళన ఉంటుంది, ప్రజలకు నష్టాలు జరిగితే మీకంటే మేము ఎక్కువ ఆందోళన చెందుతాం...

శ్రీ డి.రాజగోపాల్:- మీ పార్టీవారే ఉన్నారు...

శ్రీ చిక్కాల రామచంద్రరావు:- ఇందులో ఏమీ లేదు, నేను వాస్తవాలు చెప్పాను. ఇందులో ఏమైనా ఉంటే హౌస్ కమిటీ వెయవచ్చు. కాని హౌస్ కమిటీని చేయడానికి ఇందులో ఏమీ లేదు. ఎవరైనా తప్పుచేస్తే క్షమించే ప్రశ్న లేదని మీద్వారా తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రేతర మిల్లులతో కొంతమంది లాలూచీ పడి పది వేల మెట్రిక్ టన్నులు తీసుకొన్నారు. అయితే వారు సప్లయి చేయలేదు. ఇక ఇది రాష్ట్రంలోని కోటి మంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ముద్రణ చేసే సమస్య. పేపర్ మిల్లు వారు పేపర్ సప్లయి చేయలేదు. పైగా వారు రేటు కూడా పెంచారు. ఇందులో అవకతవకలు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తోంది. ప్రభుత్వానికి ఆరు కోట్లే కాదు, ఇంకా ఎక్కువే నష్టం జరిగింది. ఇందులో అవినీతి జరిగిందని నేను ప్రూవ్ చేస్తాను కూడా, ఎందుకంటే నాదగ్గర ఛోగట్టా ఉంది. కాబట్టి నేను మనవి చేసేది ఏమిటంటే మీకు చిత్తశుద్ధి ఉంటే హౌస్ కమిటీకి ఒప్పుకోండని కోరుతున్నాను

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు గత ప్రభుత్వం అని అన్నారు. మేము తయారుగా ఉన్నాం. గత ప్రభుత్వం కూడా ఏమైనా పొరపాటు చేసి ఉంటే బయటకు తీసుకురండి. ఇంకో మాట అన్నారు, జి.ఓ.నెంబర్ 147 ఉండగా బయటి రాష్ట్రాలనుంచి పేపర్ కొనడానికి కారణాలు ఏమిటంటే అందరూ రింగ్ అయిపోతారు, కుమ్మక్కయిపోతారు అన్నారు, మంత్రిగారిది ఇదేం వాదన? మనకు జి ఓ. వుండగా రాష్ట్రంలోని వారు కమ్మక్కుయిపోతారని నేషనల్ లెవల్ పేపర్స్ - టైమ్స్ ఆఫ్ ఇండియా, హిందూ వంటి పెద్ద పెద్ద నేషనల్ పేపర్స్‌లో అడ్వరటైజ్‌మెంట్స్ ఇచ్చి పేపర్ కొన్నారంటే మీరు ఏ ఉద్దేశంతో అలా చేశారో తెలుస్తూనే ఉంది. కాబట్టి మేము కూడా తయారుగా ఉన్నాం. మంత్రిగారూ, మీమీద కూడా ఏమైనా ఆరోపణ ఉంటే-ఇది నిజం అని నేను మీపై అపవాదు వేయడంలేదు కాని ఇంత పెద్ద కుంభకోణం జరిగిన తరువాత విచారణ జరిపించడం ప్రభుత్వ బాధ్యత ధరలు పెరిగాయని మీరు అన్నారు, ఎవరి నిర్లక్ష్యం వల్ల ధరలు పెరిగాయి? ఖచ్చితంగా ఇందులో కుంభకోణం జరిగింది. అందువల్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, నిజంగా మీ ప్రభుత్వం క్లీన్ ప్రభుత్వం అని అనిపించుకోవాలంటే మీరు సభా సంఘాన్ని వేయండి, తప్పుచేసిన వారిని శిక్షించండి అని మనవిచేస్తున్నాను

శ్రీ టి వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానం ఎలా ఉందంటే "కొబ్బరి చెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డికోసం" అన్నట్లుగా ఉంది 147 నెంబర్ జి.ఓ.ను అడ్డం పెట్టుకొని మంత్రిగారు మమ్మల్ని ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు మిల్స్‌వారు మేము 20,700 రూ ల చొప్పున ఇస్తాం, మీ దగ్గర డబ్బు లేకపోయినా అప్పుగానైనా ఇస్తాం అని అన్నప్పటికీ మీ దగ్గర గొడాం లేదు కాబట్టి తీసుకోలేమని చెప్పిన మాట వాస్తవం కాదా? బయట కొనేదానికంటే ఇక్కడే కొంటే మనకు ఏమీ నష్టం లేదు బయటకొంటే ఇప్పుడే డబ్బు చెల్లించవలసి వస్తుంది. అందువల్ల ఈ

వాస్తవాన్ని పక్కకు పెట్టి 147 నెంబర్ జి ఓ ఉండగా ఏదో అడ్డం పెట్టుకొని బయటి రాష్ట్రాలనుంచి కొనడం సర్కెంది కాదు మీరు సంప్రదింపులు జరిపిన కోరల్ న్యూస్ ప్రింట్ క్వాలిటీ లేదు. గౌరవ్ పేపర్ మిల్స్‌గాని మీరు చెప్పేనాటికి అసలు వాటిలో ఉత్పత్తే లేదు రెండవది కోరల్‌న్యూస్ ప్రింట్ సి-క్లాస్ అని తేలింది, ఇది వాస్తవం కాదా? గౌరవ్ పేపర్ మిల్స్ ఉత్పత్తి కూడా ప్రారంభం చేయని మాట వాస్తవం కాదా? ఇన్ని వాస్తవాలు ఉండగా దానిని దాటవేయవచ్చు కాదా? కాబట్టి ఎవరు తప్పు చేశారో బయటకు రానివ్వండి 1994 నుంచి కొన్ని పేపర్ మిల్స్ వారుతమకు తాముగా బి-గ్రేడ్ కాగితాన్ని అప్పుగా ఇస్తామన్నా దానిని నిలువచేయడానికి కనీసం గోడౌన్‌ను అద్దెకు తీసుకోలేని దుర్గతి ప్రభుత్వానికి పట్టిందా? ఎవరు తప్పుచేస్తే వారు బలి అవుతారు కాబట్టి మీ నిజాయితీని రుజువు చేసుకోవాలంటే సభా సంఘాన్ని చేయాలని మీద్వారా మనవిచేస్తున్నాను

శ్రీ చిక్కాల రామచంద్రారావు:- ముందే నేను మనవిచేశాను, అది కేవలం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు వర్తించే జీ ఓ తప్ప మనకు అమ్మకం పన్ను 6 శాతం వస్తుందని మనవిచేస్తున్నాను ఏది ఏమైనా ఒకటి మాత్రం మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలోని విద్యార్థులకు 1995 జూన్ నాటికి పాఠ్య పుస్తకాలను అందించాలనే ఉద్దేశంతో అందుకు కావలసిన చర్యలు తీసుకోవడం జరిగింది తప్పితే ఇందులో కుంభకోణాలు లేవు, ఏ రకమైన ఆరోపణలూ కలిపించడం లేదు. మేము చిత్తశుద్ధితో ఉన్నాం, వి ఆర్ వెరీ క్లీన్, ఇట్ ఈజ్ క్లియర్ సభా సంఘం అవసరం లేదు. అయినా గౌరవ సభ్యులు సభా సంఘాన్ని నియమించమని కోరుతున్నారు కాబట్టి అందుకు ఒప్పుకొంటున్నానని తమద్వారా మనవిచేస్తున్నాను

Deputy Speaker:- Tea break for fifteen minutes please.

(The House then adjourned for tea-break for 15 minutes at 11-49 a.m.,)

(టీ విరామానంతరం సభ తిరిగి మ. 12.20 నిమిషములకు సమావేశమైనది)

(గౌ. సభాపతి అధ్యక్షా స్థానంలో ఉన్నారు)

## నివేదిక సమర్పణ: మెదఖ జిల్లా కార్పోల్ గ్రామంలో షెడ్యూల్డు కులాలవారిని సాంఘిక బహిష్కరణ చేసిన సంఘటన గురించి.

మిస్టర్ స్పీకర్:- కార్పోల్ గ్రామంలో జరిగిన సంఘటనపై రిపోర్టు టేబుల్ మీద పెట్టబడుతుంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, తమరి ఆదేశం ప్రకారం కమిటీ మీటింగ్ జరిగింది. కార్పోల్‌కి అఖిల పక్ష కమిటీ వెళ్ళి చూసి రమ్మని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత. కమిటీ అక్కడకు వెళ్ళింది. ఆ రిపోర్టును సభకు సమర్పిస్తున్నాను.

Composition of the House Committee of Floor Leaders and other Members of all Political Parties.

(Constituted on 24-4-1995)

Chairperson

1. Smt. K. Prathibha Bharathi, Minister for Social Welfare

Members:

2. Sri P. Janardhan Reddy
3. Sri Ch. Vittal Reddy
4. Sri P. Ramaiah
5. Sri Ch. Vidyasagara Rao
6. Sri Md. Amanullah Khan
7. Sri Asaduddin Owaisi
8. Sri A. Chandrasekhar
9. Sri Chappidi Vengaiah
10. Sri M. Rajaiah

Legislature Secretariat:

1. Sri C. Venkatesan, Special Secretary.
2. Sri S.D Kamalakar, Deputy Secretary
3. Sri S. Venkatesh, Section Officer,

INTRODUCTION

I, the Chairperson of the House Committee of Assembly, Floor Leaders and Members of all Political Parties to enquire into the Social Boycott of Scheduled Castes in Korpol Village of Medak District do hereby present this report having been authorised by the Committee to present this Report on their behalf.

The Committee visited Korpol Village in Medak District on 25-4-1995 for on the spot enquiry and held discussions with the Officals and non-Officials.

This report is prepared on the basis of information and material available during the discussions and enquiry.

The Report is considered and adopted by the Committee at its meeting held on 25-4-95.

The Committee is thankful to the valuable services rendered by all concerned and to the Special Secretary, Legislature Department in preparation of the report.

## REPORT

During the discussions on the Notice under Rule 304 of the Rules of Procedure & Conduct of Business in the A.P. Legislative Assembly raised by Sri P. Janardhan Reddy and 32 other Members regarding the matter relating to Social Boycott of Scheduled Castes in Korpol Village of Medak Distrcit held on 24-4-1995, while making a statement on this issue, the Leader of the House Viz., the Chief Minister promised to take action against the guilty after a Report is submitted by an All Party Delegation to the House.

2. The Hon'ble Speaker has constituted the following Floor Leaders and other Members of all Political Parties headed by Smt. K.Prathibha Bharathi, Hon'ble Minister for Social Welfare to enquire into the Social Boycott of Scheduled Castes in Korpol Village of Medak District and to submit the report to the House within twenty four (24) hours,

1. Sri P. Janardhan Reddy
2. Sri Ch. Vittal Reddy
3. Sri P. Ramaiha

4. Sri Ch. Vidya Sagar Rao
5. Sri Md. Amanulla Khan
6. Sri Asaduddin Owaisi
7. Sri A. Chandra Sekhar
8. Sri Chappidi Vengaiah
9. Sri M. Rajaiah

3. Accordingly, the following Members of the House Committee have visited Korpol Village in Medak District on 25-4-1995 for on the spot study and to enquire into the incident.

| | |
|---|---|
| 1. Smt.K.Prathibha Bharathi, | Chairperson |
| 2. Sri Ch. Vittal Reddy | Member |
| 3. Sri P. Ramaiah, | Member |
| 4. Sri Ch. Vidya Sagar Rao, | Member |
| 5. Mohd. Amanullah Khan, | Member |
| 6. Sri A. Chandra Sekhar, | Member |
| 7. Sri Chappidi Vengaiah, | Member |
| 8. Sri M. Rajaiah, | Member |

4. The Committee held discussions with the District Collector and the District Superintendent of Police. The following individuals have deposed before the Committee and gave their witnesses which are apended to this Report.

1. Sri Manne Shanker, the Complainant
2. Sri Venkata Reddy, Village Administrative Officer, Korpol Village.
3. Sri Moghalaiah, Gram Sevak, Korpol Village.
4. Sri M. Baliram, the then M.R.O., Pulkal.
5. Sri P.S. Nagisetty, Gazetted M.R.O., Andole.
6. Sri Anil Kumar, R.D.O., Medak.
7. Smt. Pochamma, Member, M.P.T.C.
8. Sri M.A. Sami, Sub-Inspector of Police, Pulkal.
9. Sri B. Suryam, Inspector of Police, Pulkal.

5. The Committee after hearing the above witnesses and as per the material available to the Committee made the following recommendations.

## RECOMMENDATIONS

It has been established before the Committee that the Social boycott of Harijans at Korpol Village in Medak District was effected for 2 days on 17th and 18th April, 1995.

2. It was also noticed by the Committee during its visit to the Harijan Colony of Korpol Village that the accused have taken a decision to threaten the villagers to be punished with a fine of Rs. 1,000/- and 25 chappal beatings to those who violate the boycott orders.

3. The Committee on prima-facie feels that the Inspector of Police and Sub-Inspector of Police have willfully and intentionally omitted the two names of the main accused viz., Sri S. Maniklal S/o Bansilal and Sri K. Nagaratnam Goud S/o Vasudeva Goud in the FIR inspite of the fact that these two names figured prominently in the complaint.

The Committee also notices that these two Police Officers have ramained silent as mere spectators and facilitated their compromise and thereby diluting the gravity of the case against the provisions of the Prevention of Attrocities Act, 1989.

The Committee therefore recommends that the Inspector of Police and Sub-Inspector of Police, Pulkal should be suspended from the Service forthwith fortheir gross

negligence in discharging their duties and further action be taken against them as per Law.

4. Having known the provisions of Prevention of Attrocities on Scheduled Castes and Scheduled Tribes Act of 1989 and Protection of Civil Rights Act of 1955, the Revenue as well as Police Officers have totally neglected their duties and failed to take cognigence of Act and also failed to take necessary steps in accordance with the above mentioned Law.

5. The Committee observes that inspite of specific directions from the Superiors to visit the Korpol Village and to enquire into the attrocity incident and report the matter the Mandal Revenue Officers of Pulkal and Andole Mandals have not taken serious steps in ascertaining the facts in accordance with the provisions of the Act. This is evident from the report they have submitted to the R.D.O. (Higher Authorities) in which there was no mention about social boycott atall. On the other hand, the Mandal Revenue Officers, Pulkal and Andole have taken it very lightly and by their presence facilitated the process of so called compromise being negotiated at the instance of accused persons and forwarded the withdrawal (compromise) latter along with his covering letter to the Sub-Inspector of Police Pulkal. This action is unbecoming of an Executive Magistrate The Committee is also given to understand that the Mandal Revenue Officers have taken initiation and special interest to dictate the contents of the so-called compromising letter to the complainants in the Criminal Case. This shown their anxiety to suppress the attrocity case.

The Committee there feels that both the Mandal Revenue Officers should be held responsible for such acts of omissions and commissions. The Committee recommends that they should be suspended forthwith and further action taken against them as per Law.

6. The Committee feels that the Village Admnistative Officer being a public servant at village level had abounden duty to bring the incident relating to the Law and Order and Attrocities on Weaker Sections to the notice of Revenue and Police Authorities at the earliest possible time. He agreed before the Committee that he used to send all such reports in writing to the higher authorities. But in this particular case, he failed to give a written complaint to the Mandal Revenue Officer, Pulkal or Sub-Inspector of Pulkal. The Village Administrative Officer further agreed that as he was afraid of village elders to send a written report, he informed the Mandal Revenue Officer orally that the disburbance was settled and there was no need for the Mandal Revenue Officers to visit the village. The Secretary, Social Welfare also informed the Committee that the same village Administrative Officer was suspended earlier when he did not report the incident to the higher authorities when some house of Harijans were burnt in the same village in Banamathi case.

The Committee recommends that the mere suspension of the Village Administrative Officer, Korpol Village is not sufficient and further recommends that a detorrant legal action deserves to be taken against him under the provisions of Prevention of Attrocities Act, 1989.

## GENERAL OBSERVATIONS

The Committee finds no fault with the Collector or the Additional Superintendent of Police in discharging their duties and moreover the Collector acted promptly and prevented the situation from further deterioration.

2. The Committee was informed that all eighteen accused persons in that case were arrested by the Plice by the afternoon of 25th April, 1995.

3. The Committee feels that all gross root level Officers particularly the Revenue and Police authorities should be sufficiently educated about the provisions of the Prevention of Attrocities on Scheduled Castes and Scheduled Tribes Act, 1989.

4. It is appearent in this case that neither any public servant nor public representative reported the matter to the appropriate authorities. It is only the Social Organisation i.e. Civil Rights Protection Society of Sanga Reddy which reported the matter to the Collector and thereafter only action was initiated by the authorities. The Committee therefore appreciates the initiative taken by the Social Organisation. Similarly, the Press has also played an important role in promptly high lighting the issue which is also to be appreciated.

మధ్యాహ్నం 1.00 గంటకు కమిటీ సంగారెడ్డి చేరుకుని అక్కడి ఇన్స్పెక్షన్ బంగళాలో సమావేశమైనారు.

సమావేశంలో ఈ దిగువ తెల్పిన గౌరవ సభ్యులు అధికారులు పాల్గొన్నారు:-

| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీమతి కె. ప్రతిభా భారతి | ... | అధ్యక్షురాలు |
| 2. | శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి | ... | సభ్యులు |
| 3. | శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు | ... | ,, |
| 4. | శ్రీ ఎమ్. రాజయ్య | ... | ,, |
| 5. | శ్రీ ఎ. చంద్రశేఖర్ | ... | ,, |
| 6. | శ్రీ పి. రామయ్య | ... | ,, |
| 7. | శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ | ... | ,, |
| 8. | శ్రీ చప్పిడి వెంగయ్య | ... | ,, |

శాసనసభ సచివాలయం

| | | |
|---|---|---|
| శ్రీ ఎస్.డి.కమలాకర్ | ... | ఉప కార్యదర్శి |

ఇతర అధికారులు:

| | | |
|---|---|---|
| శ్రీ గార్గ్ | ... | కార్యదర్శి సాంఘిక సంక్షేమ శాఖ |
| శ్రీ డి.సి. రోశయ్య | ... | జిల్లా కలెక్టరు, మెదక్ జిల్లా |
| శ్రీ టి. కృష్ణంరాజు | ... | ఎస్.పి., మెదక్ జిల్లా |
| శ్రీ ఆర్. శ్రీపతిరావు | ... | అడిషనల్ ఎస్ పి., మెదక్ జిల్లా |

తేదీ. 17-4-95 మరియు 18-4-95 తేదీలలో మెదక్ జిల్లా, పుల్కల్ మండలం, కార్పోల్ గ్రామంలో ఒక వర్గం వారిని సంఘ బహిష్కరణ చేయడంపై అఖిలపక్ష కమిటీ అక్కడి జిల్లా కలెక్టరు, ఎస్.పి, అడిషనల్ ఎస్.పి.లలో చర్చించారు.

మొదటగా కమిటీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ, కార్పోల్‌లో జరిగిన సంఘ బహిష్కరణ గురించి శాసనసభలో 304 నిబంధన క్రింద చర్చకు వచ్చిందనీ, గౌరవ ముఖ్యమంత్రిగారు అన్ని పార్టీలలో కూడిన అఖిలపక్ష కమిటీని పంపి యదార్ధాలు తెలుసుకునే నిమిత్తం ఈ కమిటీని సంఘటన జరిగిన ప్రదేశానికి పంపించారనీ చెబుతూ సంఘ బహిష్కరణ జరిగినట్లు కలెక్టరు గారిచ్చిన రిపోర్టులో వున్న విషయం ప్రస్తావించి, నిజానిజాలు తెలుసుకుని తదుపరి చర్యకు కమిటీ సిఫారసు చేస్తుందని అన్నారు.

జిల్లా కలెక్టరును, పోలీసు అధికారులను ఛైర్‌పర్సన్ ఈ విధంగా ప్రశ్నించారు.

1. స్థానికంగా వున్న హరిజనులు మొదట కంప్లయింట్ యిచ్చారా లేక సివిల్ రైట్స్ ప్రొటెక్షను వారు యిచ్చారా?

2. మన్నె శంకర్ మొదలైన వారు యిచ్చిన కంప్లయింటులో ఎంతమంది మీద ఆరోపణలు చేశారు? ఎప్పుడు కంప్లయింట్ యిచ్చారు? ఎప్పుడు ఎంతమందిని అరెస్టు చేశారు? 18 మందిలో 17 మందిని అరెస్టు చేస్తే మిగిలిన పర్సన్ ఇన్ ఛార్జి ఏమయినాడు? గాలింపు చర్యలు చేస్తున్నారా?
3. కంప్లయింటు మీద యాక్షను ఏమి తీసుకున్నారు?

4. ఎవరు వత్తిడి తేస్తే కాంప్రమైజుకు వెళ్లారు? శంకర్ చెబితే కాంప్రమైజుకు వెళ్లారా?

జిల్లా కలెక్టర్:- 18వ తేదీన మన్నె శంకర్ అనే అబ్బాయి పుల్కల్ పోలీసు స్టేషనులో కంప్లయింట్ యిచ్చాడు.

ఎస్.పి. :– 16వ తేదీన ఈ సంఘటన జరిగినట్లు మన్నె శంకర్‌తో కలిపి మొత్తం అడ్డగించనట్లు ఆరోపిస్తూ 18 మందిని పేర్కొన్నారు.

శ్రీ ఎం.రాజయ్య:– సర్పంచిని ఎక్యూజ్డ్‌లో చూపించలేదు.

ఎస్.పి.:– ఎఫ్.ఐ.ఆర్.లో బోడిలో ఆయనను పేర్కొనడం జరిగింది. ఎక్యూజ్డ్‌గా బాడీలో వుంది.

అడిషనల్ ఎసి.పి. :– ఎఫ్.ఐ.ఆర్.లో ఇన్‌కార్పొరేట్ చేయడం జరిగింది. ఎఫ్.ఐ.ఆర్.లో కాలమ్ నెంబర్ 7లో 16 మంది నిందితుల పేర్లు చూపించడం జరిగింది. యిద్దరి పేర్లు లిస్టులో చేర్చలేదు కానీ, మానిక్‌లాల్, నాగరత్నం గౌడ్ అనే వారు నిందితులుగా బాడీలో పేర్కొనడం జరిగింది.

కంప్లయింటు అందేక 18వ తేదీ రాత్రి ఎస్.ఐ. కార్వోల్ గ్రామానికి వెళ్ళాడు. ఆ రాత్రంతా అక్కడే వున్నాడు. 19వ తేదీ ఉదయం సి.ఐ. అక్కడకు వెళ్ళారు. ఆయన అక్కడకు వెళ్ళేసరికి అక్కడంతా కూర్చుని రాజీ పడుతున్న వాతావరణం కనిపించిందని చెప్పాడు.

శ్రీ ఎ.చంద్రశేఖర్:– పేపర్లో ఫొటో వచ్చింది. అప్పుడే మానిక్‌లాల్‌ను ఎందుకు అరెస్టు చేయలేదు?

ఎస్.పి. :– అప్పటికే ప్రజలు అక్కడ కూర్చుని సంప్రదింపులేవో జరుగుతున్నాయి. 18వ తేదీ రాత్రికి ఎస్.ఐ. వెళ్ళాడు. ఆ మర్నాడు సి.ఐ. వెళ్ళాడు అతను వెళ్ళేసరికి అలజడి ఏమీ లేదు.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:– కాంప్రమైజ్ పిటీషన్ ఎవరు ఇచ్చారు? ఎప్పుడు ఇచ్చారు?

ఎస్.పి. 19వ తేదీన మన్నె శంకర్ (ఫిర్యాదీదారు) ఇచ్చాడు. కేసును ఉపసంహరించు కొంటున్నానని.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:– కాంప్రమైజ్ లెటర్‌లోని కంటెంట్స్ చదివి వినిపించండి.

(జిల్లా అడిషనల్ ఎస్.పి. కాంప్రమైజ్ లెటర్‌లోని చదివి వినిపించారు.)

జిల్లా అడిషల్ ఎస్.పి., ఎస్.ఐ. (పుల్కల్) ఎం.ఆర్.ఓ. (పుల్కర్) సమక్షంలో కాంప్రమైజ్ లెటర్ వ్రాయబడింది.

ఎస్.పి.ఎం.ఆర్.ఓ. వాజ్ అల్సో ప్రజెంట్. అతను సాక్షి సంతకం కూడా చేశాడు. పిటీషన్ ఉపసంహరించుకొంటున్నట్లు నల్గురు సంతకాలు చేశారు. ఇదంతా ఊరులోనే జరిగింది. కాంప్రమైజ్ లెటర్ను, ఎం.ఆర్.ఓ. (పుల్కల్) తన కవరింగ్ లెటర్తో సబ్-ఇన్స్పెక్టరు (పుల్కల్) కు 19-4-1995వ తేదీన నెససరీ యాక్షన్ కొరకు పంపడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అంటే ఎస్.ఐ.ఆ కాంప్రమైజ్ లెటర్ను సింపుల్గా తీసుకొని, ఏమి యాక్షన్ తీసుకోలేదు? అంతేనా?

S.P.:- Neither the C.I. nor the S.I. is the competent to withdraw the case. They have to discuss with the S.P. or atleast with the D.S.P. for taking approval for withdrawal of the case. We do not have such powers becasue this is non-beilable section and the case has to be tried by the Sessions Court. But there is no intention of withdrawal of the case by the Department. Even if S.I. has withdrawn the case, it will be illegal. He can't do it. టెన్షన్ బాగా ఉంది. అప్పుడే అరెస్టు చేస్తే, ఇంకా ఫర్దర్గా టెన్షన్ క్రియేట్ అవుతుందని అరెస్టు చేయలేదు. మూడు, నాలుగు రోజుల తరువాత అయినా అరెస్టు చేసినా, గ్రావిటీ ఆఫ్ ది కేస్ తగ్గదు.

శ్రీ పి.రామయ్య:- టెన్షన్ ఎట్లా ఉంటుంది? ఓన్ స్టెడ్ పార్టీ కదా ఉన్నది.

ఎస్.పి.:- టెన్షన్ ఉంది సార్. When the S.I. went to the village, he could not come back from the village since there was already tension since there are two groups. The S.I. was also at the spot. This is the information which I ascertained.

శ్రీ సిహెచ్.విఠల్రెడ్డి:- 15వ తేదీ నాడు హరిజనులు నాటకం ఆడారు. 16వ తేదీన ఇన్సిడెంట్ జరిగింది. మైక్ తీసేయమని కొందరు చెప్పితే, ఫిర్యాదీదారులు ప్రక్కకు మైక్ను కట్టుకొన్నారు. అప్పుడు ఆ గ్రామ సర్పంచ్ అక్కడో ఉన్నాడు. మైక్ తీసేయమంటూ ఆయన కూడా తిట్లు బూతులు తిట్టారు. గుడిలోకి కూడ పొమ్మని ఆయన హాస్యంగా చెప్పారు. దానితో కురవాళ్ళు గుడిలోకి వెళ్లి కొబ్బరి కాయలు కొట్టడానికి

బయల్వేరితే, అగ్రవర్ణాల వారు అడ్డుకొన్నారు. మరి 15వ తేదీనాడు గ్రామ పరిపాలన (వి.ఏ.ఓ.) అక్కడే ఉన్నాడు కదా. వెంకటరెడ్డి అనే అతను.

ఎస్.పి:- అక్కడే ఉన్నాడు.

శ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి:- సంఘ బహిష్కరణ గురించి వి.ఏ.ఓ.కు తెలుసు. మీరు అతన్ని సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేయడం చాలదు. కేసులో ఇన్‌వాల్వ్ చేయాలి.

Sri Ch. Vidyasagar Rao:- The Collector has sent a report to the Govt. and according to our information is not fact that the villagers had forciably got this letter of withdrawal from the complainants and given to the Police? Have you received any representation from the Civil Rights Protection Cell? జిల్లా కలెక్టరు:- నాకు 18వ తేదీ రాత్రి సుమారు 8 గంటలకు సివిల్ రైట్స్ ప్రొటెక్షన్, సంగారెడ్డి వారు కంప్లయింట్ ఇచ్చారు. నేను వెంటనే టెలిఫోన్‌లో ఆర్.డి.ఓ.కు చెప్పి పుల్‌కల్ ఎం.ఆర్.ఓ.తో ఎంక్వయిరీ చేయించి రిపోర్టు పంపమని ఆదేశించడం జరిగింది. మెసెంజర్ ఇచ్చి పంపినా లేట్ అవుతుందని, టెలిఫోన్‌లో ఆర్.డి.వో.కు చెప్పడం జరిగింది. ఎఫ్.ఐ.ఆర్.తో బాటు సివిల్ రైట్స్ ప్రొటెక్షన్ లోకల్ సెక్రటరీ ఇచ్చిన కంప్లయింట్ కూడా ఎన్‌క్లోజ్ చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి:- 19-4-1995వ తేదీన ఎం.ఆర్.ఓ. మీకు రిపోర్టు ఇచ్చారా?

Collector:- I have received on 20th on 18th when it was brought to my notice, I informed the R.D.O. on phone to immediately proceed to the village and enquire and let me know the details without knowing minimum fundamental things, we can't go straightway to take further action. Therefore, I wanted some information The R.D.O. in turn, asked the M.R.Os to enquire and submit the report. accordingly they have gone for enquiry. The purpose is to illicit the information on this social boycott.

Sri Ch.Vidyasagar Rao:- We wanted the contents of M.R.Os reports జిల్లా కలెక్టరు నారిపోర్టులో ఉంది. మేడమ్ గారికి (గౌ.మంత్రిగారికి)

ఇచ్చాను. ఎం.ఆర్.ఓ.లు ఇచ్చిన రిపోర్టులను ఆధారంగా తీసుకొని గవర్నమెంట్‌కు ఇచ్చాను. అయితే ఫిర్యాదీదారులు తప్పనిసరి పరిస్థితుల్లో కాంప్రమైజ్ అయ్యారని ఇంప్రెషన్ నాకు వచ్చింది.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- మీ కన్‌క్లూజన్ రిపోర్టులో అదే లేదు.

District Collector:- I enquired about the allegation. Nobody come forward to speak publicly on this so I am of the opinion, that social boycott was already in effect for two days, is on 17th and 18th April. The S.C., people are in disturbed mood. This was also mentioned in my report. Some of them told me that case is registered and the non S.C. people were trying for compremise. కొంత మంది నాకు చెప్పారు అగ్రవర్ణాల మీద కేసు పెట్టడం వల్లే వారు ఇప్పుడు రాజీకి వచ్చారని అథర్‌వైజ్ దే వుడ్ నాట్ కమ్ అని. అవుట్ ఆఫ్ ఫియర్, అగ్రవర్ణాల వారు రాజీకి వచ్చినట్లు తెలిసింది.

Chappidi Vengaiha:- was there any incident prior to this in the village?

జిల్లా కలెక్టరు:- మా నోటీసుకు ఏమి రాలేదు.

శ్రీ ఎం.రాజయ్య:- గతంలో ఈ సంఘటనకు సంబంధించి జరిగాయాని పేపర్స్‌లో వచ్చింది.

ఎస్.పి.:-అటువంటివి రికార్డు కాలేదు.

ఛైయిర్‌పర్సన్:- స్వచ్ఛందంగా కేసు ఉపసంహరించుకొంటున్నామని ఫిర్యాదీదారులు ఇచ్చిన కాంప్రమైజ్ లెటర్ గురించి ఎం.ఆర్.ఓ రిపోర్టులో మెన్షన్ చేయబడిందా?

జిల్లా కలెక్టరు:- నాకు రిపోర్టు వచ్చేటప్పటికే, 20వ తేది సాయంత్రం సుమారు 4 గంటలకు ఫిర్యాదీదారులు కాంప్రమైజ్ చేసుకొన్నట్లు తెలిసింది. వెంటనే నేను ఎవరికి చెప్పకుండా, ఆ గ్రామానికి వెళ్లి స్వయంగా తెలుసుకొన్నాను.

శ్రీ పి.రామయ్య:- అంతకు ముందు ఎం.ఆర్.ఓ.కు తెలుసా?

జిల్లా కలెక్టరు:- దట్ ఐ డోంట్ నో.

శ్రీ పి.రామయ్య:- మీరు ఆర్.డి.ఓ.కు ఫోన్ చేసినపుడు, సంఘబహిష్కరణ గురించి చెప్పలేదా?

జిల్లా కలెక్టరు:- ఇన్సిడెంట్ గురించి చెప్పడం జరిగింది కాని సంఘబహిష్కరణ గురించి చెప్పలేదు.

శ్రీమతి కె.ప్రతిభా భారతి:- ఆర్ డి.వో. తన రిపోర్టును కలెక్టరుకు పంపారు. ఆర్.డి.వో. రిపోర్టు రాకుండానే, ప్రెజర్వల్ల కాంప్రమైజింగ్ కావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కలెక్టరుకు తెలిపింది.

అనంతరం కమిటీ నీటిపారుదల శాఖ పర్యవేక్షక భవనం, సంగారెడ్డి నుండి బయలుదేరి, సంగారెడ్డి కి 19కి.మీ. దూరంలో ఉన్న కార్వోల్ గ్రామానికి చేరుకున్నది.

కార్వోల్ గ్రామంలోని హరిజనవాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ప్రారంభోపన్యాసం చేస్తూ గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న సంఘటనలలోని నిజానిజాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం అన్ని పార్టీలకు చెందిన నాయకులతో కమిటీని నియమించిందని వివరించారు. బాధితులు తమకు జరిగిన అన్యాయాలను, నిజాలను కమిటీ ముందు నిర్భయంగా పేర్కొనవచ్చునని అన్నారు.

అనంతరం సభ్యులు శ్రీ ఎం.రాజయ్య మాట్లాడుతూ గ్రామంలో జరిగిన సంఘటనలపై శాసనసభలో వాడియైన, వేడియైన చర్చలు జరిగాయని, అఖిలపక్ష కమిటీ ముందు అన్యాయానికి గురైన దళితులు తమ ఉద్దేశ్యాలను, అనుమానాలను వెల్లడించవచ్చునని పేర్కొన్నారు.

పిదప, కమిటీ సాక్షులను విచారించుటకు నిర్ణయించింది.

ముందుగా శ్రీమన్నె శంకర్ కమిటీ యొక్క అనుమతితో కమిటీ ముందు హాజరైనారు.

ఛైయిర్ పర్సన్:- ఏమి జరిగిందో వివరంగా చెప్పండి.

శ్రీ మన్నె శంకర్ (సాక్షి):- 15వ తేదీ సాయంత్రం 8.00 గం.కు భక్త ప్రహ్లాద నాటకం వేయడానికి మేము హనుమాన్ టెంపుల్‌కు ముందు వున్న మర్రి చెట్టుకు మైకులు కట్టాము. గ్రామానికి చెందిన కొందరు బి.సి.వారు వచ్చి మైకులు తీసివేయమని అడిగారు. తెల్లవారిన తరువాత 6.00 గం.కు తీసి వేస్తామని చెప్పాము. "ముందర చెట్టుకు కట్టారు, ఆ తరువాత గుడికి కూడా కడతారురా" అని బూతులు తిట్టారు. మేము ఊరుకున్నాము. మేము ఊరుకున్నా వారు ఊరుకోలేదు. మైకులు వారే

తీసేసారు. తీసివేసి, ఒక స్తంభానికి కట్టేశారు. మేము కనెక్షను ఇవ్వలేదు. 15వ తేది రాత్రి 11.00 గం.కు నాటకం అయిపోయింది. 16వ తేది సాయంత్రం గ్రామ పంచాయతిలో గ్రామ సభ పెట్టించాము. గ్రామ సభలో, మొక్కులు తొలగించిన తరువాత వారు తాము చేసింది తప్పనని అంగికరిస్తూ ఇకపై అటువంటి తప్పులు చేయమని చెప్పారు. గ్రామ సభలో మందిర ప్రవేశం కావాలి అని అడిగితే, పర్సన్ ఇన్‌ఛార్జి చేసుకోమని చెప్పారు. కేశవ్ అనే వ్యక్తి, మరొక వ్యక్తితో కలిసి వెళ్లి గుడిలో కొబ్బరికాయ కొట్టారు. 16వ తేది రాత్రి 11.00 గం.కు పర్సన్ ఇన్‌ఛార్జి అధ్వర్యంలో సంఘ బహిష్కరణ కోసం తీర్మానం చేశారు.

శ్రీ ఎ. చంద్రశేఖర్:- ఆమీటింగుకు మీరు వెళ్లారా?

సాక్షి:- నేను పోలేదు. వెళ్లిన వాళ్లను కూడా ఇది అగ్రవర్ణాల వారికి సంబంధించింది, మీరు రాకూడదని వెళ్లగొట్టారు. పర్సన్ ఇన్‌ఛార్జి అధ్వర్యంలో నిర్ణయం తీసుకున్న తరువాత గ్రామంలోని దుకాణాలలో షెడ్యూల్డు కులాలవారికి నిత్యావసర వస్తువులు ఇవ్వకూడదు, అగ్రవర్ణాలవారి సొంత బోరింగుల వద్ద నీరు తీసుకుపోకూడదు, షె.కు.ల వారిని పనులలోకి తీసుకోకూడదని షరుతులు విధిస్తూ, సంఘ బహిష్కరణ చేశారు. మేము నీళ్లు తీసుకుంటే, కుండలలోని నీళ్లు కుమ్మరించారు ఆరోజే సాయంత్రం మేము చిన్న కొట్టు తెరిచాము షెడ్యూల్డు కులేతరులు షెడ్యూల్డు కులాల వారికి సరకులు అమ్మినా లేక పైన విధించిన షరతులు అధిగమించినా వారికి 25 చెప్పు దెబ్బలు, రు. 1,000 జరిమానాగా విధిస్తామని ప్రకటించారు. 17వ తేది, 18వ తేది మధ్యాహ్నం 2.00 గం. దాకా సంఘ బహిష్కరణ ఉంది. రాజీ అయిపోయిన తరువాత రాజి సంఘ బహిష్కరణ అయిపోయింది.

శ్రీ ఎ. చంద్రశేఖర్:- రాజీకి ఎవరు పిలిచారు?

సాక్షి:- 19వ తేది 11 00 గం. 12.00 గం. మధ్య రాజీ అయ్యాము. స్టేట్‌మెంటు తీసుకోవడానికని పిలిచారు. వాడ పెద్దలు ఒత్తిడితో రాజీ చేశారు.

శ్రీ పి. రామయ్య:- ఎవరి ద్వారా రాజీకి పిలిపించారు?

సాక్షి:- సి.ఐ. సాబ్ పిలుస్తున్నారు, స్టేట్‌మెంట్‌కోసమని అని 'కావల్కర్' ద్వారా పిలిపించారు. మా వాడ పెద్దలు ఇదంతా మనకు వద్దు, పెద్ద గొడవ అవుతుందని చెప్పారు. 'రెక్క ఆడితే గాని డొక్క ఆడదు' అనే మాటతో మమ్మల్ని రాజీ చేయించారు.

శ్రీ పి. రామయ్య:- వచ్చిన ఆఫీసర్లు ఏమన్నారు?

సాక్షి:- వారేమీ అనలేదు. మీ గ్రామం, మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి అని వచ్చిన ఆఫీసర్సు చెప్పారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- పిటిషను ఎప్పుడు ఇచ్చావు?

సాక్షి:- 18వ తారీఖున పుల్కల్ పోలీసు స్టేషనులో పిటిషను ఇచ్చాను. 10 మందిమి కలిసి ఇచ్చాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఎవరెవరు సంఘ బహిష్కరణ చేశారో వారి పేర్లు ఇచ్చారా?

సాక్షి:- అవును. ఆ తరువాత 18వ తేది నాడు రాత్రి ఆఫీసర్లు వచ్చారట. 19వ తేది నాడు కూడా వచ్చారట, గ్రామ పంచాయతీలో ఉన్నారట.

శ్రీ పి. రామయ్య:- ఎవరు వచ్చారు?

సాక్షి:- మేము అక్కడ లేము. పోలీసులు వచ్చారట. ఎవరు వచ్చారో మాకు తెలియదు. 18వ తేదిన మేము పిర్యాదు ఇవ్వడానికి పుల్కల్ పోలీసు స్టేషనుకు వెళ్లాము. అక్కడ ఎస్. ఐ. లేరు. హెడ్ కానిస్టేబుల్ ఇక్బాల్‌కు ఫిర్యాదు ఇచ్చాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎం. ఆర్. ఒ. లు ఇద్దరికి అన్ని విషయాలూ చెప్పేసేవా? నువ్వు చెప్పిన విషయాలు ఎం. ఆర్. ఒ., సి. ఐ. వ్రాసుకున్నారా?

సాక్షి:- ఎం. ఆర్. ఒ. వ్రాసుకున్నారు. 19వ తేదిన 10.30, 11 00 గంటలకు మళ్లీ ఎం ఆర్ ఒ., సి. ఐ. లకు రాజ పత్రం ఇచ్చాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- నువ్వు రాజీ పత్రం ఎట్లా ఇచ్చావు?

సాక్షి:- పెద్దల ఒత్తిడి మీద ఇచ్చాను మాకు కేసు అవసరం లేదని చెప్పాను. ఇదేమైనా పిల్ల ఆటలా అట్లా చేయడానికి అని పోలీసులు అన్నారు

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నువ్వు రాజీ పత్రం ఎవరికి ఇచ్చావు?

సాక్షి:- వ్రాసి ఎం. ఆర్. ఒ. గారికి ఇచ్చాను.

శ్రీ పి. రామయ్య:- నీకు ఎవరెవరు చెప్పారు వ్రాయమని?

సాక్షి:- నేను అడిగితే ఎం. ఆర్. ఒ. గారు చెప్పారు. ఎవరెవరికి పంపాలో వారి పేర్లు కూడా చెప్పమని వ్రాసారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- సంఘ బహిష్కరణ చేసినపుడు ఉన్న పెద్దలు అందరూ కూడా అక్కడే ఉన్నారా?

సాక్షి:- ఉన్నారు.

శ్రీ పి. రామయ్య:- పెద్దలకు సంతోషం కలిగిందా?

సాక్షి:- కలిగింది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మిమ్మల్ని సంఘ సంఘబహిష్కరణ విషయం డప్పులతో తెలియపరిచారా?

సాక్షి:- అవును, డ్రమ్ములతో తెలియపరిచారు.

శ్రీ పి. రామయ్య:- 15వ తేది సాయంత్రం నుంచి జరిగిన సంఘటనలు వి. ఎ. ఒ. కి తెలిసి జరిగాయా? ఇక్కడ వి. ఎ. ఒ. ఉన్నాడా?

సాక్షి:- వి. ఎ. ఒ. వెంకటరెడ్డి ఆమూడు రోజులూ ఇక్కడే ఉన్నాడు. జరిగిన సంఘటనలు ఆయనకు తెలుసునో లేదో నాకు తెలియదు.

కార్యదర్శి, సాంఘిక సంక్షేమ శాఖ:- ఇంతకు ముందు ఇదే గ్రామంలో బాణామతి కేసులో ఇళ్లు తగలబడినపుడు ఇదే వి. ఎ. ఒ. ఏమ్నోహాయాడో తెలియదు. జరిగిన సంఘటనను గురించి ఎవరికి తెలియపరచలేదు. ఆ సందర్భంలో అతను సస్పెండు అయ్యాడు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- సంఘబహిష్కరణ గురించి ఆయనకు తెలుసునా లేదా?

సాక్షి:- ఆయనకు తెలుసునో లేదో నాకు తెలియదు.

(కమిటీ అనుమతితో సాక్షి నిష్క్రమించారు)

(శ్రీ వెంకట రెడ్డి, వి.ఎ.ఒ. కార్వోల్ గ్రామం, కమిటీ ముందు హాజర్యైనారు.)

శ్రీ పి రామయ్య:- మీరు ఎం ఆర్.ఒ గారికి జరిగిన సంఘటనలను గురించి ఎప్పుడు చెప్పారు?

శ్రీ వెంకటరెడ్డి(సాక్షి):- ఎం.ఆర్.ఒ.గారికి 17వ తారీఖున చెప్పాము. గ్రామ సేవకుని ద్వారా ఓరల్‌గా చెప్పాము. 16వ తేదీన రాత్రి బహిష్కరణ అని గ్రామస్థులు నిర్ణయించారు

శ్రీ సిపెహెచ్.విఠల్‌రెడ్డి:- మీరు ఊర్లోనే ఉన్నపుడు, మీకు అంతా తెలిసినపుడు మీరు వెంటనే ఎందుకు తెలియపరచలేదు?

సాక్షి:- (సమాధానం లేదు)

శ్రీ ఎ.చంద్రశేఖర్:- మీటింగు జరిగింది కదా నిన్ను పిలిచారా?

సాక్షి:- పిలిచారు కాని నేను పోలేదు.

శ్రీ పి.రామయ్య:- మీరు మీ వ్యవహారాలన్నీ వ్రాతపూర్వకంగానే పంపిస్తారా? లేక ఓరల్‌గా పంపిస్తారా?

సాక్షి:- వ్రాతపూర్వకంగానే పంపిస్తాము.

శ్రీ పి రామయ్య:- మరి ఈ విషయంలో మీరు ఓరల్‌గా ఎందుకు పంపించారు?

సాక్షి:- గ్రామస్థులు ఏమైనా చేస్తారేమోననే భయంతో నేను వ్రాతపూర్వకంగా తెలియజేయలేదు. రెండు గ్రూపుల వల్ల భయం. పంపిస్తే వాళ్ళవల్ల భయం, పంపించకపోతే వీళ్ళవల్ల భయం.

శ్రీ పి.రామయ్య:- 15వ తారీఖు నుండి వరుసగా సంఘటనలు జరుగుతుంటే మీరేం చేస్తున్నారు?

సాక్షి:- ఓరల్‌గా పంపించాను ఎం.ఆర్.ఒ.గారికి

శ్రీ ఎం రాజయ్య.- 19వ తారీఖునాడు 11 00 గం కు కాంప్రమైజ్ జరిగింది అప్పుడు ఎం ఆర్ ఒ కాని సి ఐ కాని, మీ మీద ఒత్తిడి చేశారా?

శ్రీ మన్నె శంకర్.- అధికారులు ఎవరు ఒత్తిడి చేయలేదు

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి:- ఈ ఊళ్లో హత్యలు వంటి దారుణాలు జరుగుతాయి అప్పుడు కూడా మీరు ఓరల్‌గానే చెబుతారా? వ్రైటింగ్‌లో పంపించరా?

సాక్షి:- సమాధానం లేదు

(కమిటి అనుమతితో సాక్షి నిష్క్రమించారు)

(శ్రీ మొగలయ్య, మస్కూరు (గ్రామ సేవక్) కమిటీ అనుమతితో కమిటీ ముందు హాజరైనారు)

శ్రీ పి రామయ్య:- వి ఎ.ఒ. ఏ తేదిన ఎం ఆర్ ఒ కు చెప్పమని నీకు చెప్పారు?

శ్రీ మొగలయ్య (సాక్షి):-తేది నాకు తెలియదు

శ్రీ పి రామయ్య:- పోనీ అది ఏ వారమో చెప్పగలవా?

సాక్షి:- వారం కూడా తెలియదు.

శ్రీ పి రామయ్య.- నువ్వు ఎం.ఆర్.ఒ కు ఏమి చెప్పావు?

సాక్షి:- వాళ్లు ఆట ఆడుకున్నారు, మైకులు కట్టారు, ఏదో గడబిడి అయింది, వీళ్లు గుడికి వెళ్లి టెంకాయ కొట్టారు. మొత్తం వ్యవసాయం పనులకు మరే పనులకు రానివ్వలేదు.

శ్రీ సిహెచ్.విద్యాసాగర రావు:- పంచాయితీల వారు నిర్ణయం చేసినవాడే చెప్పమన్నారా?

సాక్షి:- మరుసటి రోజు చెప్పమన్నారు.

శ్రీ సిహెచ్ విఠల్ రెడ్డి:- గ్రామ సేవకుడిగా నీకు గ్రామంలో ఉన్న విషయాలన్ని తెలుసు కదా ఎందుకు చెప్పలేదు?

సాక్షి:- పెద్దవారు ఏమి చెబితే నేను అదే బెబుతాను

(కమిటి అనుమతితో సాక్షి నిష్క్రమించారు)

(శ్రీ. ఎం. బలిరాం, పుల్కల్ ఎం. ఆర్ ఓ , కమిటి ముందు హాజరైనారు)

శ్రీ పి రామయ్య:- ఊళ్లో సంఘబహిష్కరణ జరిగిన విషయం మీకు తెలియలేదు?

సాక్షి:- 17వ తేది ఉదయం ఇలా గొడవలు జరిగాయి. కార్పోలు గ్రామంలో, నేను వచ్చే అవసరం ఉన్నదా అంటే, రావలసిన అవసరం లేదని తెలిసింది. (శ్రీ బలిరాం సమాధానంతో శ్రీ మొగలయ్య కూడా ఏకీభవించారు) 18వ తేది నాడు అందోల్‌లో వి. ఎ. ఒ. ల మీటింగు వుంది, నేను వెళ్లిపోయాను. గ్రామంలో కొన్ని గొడవలు జరిగాయి, తరువాత ఐకమత్యం అయ్యారు, రావలసిన అవసరం లేదు ఎక్కడిదక్కడ సర్దుబాటు అయిపోయిందని చెప్పారు. 19వ తారీఖున ఎం. ఆర్. ఒ. గారిని తీసుకుని గ్రామానికి వెళ్లాను. 19వ తారీఖున అందోల్ ఎం. ఆర్. ఒ. గారు చెబితే నేను వారు జీపు తీసుకుని గ్రామానికి వెళ్లాము

శ్రీ పి. రామయ్య:- వి. ఎ. ఒ. ల మీటింగుకి వెంకటరెడ్డి గారు వచ్చారు. అక్కడ మీకు వివరాలు తెలియలేదా?

సాక్షి:- లేదు

శ్రీ పి. రామయ్య:- ఇక్కడ జరిగిన సంఘటనలు పత్రికలలో వచ్చిన విషయం కూడా మీ నోటీసుకు రాలేదా?

సాక్షి:- పత్రికలలో 19వ తారీఖున వచ్చింది. ఇంక నాకు 5 నెలల సర్వీసు ఉంది.

(కమిటి అనుమతితో సాక్షి నిష్క్రమించారు)

శ్రీ పి. ఎస్. నాగిశెట్టి:- ఆర్. డి. ఓ. గారి ఆధ్వర్యంలో 18వ తేదీన కంబైండ్ వి. ఎ. ఓ. ల మీటింగు వుంది. రాత్రి 8 గంటలకు ఆర్. డి. ఓ. గారి ఆఫీసు సూపరింటెండెంట్ ఫోను చేసి కార్పోల్‌లో గొడవ జరిగిందని, పుల్కల్‌కు ఫోను దొరకడం లేదని, వెంటనే పోయి రిపోర్టు ఇవ్వమన్నారు. 19న ఆర్. ఓ. ల మీటింగు వుంది. ఎమ్మార్వో (పుల్కల్) నేను కలిసి జీపులో 19వ తేదీ ఉదయం 10 30 గంటలకు కార్పోల్ వచ్చాం అన్ని కులాల వారినీ పలిపించాము. సంఘ బహిష్కరణ గురించి యిక్కడకు వచ్చాకనే తెలిసింది. ఎస్. సి. లను కూడా పలిపించాము. ఇప్పుడు గొడవ లేదని, కాంప్రమైజు అయినామని,

షాపులు, నీళ్ళు యిస్తే మాకు తగువు లేదని, పిల్లకాయలు ఏదో తెలిసీ తెలియక చేశారు, ఇదంతా మందిరం గురించి జరిగింది అని పెద్దవాళ్ళు చెప్పారు. దేవాలయంలోకి పోడానికి ఎవరూ అడ్డు చెప్పలేదని వాళ్ళు చెప్పారు. కొంతమంది కొట్టమంటే కొబ్బరికాయలు కొట్టామని అన్నారు. సి.ఐ.గారు కూడా అక్కడ వున్నారు. ఇష్టం వుంటే పోతాం లేకపోతే లేదన్నారు. మేము కేసు ఉపసంహరించు కుంటున్నామని అన్నారు. శంకర్ కూడా వున్నాడు. ఎస్.ఐ.గారికి ఎమ్మార్వో గారు కాంప్రమైజు లెటర్ యిచ్చారు. ఎస్.ఐ.గారు అడిగితే, మీకు యిష్టం అయితేనే, మీ అంగీకారం వుంటేనే చెప్పండని అంటే యిష్టపూర్వకంగానే రాసి యిస్తున్నామన్నారు కంప్లయింట్ యిచ్చాక కోర్టులోనే గాని విత్‌డ్రా చేసుకోవడం కుదరదని అన్నాను. ఫ్యాక్చుయవల్ డిపోర్టు మాత్రం నేను యిచ్చాను. టెన్షన్ అప్పుడు లేదని చెప్పాను.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- మరి కవరింగు లెటర్ ఎందుకు రాశారు?

శ్రీ పి.ఎస్.నాగిశెట్టి:- కవరింగ్ లెటర్ నేను రాయలేదు. పుల్కల్ ఎమ్మార్వోగారు రాశారు. అసలు కార్వేలు నాకు సంబంధం లేదు. ఆయనకు ఫోను లేకపోవడం వల్ల నాకు చేశారు. సూపరింటెండెంటు గారు ఫోను చేసి పుల్కల్ ఎమ్మార్వో గారితో కలిసి ఎంక్వయిరీ చేసి రిపోర్టు పంపమన్నారు. ఒక రిపోర్టు ఆర్.డి.ఓ గారికి పంపేను.

శ్రీ సి.హెచ్.విద్యాసాగర రావు:- ఆర్.డి.ఓ. గారు ఎప్పుడు వచ్చారు?

శ్రీ పి.ఎస్.నాగిశెట్టి:- ఆర్ డి.ఓ.గారు 20వ తేదీ ఉదయం వచ్చారు. నేను రిపోర్టు కాపీ కలెక్టరు గారికి పంపించాను.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- ముందు ఎవరు వచ్చారు?

శ్రీ సి.ఎస్.నాగిశెట్టి:- ముందు ఆర్.డి.ఓ. గారు వచ్చారు. తర్వాత కలెక్టరు గారు వచ్చారు.

Dist. Collector :- You have not mentioned regarding social boycott in your report sent to the Collector.

శ్రీ పి.ఎస్.నాగిశెట్టి:- సోషల్ బాయ్‌కాట్ గురించి తెలిసిన తర్వాత వచ్చాను.

శ్రీ ఎ.చంద్రశేఖర్:- తిన్నగా హరిజనవాడకు రాకుండా ఎక్కడో పంచాయతీ దగ్గర ఎందుకు కూర్చున్నారు?

గ్రామంలో షెడ్యూల్డు కులాలవారిని సాంఘిక
బహిష్కరణ చేసిన సంఘటన గురించి.

(ఈ ప్రశ్నకు సమాధానం రాలేదు)

శ్రీ అనిల్‌కుమార్:- 18వ తేదీన కలెక్టరు గారు ఫోను చేశారు. నాకు ఫోను దొరకడం లేదు, వైర్‌లెస్ ద్వారా పుల్కాల్ ఎమ్మార్వోకు తెలియజేయమని. ఎస్.సి.లకు యితర కులాలవారికి గొడవేదో జరిగిందని, టెంపుల్‌కు వెడితే అబ్జెక్టు చేశారనే అన్నారు. సోషల్ బాయ్‌కాట్ గురించి యిక్కడకు వచ్చేవరకూ నాకు తెలియదు. ఓపెన్ ఎంక్వయిరీ కండక్టు చేశాను. ఎస్.సి.లకు అన్ని ఫెసిలిటీస్ యిచ్చారని, వత్తిడి చేయలేదని చెప్పారు.

శ్రీ ఎ.చంద్రశేఖర్:- మీరు ముందు వచ్చారా? కలెక్టరుగారు ముందొచ్చారా?

శ్రీ అనిల్‌కుమార్:- కలక్టరుగారే ముందు వచ్చారు. నేను వెళ్లినపుడు సదానంద్ అన్న వ్యక్తి మాత్రమే సాంఘిక బహిష్కరణ గురించి చెప్పాడు. మిగిలినవాళ్లు ఏమీ లేదన్నారు. టెంపుల్‌కు రమ్మని నేను అన్నాను. పదేపదే చెప్పినా వాళ్లు రాలేదు.

శ్రీమతి పోచమ్మ:- నేను ఎం.పి.టి.సి. మెంబర్ని అయినా హరిజన స్త్రీని కాబట్టి ఆమెతో పని ఏమిటని కూతలు కూశారు. ఆరోజు అక్కడ నాటకం ఆడేరు. అక్కడ మైకు కడితే చెట్టుమీద కొంగలు చచ్చిపోతాయని గ్రామ ప్రజలు చెప్పారు. వేరేచోట కట్టమన్నారు. కట్టలేదు. నేను ఎప్పుడూ ఆ గుడికి పోలేదు. పోచమ్మ గుడికే ఎప్పుడూ పోయేవాళ్లం. ఆ గుడికి ఎప్పుడూ వెళ్లలేదు. కాని ఆరోజు వెళ్లారు. టెంకాయలు కొట్టి ప్రదక్షిణాలు చేశారు. గ్రామ ప్రజలు వచ్చారు. పెండలు తీయవద్దు, కలవడానికి రావద్దు. అని బందు చేశారు. సోమవారం, మంగళవారం బోరింగులో నీళ్లు పట్టవద్దని అన్నారు. అందరూ పంచాయతీ ఆఫీసులో కలిశారు. బాధపెట్టారు. మాకు భూమి లేదు. జీతాలు-తీసుకుని, పెండలు తీసి బ్రతుకుతున్నాము. అందరూ కలిసి మంచిగా వున్నారు. భూములు వుంటే, డబ్బులు వుంటే మాకు ఫరవాలేదు.

( ఒక దశలో కార్వోల్ గ్రామ హరిజనులు రాజకీయాల గురించి, ప్రస్తావించబోతుండగా).

చైయిర్ పర్సన్:- మీకు జరిగిన అన్యాయం గురించి ఇక్కడకు అఖిలపక్షం వచ్చింది. కాబట్టి, రాజకీయాలకు, పార్టీలకు తావు లేకుండా జరిగిన విషయాలు గురించి చెప్పండి. దానిని బట్టి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియచేసుకొంటున్నాను.

శ్రీ ఎం.రాజయ్య:- ఈ హరిజనులు నాకు కూడా ఇన్‌ఫోర్మ్ చేయలేదు. నాకు ఎప్పుడు తెలిసిందంటే, నేను, కలెక్టరు ఒక ఫంక్షన్‌కు కార్వో వెళ్తూ ఉంటే తెలిసింది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- ఏ తేదీ?

శ్రీ ఎం. రాజయ్య:- 20వ తేదీన. మళ్లీ 22వ తేదీన వచ్చాను. ఈ సందర్భంగా నేను మనవి చేసేది సంఘ బహిష్కరణకు బాధ్యులైన వారిని తప్పకుండా శిక్షించాలి.

చెయిర్ పర్సన్:- (హరిజన ప్రజలనుద్దేశించి) మీ మీ అభిప్రాయాలను నోట్ చేసుకోవడం జరిగింది. వాటిపైన చర్య తీసుకోవడం జరుగుతుందని కూడా మీకు తెలియచేస్తున్నాను. రాజకీయాలకు సంబంధం లేకుండా, మీరంతా సఖ్యతతో ఉండవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

అనంతరం కమిటీ తిరిగి సంగారెడ్డి పట్టణానికి చేరుకొని, సాయంత్రం 5గం. 45 ని.లకు ఐ.బి.బంగ్లాలో సమావేశమయి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మరియు సబ్ ఇన్‌స్పెక్టర్, పుల్కల్ పోలీసు స్టేషన్ వారిని ఎగ్జామిన్ చేయడం జరిగింది.

కమిటీ ముందు శ్రీ టి. సూర్యం, సర్కిల్ ఇన్‌స్పెక్టరు మరియు శ్రీ ఎం.ఏ.సామి, సబ్-ఇన్‌స్పెక్టరు, పుల్కల్ స్టేషన్ వారు హాజరై, సంఘటన వివరాలను కమిటీకి తెలియచేశారు.

శ్రీ పి.రామయ్య:- మీకు ఎప్పుడు కంప్లయింట్ అందింది?

ఎస్.ఐ.:- 18వ తేదీ సాయంత్రం 5 గంటలకు మన్నె శంకర్ పుల్కల్ పోలీసు స్టేషన్‌లోని ఒక హెడ్ కానిస్టేబుల్‌కి ఇచ్చాడు. అప్పుడు నేను జోగిపేటలో ఉన్నాను. నాకు వైర్‌లెస్ సెట్ ద్వారా కార్ఫోల్ హరిజనులకు నీళ్లు ఇవ్వడం లేదని చెప్పడంతో నేను వెంటనే సా. 6.30 కు మోటార్ సైకిల్ మీద ఆ గ్రామానికి వెళ్లి, అక్కడ ఉన్న హరిజన వాడకు వెళ్లి మన్నె శంకర్ గురించి అడిగితే, ఒక ముసలాయన ఆయన ఇంట్లో లేడని చెప్పారు. అతనిని పిలిపించండి అని చెప్పి, నేను మేయిన్‌రోడ్ చౌరస్తా దగ్గర మోటార్‌సైకిల్‌ను ఆపి, నిలబడి ఉన్నాను. కొంత మంది గ్రామస్తులు అప్పుడు చౌరస్తా దగ్గర కనపడితే అడిగాను, వారికి తెలియదన్నారు. అంతలో ఇద్దరు, ముగ్గురు హరిజనులు కనపడితే, సంఘ బహిష్కరణ జరిగినట్లు వారు ఒప్పుకోన్నారు. వారి పేర్లు చెప్పమంటే చెప్పుతామన్నారు. తరువాత ఒక అరగంట తరువాత చెపుతామన్నారు. ఇంతలో అక్కడికి అటు అగ్రవర్ణాల వారు, ఇటు హరిజనులు దాదాపు 100 మంది వరకు చేరుకొన్నారు. అప్పుడు కరెంట్ కూడ లేదు మేము కాంప్రమైజు చేసుకొన్నాం, పిల్లలు తెలినో తెలియక చేశారు పిల్లలు ఇట్లా చేసినందుకు మేము కాంప్రమైజ్ చేసుకొంటున్నామని చెప్పారు. అప్పటికే రాత్రి 11 గంటలవడంతో నేను తిరిగి పుల్కల్ వచ్చేశాను. 19వ తేదీ మార్నింగ్ నేను సి.ఐ.తో మళ్లీ వెళ్లాను. అప్పటికే అక్కడ ఇద్దరు ఎం.ఆర్.ఓలు ఊరిజనాలు

మాట్లాడుకొంటున్నారు. లోపల పెద్దలు మాట్లాడుతున్నారని నేను బయటకు వచ్చేశాను. అప్పుడు మన్నె శంకర్ కూడా ఉన్నాడు. అప్పుడు 11.30 అయింది. కాంప్రమైజ్ చేసుకొందామని ఎం.ఆర్.ఓ.లు మాకు చెప్పారు. ఇది నాన్-బేయిలబుల్ సెక్షన్, నేను అరెస్టు చేస్తాను అని అన్నాను. కంప్లయింట్‌లో 10 మంది పేరు ఇచ్చారు. కాంప్రమైజ్ చేసినట్లుగా ఎం.ఆర్.ఓ.లు చెప్పారు. నేను మాత్రం కేసు బుక్ చేస్తానని చెప్పాను.

శ్రీ పి.రామయ్య:- అది సీరియస్ కేసు అని తెలిసి మీరు నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదు.

ఎస్.ఐ.:- వారు అప్పుడు లేరు. అంతేకాకుండా అది నైట్ టైమ్.

శ్రీ పి.రామయ్య:- నైట్ అయితే అరెస్టు చేయరా?

ఎస్.ఐ. నైట్‌లో ఎట్లా చేస్తాం?

సర్కిల్ ఇన్‌స్పెక్టర్:- జాయింట్ పిటీషన్‌లో వారు మానిక్‌లాల్ మరియు నాగరత్నంగౌడ్ లేరు.

శ్రీ పి.రామయ్య:- లేరని కాదు, మీరు అసలు ట్రై చేయలేదు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్:- మేము ట్రై చేశాం.

శ్రీ పి.రామయ్య:- పగలు అరెస్టు చేస్తాం గాని, రాత్రి చేయమన్న దాంట్లోనే మీ రెస్పాన్సిబిలిటీ తెలుస్తున్నది. ఈ సంఘటన సీరియస్ అని తెలిసే గ్రామానికి వచ్చినపుడు అరెస్టు చేయాలనే తలంపు ఎందుకు కలుగలేదు.

చైయిర్ పర్సన్:- ఎప్పుడు అరెస్టు చేశారో చెప్పండి.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్:- 22వ తేదీనాడు అరెస్టు చేశాం.

చైయిర్ పర్సన్:- 18వ తేదీనాడు ఎఫ్.ఐ.ఆర్. బుక్ అయితే, 22వ తేదీ వరకు ఎందుకు అరెస్టు చేయలేదు ఈజ్ ఇట్ నాట్ యువర్ రెస్పాన్సిబిలిటీ? 22వ తేదీ వరకు ఏమి చేశారు? కంప్లయింట్ మీకు ఎప్పుడు వచ్చింది?

సర్కిల్ ఇన్‌స్పెక్టరు:- 18వ తేదీన కంప్లయింట్ వచ్చింది. 19వ తేదీన కాంప్రమైజ్ జరిగింది.

చైయిర్ పర్సన్:- ఎక్కడ జరిగింది?

సర్కిల్ ఇన్స్పెక్టర్:- సర్పంచ్ ఇంట్లో జరిగింది. అక్కడ అక్యూజ్డ్ పర్సన్స్ లేరు.

శ్రీ పి.రామయ్య: వి.ఎ.ఓ. మీకు ఏమైనా కంప్లయింట్ ఇచ్చారా?

ఎస్.ఐ.:- వి.ఏ.ఓ. ఏమి ఇవ్వలేదు.

శ్రీ ఎ.చంద్రశేఖర్:- కాంప్రమైజ్ లెటర్‌లో కూడా సర్పంచ్ పేరు ఉందా?

ఎస్.ఐ.:- అసలు కంప్లయింట్‌లో కూడా సర్పంచ్ పేరు లేదు. కంప్లయింట్ బాడీలో ఉంది.

శ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి:- మీలో (ఎస్.ఐ. సి.ఐ.) ముందు ఎవరు ఆ గ్రామానికి వెళ్ళారు?

ఎస్.ఐ:- 18 వ తేదీన ఫస్టు నేను వెళ్ళాను. 19వ తేదీన సి.ఐ.వెళ్ళారు.

సర్కిల్ ఇన్స్పెక్టర్:-కాంప్రమైజ్ జరుగుతున్నప్పుడు మేము బయట ఉన్నాం.

శ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి.- కాంప్రమైజ్ లెటర్‌ను ఎవరకి ఇచ్చారు వాళ్ళు?

ఎస్.ఐ.:- నాకిచ్చారు సార్.

Secretary, S.W.:- When there is no other party, how do you make compromise?

Circle Inspector:- No Sir, there are two parties and they are ready for compromise

Secretary, S.W.:- By not arresting the accused, you facilitated the process of compromise.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- సర్పంచ్ తప్ప అందరినీ అరెస్టు చేశామన్నారు. ఎప్పుడు, ఎక్కడ అరెస్టు చేశారు?

సర్కిల్ ఇన్‌స్పెక్టరు:- డిఫరెంట్ డిఫరెంట్ ప్లేస్‌లో, రామచంద్రపురం, నర్సాపూర్ ప్రాంతాలలో 22న తేది రాత్రి 8 గంటల వరకు అరెస్టు చేశాం.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- కంప్లయింట్‌లో ఉన్న పేర్లు ఎఫ్.ఐ.ఆర్.లోలేవు. పిటిషన్ ప్రకారం కేసు రిజిస్టరు కావాలి కదా. రెండు పేర్లు తీసేసినట్లుగా ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- బాడీలో ఉంది కాబట్టి వారు నిందితులుగా వస్తారోలేదో అనే అనుమానంతో ఉండి పోయినట్లు ఉంది.

S.P:- According to the provisions of the Prevention of Attrocities Act, 1989, we cannot straightaway arreastthe accused. It will take time for arresting. We cannot come to the conclusion at the first instance issuing F.I.R. It all take sometime for investigation.

Sri Ch. Vidyasagar Rao:- Upto 19th afternoon, social boycott has been affected and the harijans were mentally harassed. Certain humiliation has already been done. At the very moment the Person-in-Charge should have been arrested.

Secretary, S.W.:- The Officials, perticularly, the Revenue and the Police should know the provisions of the Act. Unless it is implemented, the intention of the Act itself will be defeated.

శ్రీ ఎ.చంద్రశేఖర్:- మాణిక్‌లాల్ కోసం ఇంకా సెర్చ్ చేస్తున్నారా? ఇప్పుడు ఊరిలోనే ఉన్నా అతను ఊర్లోనే ఉంటే, మీరు మాత్రం ఈజీగా తీసుకొంటున్నారా (పోలీసు అధికారులనుద్దేశించి)

Supdt. of Police:-We have set up a special troop We have also got some information about him.

శ్రీ ఎ.చంద్రశేఖర్:- ఎం.ఆర్.ఓ.లు, పోలీసులు అందరూ కలిసి కాంప్రమైజ్ చేశారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టరు:-పుల్కల్, మేము చేయలేదు సార్.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:-ఎం.ఆర్.ఓ. రిపోర్టులో సంఘ బహిష్కరణ జరిగిన సంగతే వ్రాయలేదు.

(అఖిల పక్షం చర్చలు జరుపుతున్న సందర్భంలోనే ప్రధాన నిందితుడని చెప్పబడుతున్న పర్సన్-ఇన్-ఛార్జ్ అయిన శ్రీ ఎస్. మాణిక్‌లాల్‌ను సంగారెడ్డిలో అరెస్టు చేసినట్లుగా ఒక పోలీసు ఉన్నతాధికారి కమిటీకి తెలియచేశారు)

అనంతరం కమిటీ సభ్యులందరూ, చెయిర్‌పర్సన్ నాయకత్వంలో సమావేశమై, కొన్ని సిఫారసులను, నిర్ణయాలను ప్రతిపాదించిన తరువాత సమావేశం ముగిసింది.

అనంతరం కమిటీ సంగారెడ్డి నుండి తిరిగి హైదరాబాద్‌కు చేరుకొన్నది.

## ముఖ్యమంత్రిగారి వివరణ

మెదక్ జిల్లా, కార్పోల్ గ్రామంలో షెడ్యూల్ కులాల వారిని సాంఘిక బహిష్కరణ చేసిన సంఘటన గుర్తించి.

శ్రీ ఎన్.టి.రామారావు:- అధ్యక్షా, పాత ఆచారాలు, సాంఘిక బహిష్కరణ వంటివన్నీ మరచిపోయి జీవిత మార్గంలో మనం ముందుకు పెడుతున్నాము అని అనుకుంటున్నాము కానీ ఈ రోజున కార్పోల్ గ్రామంలో జరిగిన సంఘటన వల్ల అనుకున్నంతగా సమాజం ముందుకు వెళ్ళకుండా, అభ్యుదయ భావంతో ఉన్న వారు అంతా కూడా సిగ్గుపడే విధంగా జరిగిన సంఘటన అని అనుకుంటున్నాను. గౌరవ సభ్యులు అంతా బాధతో దాన్ని ప్రస్తావించారు. కొందరు జ్యుడిషియల్ ఎంక్వయిరీ వెయ్యమన్నారు. కొందరు ప్రత్యేకించ సి.బి.సి.ఐ.డి అన్నారు. కానీ ఈనాడు చేసింది ఎంతో గౌరవప్రదమైన విధానం. ప్రజలకు బాధ్యత వహిస్తూ, ప్రజలు ఎన్నుకున్న గౌరవ శాసన సభ్యులంగా ఉన్నాము కనుక ఆనాడు, మనమే వెడితే బాగుంటుందని హౌస్ కమిటీ వేస్తే న్యాయం-చెయ్యగలరు అని వేశాము. వెళ్ళిన వారు త్వరితంగా-ఎంత త్వరితంగా సమాజంలో ఏ సంస్కరణకు విఘాతం కలిగిందో ఆ విధానంలో, ఉద్వేగమైన పద్ధతిలో వారు వారి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలియచేస్తూ, ఈ స్టేట్‌మెంట్‌ను తమ అనుమతితో గౌరవ సభకు తెలియచేస్తున్నాను.

మెదక్ జిల్లా గ్రామంలో జరిగిన కొన్ని సంఘటనలపై సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ప్రతిభా భారతి అధ్యక్షతన ఒక అఖిలపక్ష సభాసంఘాన్ని నియమించిన విషయం గౌరవ సభ్యులకు తెలుసు. ఈ అఖిలపక్ష సభా సంఘం 25-4-1995న కార్పోల్ గ్రామాన్ని సందర్శించి తన నివేదికను అందజేసింది. ఈ నివేదికలో సిఫారుసు చేసిన అంశాలను యధాతధంగా ప్రభుత్వం ఆమోదించడానికి నిర్ణయించడమయినది. ఈ క్రింది ప్రభుత్వాధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించలేదని సభాసంఘం తన నివేదికలో పేర్కొన్నది.

1· శ్రీ యం· బలిరామ్, మండల రెవెన్యూ అధికారి, పుల్కల్·
2· శ్రీ పి· యస్· నాగిశెట్టి, మండల రెవెన్యూ అధికారి, అందోల్·
3· శ్రీ టి· సూర్యం, పోలీస్ ఇన్స్‌పెక్టర్, పుల్కల్·
4· శ్రీ యం· ఎ· సమి, పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్, పుల్కల్·

పై నల్గురు అధికారులను తక్షణమె సస్పెండ్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది·

కార్పోల్ గ్రామాధికారి శ్రీ వెంకటరెడ్డి గారిని జిల్లా స్థాయిలో ఇదివరకే సస్పెండ్ చేయడం జరిగింది· అంతేగాక సభాసంఘం సిఫారసుల మేరకు అత్యాచారాల నివారణ చట్టం (Prevention of attrocities Act) క్రింద గ్రామాధికారిపై తగు చర్య తీసుకొనడం జరుగుతుంది·

అట్టడుగు వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి మా ప్రభుత్వం సదా కృషి చేస్తుంది· ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది·

Mr. Speaker:- The Committee recommendations are accepted.

Sri P. Janardhana Reddy:- One clarification, Sir.

Mr. Speaker:- No clarifications. After consultations with the Floor Leaders...

Sri P. Janardhana Reddy:- One clarification, Sir.

Mr. Speaker:- No. The Government will take all the necessary action. Janardhana Reddy garu, after consultations with the Floor Leaders I have decided to takeup the following demands. I want to inform for the convenience of the Members.

Demands of Administration of Justice, Treasury, Accounts and other Fiscal Services, Police Administration, Jails Administration, Stationery and Printing Department, Fire Services, Pensions, Loans to Government Sevants and other Miscellaneous Loans will be takeup today and tomorrow.

12.30 ఉ. Labour and Employment, Village and Small Industries, Industries, Mines and Minerals, General Education, Sports, Art and Culture and Technical Education will be taken up on 2nd May, 1995.

On 3rd May, 1995 Transport Department, Public Works, Minor Port Development, Roads and Bridges, Medical and Health Service will be taken up.

On 4th May, 1995 demands of State Legislative, Governor and Council of Ministers, Elections, Secretariat and other Miscellaneous Administrative Services, Information and Publicity, Tourism will be taken up.

Now, Calling Attention. Minister for Tribal Welfare.

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయము: 1990-94 సంవత్సరాలలో గిరిజన సహకార సంఘంలో జరిగిన నిధుల దుర్వినియోగమును గూర్చి.

గిరిజన సంక్షేమ శాఖమంత్రి (శ్రీ డి నగేష్):- గిరిజనుల సాంఘిక, ఆర్థిక అభ్యున్నతిని సాధించడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1956లో గిరిజన సహకార సంస్థ లిమిటెడును నెలకొల్పింది. ఈ సంస్థ ఈ దిగువ కార్యకలాపాల్లో నిమగ్నమయింది:-

(ఎ) గిరిజనులనుండి కలపకానట్టి అటవీ ఉత్పత్తులను, వ్యవసాయ ఉత్పత్తులను సేకరించి, ఈ ఉత్పత్తుల క్రింద వారికి సహేతుకమయిన ధరలను చెల్లించడానికి వీలుగా సదరు ఉత్పత్తులను మార్కెటుకు తరలించి, విక్రయించడం.

(బి) గిరిజనులకు వారి ఇళ్ళవద్దనే సరసమయిన, సహేతుకమయిన ధరలకు ప్రజాపంపిణీ విధానం ద్వారా దినసరి అవసరాలను, నిత్యావసర వస్తువులను కూడా సరఫరా చేయడు;

(సి) ఋతుపరమయిన వ్యవసాయ కార్యకలాపాల కోసం గిరిజనులకు పరపతి సౌకర్యాలను, మధ్యకాలిక, దీర్ఘకాలిక పెట్టుబడులను, వినియోగ ఋణాల సౌకర్యాలను "స్వయం సహాయ" గ్రూపులకు గ్రూపు పరపతి సౌకర్యాలను ఏర్పాటు చేయడం.

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయం: 1990-94 సంవత్సరాలలో గిరిజన సహకార సంఘంలో జరిగిన నిధుల దుర్వినియోగమును గూర్చి.



2. ప్రాంతీయ కార్యాలయాలు.. 12 డివిజనులు, కార్యాలయాలు-45 గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగు సంఘాలు, 817 దినసరి అవసరాల డిపోల నెట్‌వర్క్ ద్వారా ఈ గిరిజన సహకార సంస్థ రాష్ట్రంలోని 9 సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజెన్సీలతో కలిసి పనిచేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 38 అంశాలకు సంబంధించి చిన్నతరహా అటవీ ఉత్పత్తులపై గుత్తాధిపత్య సేకరణ హక్కులను గిరిజన సహకార సంస్థకు నిహిత పరచింది.

1990-94 కాలంలో క్షేత్ర సిబ్బంది. కొంతమంది కమీషను ఏజెంట్లు కూడ రూ.123.46 లక్షల మేరకు దుర్వినియోగం చేసిన కొన్ని కేసులను కనుగొనడం జరిగింది. వివరాలు క్రింది విధంగా వున్నాయి:-

(రూ. లక్షలలో).

| | కేసుల సంఖ్య | కనుగొన్న మొత్తం | రాబట్టిన మొత్తం | విలువ |
|---|---|---|---|---|
| ఎ) నియమిత ఉద్యోగులు | 234 | 113.61 | 38.75 | 74.86 |
| బి) కమీషన్ ఏజంటు | 72 | 9.85 | 0.74 | 9.11 |
| మొత్తం: | 306 | 123.46 | 39.49 | 83.97 |

అన్నికేసులలోను, గిరిజన సహకార సంస్థ శాఖీయ చర్యను తీసుకొనింది. 24 మందిని తొలగించడం గాని బర్తరఫ్ చేయడంగాని జరిగింది. నియమిత ఉద్యోగులకు సంబంధించిన 234 కేసులకు గాను 135 మంది నుండి పైకాన్ని పూర్తిగా రాబట్టడమయింది. 89 కేసులలో మధ్యవర్తి పరిష్కార నిర్దేశాలను దాఖలు చేయడం జరిగింది. ఇతర కేసులలో కూడా మధ్యవర్తి పరిష్కార నిర్దేశాలను దాఖలు చేయడానికి చర్యతీసుకోవడమవుతున్నది.

గిరిజన సహకార సంస్థ 24 కేసులకు సంబంధించి పోలీసు ఫిర్యాదులను కూడ దాఖలు చేసింది. ఈ సంస్థ మేనేజింగు డైరెక్టరు పోలీసు శాఖతో సంప్రదింపులు జరుపుతున్నారు. అన్ని కేసులలోను క్రిమినలు ఫిర్యాదులను దాఖలు చేసి, నిందితులను బుక్ చేసేటట్లు చూడవలసిందిగా డివిజనలు మేనేజర్లను, మేనేజర్లను ప్రత్యేకంగా అదేశించడమయింది. భారీ దుర్వినియోగాన్ని, తీవ్ర అవకతవకలను కనుగొన్నపుడు, 1964, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద చర్య తీసుకోవడమవుతున్నది.

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయం: 1990-94 సంవత్సరాలలో గిరిజన సహకార సంఘంలో జరిగిన నిధుల దుర్వినియోగమును గూర్చి·

1990 జనవరి నుండి 1995 జనవరి వరకు రూ·25·50 కోట్ల మేరకు గిరిజన సహకార సంస్థ లిమిటెడుకు చెందిన ప్కెకం వివిధ మార్గాలలో దుర్వినియోగమయిందని, పేర్కొంటూ శాసన సభ్యులు కె·చిట్టి నాయుడు, 9 మంది ఇతర శాసన సభ్యులు సంతకం చేసినట్టి ఒక విన్నపం కూడ అందిన విషయాన్ని ఈ సందర్భంగా పేర్కొనడమయింది· ఈ విన్నపం విషయాల గురించి క్షుణ్ణంగా విచారణ జరిపించడమవుతుంది·

శ్రీ కె· చిట్టినాయుడు:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పిన దానిలో మసిపూసి మారేడు కాయ చేసినట్లుగా ఉంది· గిరిజన సహకార సంస్థ గిరిజనులు పండించిన ఫలసాయాన్ని పర్చేజ్ చేసి వారిని బాగు చేయడానికి స్థాపించిన సంస్థ· అలాంటి సంస్థ సుమారు రు·25·50 కోట్లు కాదు ఇంకా ఎక్కువే దుర్వినియోగం చేసింది 1990-94 వరకు·

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్ అడగండి· డిస్కషన్ కాదు·

శ్రీ కె· చిట్టినాయుడు:- సుమారు రు·25 కోట్లకు సంబంధించిన విషయం చిన్నది కాదు·

మిస్టర్ స్పీకర్:- కాల్ అటెన్షన్ అంటే మినిస్టర్ గారి స్టేట్‌మెంట్ అయ్యాక క్లారిఫికేషన్ అడుగుతారు· లేకపోతే ఏదయినా డిమాండ్ ఉంటే చెప్పండి· 304 లో డిస్కషన్ ఉంటుంది·

శ్రీ కె·చిట్టినాయుడు:- ఈ గిరిజన సహకార సంస్థలో ఈ కుంభకోణాలు బయటకు రావాలంటే హౌసు కమిటీ వేయాలి· చిన్న విషయం కాదు· గిరిజనులకు కేటాయించిన నిధులలో సుమారు రు·25 కోట్లు నష్టం వచ్చింది· దీని మీద తప్పకుండా హౌసు కమిటీ వేసి దానిని సమగ్ర విచారణ జరపాలి· బాధ్యులైన వారిని సస్పెండు చేయాలి·

శ్రీ ఎన్·జయరాజు:- అధ్యక్షా, గిరిజన సహకార సంస్థ అన్నది కేవలం సేవ సంస్థ· ఇది వ్యాపార సంస్థ మాత్రం కాదు· దురదృష్టవశాత్తు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి విజయకుమార్ దీనిని పూర్తిగా వ్యాపార సంస్థగా మార్చారు· రు· 25 కోట్లు నష్టం

శ్రీ జి.నగేష్:- అధ్యక్షా, సభ్యులు రు.25 కోట్ల 50 లక్షల దుర్వినియోగం జరిగిందనే ఆరోపణ చేస్తున్నారు. హౌస్ కమిటీ వేయనవసరం లేదేమో అనిపిస్తూ వుంది

శ్రీ యం.బి.చౌహాన్:- మా ఖర్మ, ఏమి చేస్తాము

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- స్పీకర్ సర్.

శ్రీ జి.నగేష్:- డిపార్ట్‌మెంట్ తరపున ఒక అధికారిని విచారణకు నియమిస్తాము

(నో.నో.హౌస్ కమిటీ వేయవలసిందే అని అనసాగారు)

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారు స్పష్టంగా రికార్డులోకి పోయారు. రు.25 కోట్ల కుంభకోణం జరిగినట్లు అనుమానంగా వుందని అన్నారు. హి ఈజ్ వెరీ క్లియర్. ఇది గిరిజనులకు సంబంధించిన సమస్య కనుక హౌస్ కమిటీ వేయండి. ఎన్నో అంశాల మీద హౌస్ కమిటీలను వేస్తూనే వున్నాము. మంత్రిగారిని హౌస్ కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారిని చెప్పనీయండి.

శ్రీ జి.నగేష్:- అధ్యక్షా, సభ్యులు వారివద్ద వివరాలు వున్నాయని చెబుతున్నారు నేను డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ వెయవలసిందిగా చెబుతానని చెప్పడం జరిగింది

(అవసరం లేదు, న్యాయం జరగదు అని అనసాగారు)

అధ్యక్షా, ఎసిబి ఎంక్వయిరీ చేయించడానికి మేము సిద్ధంగా వున్నామని తెలియజేస్తున్నాము.

(నో.నో అని అనసాగారు)

మిస్టర్ స్పీకర్:- వారు హౌస్ కమిటీకి అంగీకరించారు. అందరూ తమ తమ సీట్లలో కూర్చోండి.

శ్రీ జి.నగేష్:- అధ్యక్షా, చాలామంది సభ్యులు హౌస్ కమిటీ గురించి అడగడం జరిగింది. 1990 నుండి 1994 వరకు అవకతవకలు జరిగినట్లుగా సభ్యులు చెబుతున్నారు. మా ప్రభుత్వం వెనుకాడే ప్రసక్తి లేదు. కాబట్టి సభ్యులందరి కోరిక మేరకు సభాసంఘం ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

Mr.Speaker:- The paper intended to be laid on the Table of the House is deemed to have been laid on the Table of the House.

## సభాసమక్షంలో ఉంచిన పత్రము

9th Annual Report of the A.P. State Housing Corpn., for 87-88

"A Copy of the 9th Annual Report of the A.P. State Housing Corporation for the year 1987-88, as required under Section 619-A (3) of the Companies Act, 1956."

## ప్రభుత్వ బిల్లు: 1995, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) బిల్లు ప్రవేశపెట్టబడినది)

The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 1995.

Sri Simhadri Satyanarayana:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 1995."

Mr. Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 1995."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

1995-96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XIX -సాంకేతిక విద్య
అభ్యర్థన నెం. XVIII-సాధారణ విద్య, క్రీడలు కళ మరియు సంస్కృతి

(ప్రతిపాదించబడినవి)

Sri Devineni Rajasekhar:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.79,44,63,000/- under Demand No.XIX-technical Education."

Sri Ch. Ikkala Ramachandra Rao:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1887,93,15,000/- under Demand No.XVIII-General Education, Sports, Art and Culture.

Mr. Speaker:- Demands moved. Cut-motions moved.

DEMAND NO.XVIII - GENERAL EDUCATION, SPORTS, ART & CULTURE Rs. 1887,93,15,000/-

Sri P. Nageswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1887,93,15,000/- for Genl. Education, Sportsm Art & Culture by Rs. 100/-

మెదక్ జిల్లా పాతికూర్ మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ నిర్మాణమునకు 1994-95వ సంవత్సరములో నిధులు విడుదల చేయనందుకుగాను భవనముల నిర్మాణము ఆగే పరిస్థితులు ఏర్పడినందుకు నిరసనగా.

Sri B. Venkateswara Rao:-Sir, I beg to move:

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sportsm Art & Culture by Rs. 100/-

ఆదిలాబాద్ జిల్లా, బెల్లంపల్లి నివాసి శ్రీ పసుపులేటి శ్రీనివాసరావు సి. యస్. ఐ. ఉన్నతపాఠశాలలో ఎయిడెడ్ పోస్టుకు ఛైర్మన్ మెదక్ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ మరియు విద్యాధికారుల

సమక్షంలో ఇంటర్వ్యూవ్, సలక్ట్ అయి ఆర్.సి. నెం.281/NIS /87-88 (1) (2) (3) 11-3-88 ప్రకారం జాయిన్ అయిన వారి స్థానంలో, డి.ఇ.ఓ. ఆదిలాబాద్ వారి నం. 807/బి2/88, ది. 6-6-88 లెటర్ ప్రకారం జి.డి. సుందరంగారిని పోస్టింగ్ చేసినందుకు నిరసనగా.

Sri D. Rajagopla:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

రాష్ట్రంలో టీచరు పోస్టులు (25 వేలు పై బడి) నిమిత్తము ఇంటర్వ్యూలు జరిపి 3 నెలలు అయినప్పటికీ యింతవరకు నింపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

రాష్ట్రంలోని పాఠశాలలో క్రాఫ్ట్ టీచరు, హిందీ, తెలుగు పండిట్ పోస్టులు నింపమని అనేకసార్లు కోరినను యింతవరకు నింపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sportsm Art & Culture by Rs. 100/-

ప.గో.జిల్లా ఆచంట మండలం వల్లూరు గ్రామము, వల్లూరు తోటలో ప్రాథమిక పాఠశాల బిల్డింగ్ లేనందున భవనము మంజూరు చేయమని అనేకసార్లు కోరినను యింతవరకు మంజూరుచేయనందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

పాఠశాలల్లోవున్న ఖాళీలను భర్తీ చేయకుండా విద్యార్థి, అధ్యాపక నిష్పత్తి ప్రకారం అధ్యాపకులను నిర్వహించకుండా మారుమూల పల్లెల్లో పాఠశాలలు ఏర్పాటు చేయకుండా వున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

వృత్తి ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలివ్వకుండా, వారిని, పూర్వకాలపు అధ్యాపకులుగా గుర్తించ కుండా వున్నవారికి నిరసనగా.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ మండలంలో జూనియర్ కాలేజిలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టు, మరియు లైబ్రరియన్ పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ జూనియర్ కాలేజి విద్యార్థులకు మినీ స్టేడియం ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/- .

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్‌లో, జూనియర్ కాలేజి మరియు ఉన్నత పాఠశాల షిఫ్టింగ్ పద్ధతిపై సంవత్సరాల తరబడి నడుచుచున్నందున విద్యార్థులు, విద్యార్థినులు తీవ్ర నష్టాలకు గురి అవుచున్నందుకు నిరసనగా.

Sri To reduce the allotment of Rs.1887,93,15,000/- for General Education, Sports, Art & Culture by 100/-

నల్లగొండ నియోజకవర్గంలో అవసరమైన ప్రాథమిక విద్యా, ఉన్నత విద్యా విభాగములలో అవసరమైన టీచర్లను నియమించనందున, అవసరమైన భాషాపండితులను కూడా నియమించనందుకు నిరసనగా, (కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనములు నిర్మించనందుకు నిరసనగా.

Sri G. Venkata Reddy:- Sir, I beg to move:

. To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

For not filling up the Posts about 22000 in the State where in the interviews were already conducted in the month of October 1994.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

For not provinding in the budget any amount relating to Free Education to Girls upto graduation level.

Sri B. Bal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

హైదరాబాద్‌లోని కారవాన్ నియోజకవర్గంలో జియాగూడ మరాఠీ (ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనమును యింతవరకు నిర్మించనందులకు నిరసన తెల్పుచున్నాను.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

హైదరాబాదులోని కారవాన్ నియోజకవర్గంలోని టోళిచౌక్‌లోని ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ స్కూలును క్రొత్త భవనము కొరకు స్థలం కేటాయించినప్పటికి పాఠశాల భవనమును యింతవరకు నిర్మించనందులకు నిరసన తెల్పుచున్నాను.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

హైదరాబాద్‌లోని కారవాన్‌లోని ప్రభుత్వ హైస్కూలుకుగాను భవనము యింతవరకు నిర్మించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

హైదరాబాదులోని కారవాన్ నియోజకర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల జాంసింగ్ దేవాలయం భవనము యింతవరకు నిర్మించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

రాష్ట్రంలో పాఠశాలలలో ఖాళీగాయున్న ఉపాధ్యాయుల పోస్టులను యింతవరకు నియమించనందులకు నిరసన తెలుపుచున్నాము.

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

విజయవాడ నగరంలో ప్రభుత్వ సంగీత కళాశాల భవనము నిర్మాణానికి నిధులు కేటాయింపు లేనందున, సాంస్కృతిక కేంద్ర నిర్మాణానికి లేనందున నిరసనగా

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

విజయవాడ నగరంలో భవానీపురం, ఏరియా, పటమట ఏరియాలలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు, క్రీడా సౌకర్యాల మెరుగుదలకు కేటాయింపులు లేనందున నిరసనగా.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

విజయవాడ కార్పొరేషన్‌లో నూతనంగా ప్రభుత్వం మహిళాకళాశాలను ఏర్పాటు చేయలేనందులకు నిరసనగా.

Sri N. Narsimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

నల్లగొండ పట్టణంలో అవుట్‌డోర్ స్టేడియం నిర్మాణమునకు శంకుస్థాపన చేసి ఆరు సంవత్సరాలు దాటినా నేటికి పనులు ప్రారంభించనందుకు నిరసనగా.

Sri V. Satyanarayana:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

వేలకొలది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇంటర్వ్యూలు అయ్యాయి. ఐనా పోస్టులు ఎప్పాయింట్‌మెంట్ చేయని కారణంగా

To reduce the allotment of Rs.1887,

Sri M.A. Gafoor:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

డి.ఎస్.సి.ద్వారా ఎన్నిక అయిన ఉపాధ్యాయుల నియామకంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

కర్నూలు పట్టణంలో ఉర్దూ భవనం నిర్మాణంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యానికి నిరసనగా.

Sri D. China Mallaiah:-Sir, I beg to move:

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General. Education, Sports, Art & Culture by Rs. 100/-

అనేక పల్లె గ్రామాలలో పాఠశాలలు మంజూరి చేయబడనందుకు, వేలాదిమంది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ వున్నందున విద్యలో ప్రయివేటు విధానం పెరిగి పోతున్నందులకు నిరసనగా.

Sri K. Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.1887,93,15,000/- for General Education, Sports, Art & Culture by Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో సాంక్షన్ైన పాఠశాల భవనాలు యింతవరకు కట్టకుండా పెండింగులో పెట్టినారు. ఇంకాకొన్ని గ్రామాల్లో పాఠశాల భవనాలు శాంక్షన్‌చేయమని ప్రజలు అనేకసార్లు కోరినా మంజూరి చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XIX - TECHNICAL EDUCATION - Rs. 79,44,63,000/-

Sri N. Narsimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 79,44,63,000/- for Technical Education by Rs. 100/-

నల్లగొండలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అవసరమైన ఖాళీగాయున్న లెక్చరర్స్‌ను నియమించనందున, అక్రమంగా నల్లగొండ ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్‌ను ట్రాన్స్‌ఫర్ చేసినందుకు నిరసనగా.

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 79,44,63,000/- for Technical Education by Rs. 100/-

విజయవాడ నగరంలోని పాతబస్తీలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి కేటాయింపులు లేనందున.

Mr. Speaker:- Cut-motions moved.

1995-96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయవ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన:

అభ్యర్థన నెం: X - ట్రెజరీ లెక్కలు మరియు ఆర్థిక సర్వీసులు
అభ్యర్థన నెం. XVII - పింఛనులు
అభ్యర్థన నెం. L - ప్రభుత్వోద్యోగులకు ఋణములు మరియు ఇతర వివిధ ఋణములు
అభ్యర్థన నెం. XII - పోలీసు పరిపాలన
అభ్యర్థన నెం. XIII - జైళ్ల నిర్వహణ
అభ్యర్థన నెం. XVI - అగ్నిమాపక సేవలు
అభ్యర్థన నెం. III - న్యాయపరిపాలన
అభ్యర్థన నెం. XIV - స్టేషనరీ, ముద్రణా శాఖ

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఎడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్, ట్రెజరీ ఎకౌంట్స్ అండ్ అదర్ ఫిస్కల్ సర్వీసెస్, పోలీస్ ఎడ్మినిస్ట్రేషన్, స్టేషనరీ అండ్ ప్రింటింగ్, ఫైర్ సర్వీసెస్, పెన్షన్స్ అండ్ లోన్స్ టు గవర్నమెంట్ సర్వెంట్స్ అదర్ మిసిలేనియస్ లోన్స్, ఈ

పద్దులపై మాట్లాడే అవకాశం తాము కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా. ముఖ్యంగా ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి పూర్తిగా దిగజారిపోయిన విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. నేను మనవి చేసేది ఏమంటే గత డిసెంబర్ ఒకటి మరియు 5 వ తేదీలో శాసనసభ ఎన్నికలు జరిగాయి. శాసనసభ ఎన్నికలు జరిగినప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుంది. ఎలక్షన్స్ న్యాయంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన తమకు తెలుసు.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ పి. జనార్ధనరెడ్డిగారి మైక్ పని చేయలేదు. వారు తమ వెనుక వరుసలోని సీట్ దగ్గర నిలబడి మాట్లాడసాగారు.

శాసనసభ ఎన్నికలలో రక్తపాతం జరగకుండా బాగా జరిపిన సంగతి తమకు తెలుసు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు మాసాల కాలంలోనే రోటూ ఉదయం పేపర్ తెరవగానే హత్యలు, మానభంగాలు, హరిజనులపైన అట్రాసిటీస్, ఇవన్నీ కనబడుతూ వుంటాయి. అధ్యక్షా, ఈ సంతులన్నీ తమకు తెలియనివి కాదు. ఇంతకుముందే ముఖ్యమంత్రిగారు సభలో స్టేట్‌మెంట్ యిచ్చి వెళ్లడం జరిగింది. మెదక్ జిల్లాలోని 'కార్వాల్' గ్రామంలో హరిజనులపై దౌర్జన్యం జరిగింది. వారు దేవాలయానికి పోయినందుకు సంఘ బహిష్కరణ చేయడం జరిగింది. భక్త ప్రహ్లాదుని. కథ చెప్పడం కోసం మైక్స్ పెడితే మైక్స్ విరచడం జరిగింది.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I do not want to interrupt Sri Janardhana Reddy. What is surprising me is why Mr. P. Janardhana Reddy has gone to the second bench. * * * *

Sri P. Janardhana Reddy:- That is your problem. The mike is not working.

Sri P. Ashok Gajapathi Raju:- Because I was surprised I intervened. డౌట్ వచ్చి అడిగాను. దయచేసి క్షమించండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మైక్ ప్రాబ్లం ఎలా వుందంటే even Janardhana Reddy also has to go to Treasury Benches and speak.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ముందుగా ముఖ్యమంత్రి, మంత్రుల మైక్స్ సంగతే చూస్తున్నారు. మిగతా సభ్యుల మైక్స్ గురించి ఆలోచించడం లేదు. వారు నేను

***Expunged as order by the Chair.

థర్డ్ లీడర్ అని అనుకుంటున్నారు వారు (అధికార పార్టీ సభ్యులు) తమ లీడర్ ఎప్పుడు ఛేంజ్ అవుతారో అని చూస్తున్నారు. క్రొత్త ముఖ్యమంత్రి ఎప్పుడు వస్తారో అని. టెక్కలి సీటుకు ఎవరు కాంటెస్ట్ చేసి ఎవరు అధికారంలోకి వస్తారో అని, ఎవరిని పోటీకి పెట్టాలో అని, *** డెప్యూటీ సి.యంగా చేయాలని, ఆలోచనలు చాలా వున్నాయి.

12-50 మ. Sri P.Ashok Gajapathi Raju:- The names of non-members should not be taken. It may be expunged from the record, Sir.

(ఇంటరప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- అవసరం లేదు జనార్ధనరెడ్డిగారు. రికార్డు లోకి పోదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అశోకగజపతిరాజు గారు చెప్పింది రికార్డులోకి పోతుంది. అది తీసివేయారా మీరు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సభలో లేని వారిని గురించి మాట్లాడకూడదు....

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అశోకగజపతిగారు ** చెప్పింది విత్‌డ్రా చేసుకోమనండి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- క్షమించండి అని చెప్పారు అశోకగజపతిగారు.

శ్రీ పి.అశోకగజపతి:- వారి సెంటిమెంట్స్‌కు హర్టుచేస్తే-ఐవిల్ విత్‌డ్రాయిట్...

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఇవాళ ఎన్నో సంఘటనలు హరిజనులపై జరుగుతున్నాయి ఎలక్షన్స్‌లో లా అండ్ ఆర్డర్ మా గవర్నమెంటు మెయిన్‌టెయిన్ చేసింది. ప్రత్యేకంగా అప్పుడున్న గవర్నమెంటును, మా గవర్నమెంటును పొగుడుతున్నానని కాదు. పోలీసు పరిపాలన వివరణలోనే వారు వ్రాయడం జరిగింది. మండల్ ఎలక్షన్స్, మునిసిపాలిటీల ఎలక్షన్స్ జరిగాయి. ఆ ఎలక్షన్స్‌లో ఏవిధంగా ప్రత్యేకంగా కాంగ్రెసు కార్యకర్తలపై దౌర్జన్యాలు, హత్యలు, దోపిడీలు, బాంబు బ్లాస్టింగు యివన్నీ ఎన్నో జరిగినా ఇందులో వారే చెప్పడం జరిగింది. ఒకసారి చదివి వినిపిస్తాను. సరె, శాసనసభ ఎన్నికల సందర్భంలో 1994 డిసెంబరు, 1-5 తేదీలలో చట్టాన్ని అమలు చేసే అధికారులు బాగా ఆలోచించి తీసుకున్న చర్యల వల్ల, శ్రద్ధతో, నిగ్రహంతో విధులు నిర్వహించడం వల్ల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని చెప్పడం జరిగింది. వారే చెప్పారు. 1995 మార్చి 6-10-12 తేదీలలో రెండు దఫాలుగా జరిగిన ఎన్నికలలో కొన్ని సంఘటనలు ఎక్కువగానే జరిగాయి.

***Expunged as order by the Chair.

గత శాసనసభ ఎన్నికలతో పోల్చి చూసినట్లయితే, మండల ఎలక్షన్స్‌లో ఎక్కువగా జరిగాయి. వారి వివరణలోనే వుందని మనవిచేస్తున్నాను ఇప్పుడు హోంమినిస్టరు గారున్నారు వారి దగ్గర లా అండ్ ఆర్డర్ లేదు. ముఖ్యమంత్రిగారి దగ్గర వున్నది. ఈ లా అండ్ ఆర్డర్‌లో ముఖ్యంగా, రాయలసీమలో వున్న పరిస్థితి మీకు తెలియనిది కాదు. రాయలసీమ ఒకప్పుడు రత్నాల సీమగా వుండేది. గతంలో ఎవరు అయితే బాంబులు తయారు చేయడానికి మెటీరియల్ సప్లయి చేస్తున్నారో వారిని పట్టు కోవడం జరిగింది. అప్పుడు ఒక ఎం.ఎల్.ఏకు-రూలింగు పార్టీ వారికి సప్లయి చేయడం జరిగిందని చెప్పారు. రాయలసీమ పరిస్థితి చూస్తే అక్కడ అసలు లా అండ్ ఆర్డర్ వున్నదా లేదా? ప్రజా పరిపాలన వున్నదా లేదా అనిపిస్తున్నది. ప్రాణాలు, ఆస్థినష్టం అయినా, హత్యలు జరిగినా, కంప్లయింటు చేయడానికి కూడా ధైర్యం చాలడం లేదు. ఇప్పుడు రాయలసీమలో ముఠా తగాదాలున్నాయి. అది మనకందరికి తెలిసిన విషయమే. ఇంతకు ముందుకూడా ముఠా తగాదాలు, బాంబులు వేసుకోవడం, కొట్టు కోవడం జరుగుతూ వుండెంది. కాని, యీ మధ్య కొత్తగా మందుపాతరలను ఇంట్రొడ్యూస్ చేయడం జరిగింది. అది కూడా రిమోట్ కంట్రోలు అనే పద్ధతి ఏవిధంగా వచ్చింది? ఎట్లా వచ్చింది? మీరు ఏమైనా ఇన్‌వెస్టిగేట్ చేశారు? దాని వెనుక ఎవరు వున్నారు? అసలు కనుగొన్నారా? మేము ఖచ్చితంగా చెప్పడం జరిగింది. దీని వెనకాల డిస్ట్రిక్టు మినిస్టరుగారికి సంబంధించిన వ్యక్తులు ఉన్నారని మీ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- జనార్ధనరెడ్డి గారు సీనియర్ గౌరవసభ్యులు. గతంలో మంత్రిగారి మీద యిలాంటి ఆరోపణ చేయడం జరిగింది. ఆ సందర్భంలో వివరణ యివ్వడం, ఖండించడం జరిగింది. వారు పోలీసు మీద, లా అండ్ ఆర్డర్ మీద మాట్లాడే హక్కు ఉన్నది. గౌరవసభ్యులకు మంత్రుల మీద మాట్లాడటం మంచిది కాదు. గతంలో వారు క్లారిఫై చేయడం జరిగింది. నాకు సంబంధం లేదని ఆన్సర్ చేసేటప్పుడు కూడా చెప్పారు. మంత్రిగారి పేరు తీసుకోకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- నిన్న పేపర్లో 'ఉదయం' లో వచ్చింది. ఒక డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ ఆఫీసర్ గురించి వచ్చింది. జరిగిన సంగతి చెపుతున్నాను. ఇంతకు ముందు కూడా చెప్పాను.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ.మాధవరెడ్డి:- కాంగ్రెసుపార్టీ వారికి శాంతి భద్రతలు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. 5 సంవత్సరాలలో ఎన్ని దహన కాండలు, హత్యలు చేశారో చెప్పండి? మీ కాంగ్రెసు పార్టీకి శాంతిభద్రతల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- బుక్‌లోనే వుంది. చదివి వినిపిస్తాను. వినండి చెవులు విప్పుకుని.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రాజీవ్‌గాంధిగారి హత్య సందర్భంలో ఎన్ని దహన కాండలు చేశారు-శివారెడ్డిని పొట్టన పెట్టుకున్నారు. దహనకాండ చేసింది మీరు మేము కాదు ఒకటి గుర్తించుకోండి - ప్రజలు బుద్ధి చెప్పారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- మూడు నెలల్లోనే మీకు బుద్ధి చెప్పారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మీరు గుణపాఠం యిప్పటికైనా నేర్చుకోండి మీకు మాట్లాడే నైతిక హక్కులేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మూడు మాసాల్లోనే బుద్ధి చెప్పారు. 'గుమ్మడికాయ దొంగ అంటె భుజాలు తడుముకుంటున్నావు ఎందుకు? భువనగిరి మునిసిపాలిటీలో పోయింది మాధవరెడ్డి గారూ, కూర్చోండి. భువనగిరి మునిసిపాలిటిలో ఎవరు గెలిచారో చెప్పండి?

(ఇంటరప్షన్)

నేను చెప్పిన దానికి జవాబు చెప్పండి? ఛాలెంజ్ చేస్తున్నాను. ముందుకు రండి? మంత్రులు ఎం.ఎల్.ఏలు అరెస్టు అయ్యారు. పోలీసులు కేసులు బుక్ చేశారు చెప్పకూడదా? చెప్పకూడదంటె కూర్చుంటాము. మాధవరెడ్డి గారు ఆయన చెపుతా వున్నాడు మూడు నెలల్లోనే వారి నియోజకవర్గంలో మార్పు కనిపించింది. వేరే నియోజకవర్గం ఎందుకు? మీకు మాట్లాడే

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నాకు కూడా అవకాశం యివ్వాలి. నా పేరు తీసుకున్నారు. అది కాదండి? మంత్రి సభలో లేరు, మంత్రిగారి పేరు తియ్యడం బాగా లేదు. దౌర్జన్యం, దహనకాండ గురించి మాట్లాడుతున్నారు. 5 సంవత్సరాలలో ఏమి చేశారో ఒకసారి ఆలోచించండి? ఏమి కథ అది ఆలోచెంచండి? ఊరికనే మాట్లాడితే ఏమి లాభం? గతంలో, 5 ఏళ్లలో, హైదరాబాదు నడి బొడ్డున బాంబులు వేసి శాసనసభ్యుని పొట్టన పెట్టుకున్నారు. ఎన్.టి.రామారావుగారి థియేటర్‌ను తగలబెట్టారు. మామూలు కార్యకర్తలు కాదు, శాసనసభ్యులు తగలబెట్టారు,

1.00 మ. శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, మోహన రంగారావును చంపించారు. విజయవాడలో మోహనరంగారావు నిరాహార దీక్షలో కూర్చుంటే, మాధవరెడ్డి గారు హోం మినిస్టర్‌గా వున్నప్పుడే చంపించారు. ఈ హత్యారాజకీయాలు ఎవరు చేసినా మేము ఖండిస్తున్నాము. 5 సంవత్సరాల్లో చేసిన పనులకు బుద్ధి వుండాలని వారు అంటున్నారు. కానీ మూడు మాసాల్లోనే ప్రజలు వారికి బుద్ధి చెప్పారు. ముఖ్యంగా మాధవరెడ్డిగారి నియోజకవర్గ ప్రజలు వారికి బుద్ధి చెప్పారని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్ధనరెడ్డి గారూ, సబ్జక్టుకు రండి. డిమాండ్స్ మీద మాట్లాడండి.

శ్రీ టి సీతారాం:- అధ్యక్షా, శాసనసభ ఎన్నికల ఓట్లకన్నా, స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు తెలుగుదేశం పార్టీకి ఎక్కువ వచ్చాయనే విషయం అందరూ గుర్తించాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- జనార్ధనరెడ్డి గారి స్పీచ్ కానీయండి·

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ.- ఎవరు గెలిస్తే వారికే సీట్లు వస్తాయి కదండీ·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డిమాండ్స్ మీద వారిని మాట్లాడనీయండి·

శ్రీ పి జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, సమస్యల మీదనే మాట్లాడుతున్నాము· అధ్యక్షా, మరో ఏడాదిలో పార్లమెంటు ఎన్నికలు కూడా రాబోతున్నాయి· అధ్యక్షా, హోం మినిస్టర్ గారు యిచ్చిన నోట్‌లోని అంశాలను చదివి వినిపిస్తాను సాధరణ ఎన్నికల సందర్భంలో 1994 డిసెంబర్ 1 మరియు 5 తేదీల్లో చట్టాన్ని అమలు చేసే అధికారులు బాగా ఆలోచించి తీసుకున్న చర్యల వల్ల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి అని వ్రాశారు· చర్యలు తీసుకున్నది అధికారులట, మేము మంత్రులం కాదు అలా వ్రాశారు· అధికారులు ఎవరు మన్నా, అప్పుడున్న కాంగ్రెస్ గవర్నమెంట్ తీసుకున్న చర్యల వల్ల నిర్ణయాల వల్ల, ఎలక్షన్స్ బాగా జరిగాయి·

(ఇంటరప్షన్స్)

ఏది ఏమయినా ప్రజలు మరలా వారికి బుద్ధి చెప్పారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- టైమ్ వేస్టు కాకుండా, సబ్జక్టుకు రండి·

శ్రీ పి జనార్ధనరెడ్డి:- కాశిపాండ్యన్‌ను లెక్క చేయకుండా వారు కోర్టుకు పోయారు· ఎలక్షన్ కమిషన్ వారు చెప్పిన మాట వీరు వింటే కదా·

(ఇంటరప్షన్స్)

"శ్రద్ధతో, నిగ్రహంతో విధులు నిర్వహించడం వల్ల ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగింది· ఫలితంగా చాలావరకు హింసాత్మక సంఘటనలు తగ్గి మంచి ఫలితాలు వచ్చాయి" అని వ్రాశారు· ఇది మేము వ్రాసింది కాదు, వారే వ్రాశారు· "1995 మార్చి 6 మరియు 10 తేదీలతో రెండు దఫాలుగా ఈ మధ్య జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో హింసాత్మక సంఘటనలు కొద్దిగా ఎక్కువగానే జరిగాయి" అని మంత్రిగారు యిచ్చిన నోట్ లోనే వ్రాశారు· ఈ విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను· ఈనాడు రాయలసీమ భగ్గున మండిపోతోంది· రోజూ పేపర్లలో వార్తలుచూస్తూ వున్నాము· ప్రతి రోజూ ఏదో ఒక చోట బాంబులు పేల్చుతూనే వున్నాయి· మొన్ననే 8 మంది వ్యక్తులను కోర్టుకు

హాజరుకావడం కోసం జీపులో వెడుతూ వుంటే చంపడం జరిగింది. తాడిపత్రి దగ్గరలోని చిక్కేపల్లి గ్రామం నుండి నారపరెడ్డి అనే వ్యక్తి తన కుమారుని తోను అనుచరులతోను కలిసి కోర్టుకు వెడుతూ వుంటే ముందుగా దారిని గమనిస్తూ మందుపాతరలు పెట్టి ఎనిమిది మందిని చంపడం జరిగింది. ముఖ్యంగా అనంతపురం జిల్లాల్లో ఇటువంటివి క్రొత్త కాదు ఇంతకుముందు కూడా వారు అధికారంలో వున్నప్పుడు ఇటువంటి హింసాత్మక సంఘటనలు జరుగుతూ వున్నాయి. మాజీ ఎం.ఎల్.ఏ. రవీంద్రారెడ్డి గారి యింటిని కూడా బ్లాస్ట్ చేయడం జరిగింది ఇప్పటివరకు 15, 20 హత్యలు జరిగినా ఎవరూ కంప్లయింట్ చేయడానికి సాహసించడం లేదు. మర్డర్స్, ఇళ్లను బ్లాస్ట్ చేయడం, ల్యాండ్ మైనింగ్ జరుగుతున్నాయి. పేపర్లలో రమాకాంత్ అనే పేరు వస్తూ వుంటుంది. అది చదువుతే పిడబ్ల్యుజి గ్రూప్ వారు చేశారమోనని వారిమీద అనుమానం పోతూ వుంటుంది. ప్రజలు భయభ్రాంతుల్తో నక్సలైట్స్ చేస్తున్నారని అనుకుంటున్నారు రిమోట్ కంట్రోల్ ద్వారా ల్యాండ్ మైనింగ్ పేల్చిన సంఘటనలో రిమోట్ కంట్రోల్ ఆపరేట్ చేసిన వ్యక్తి కూడా చనిపోయి శవం దొరికింది. ఆ వ్యక్తి తెలుగదేశం కార్యకర్త అని నోట్ లోనే వ్రాయడం జరిగింది రాయలసీమలోని అనంతపురం జిల్లాలో వున్న హిందూపూర్ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి ఎన్నికయ్యారు ఆ జిల్లాలోనే లా అండ్ ఆర్డర్, పరిపాలన సరిగా లేవు, ఈ విధంగా వుంటే ఎలా? రాష్ట్రంలో నాలుగు మాసాల పరిపాలనలోనే పరిస్థితి ఈ విధంగా వుంటే ప్రజలకు నమ్మకం ఎలా కలుగుతుంది? 219 సీట్లు యిచ్చి ప్రజలు వారిని గెలిపించారు. ఆ విధంగా 5 సంవత్సరాలు పరిపాలన చేయండి అని అవకాశం యిస్తే మర్డర్స్ చేయడానికి, మందుపాతరలు పెట్టడానికి ఉపయోగించుకుంటున్నారు. బాంబ్స్ వేసి మనుషులను చంపడానికా అధికారం యిచ్చింది అనేది అలోచించవలసిందిగా కోరుతున్నాను ముఖ్యంగా పెనుగొండ, ధర్మవరంలలో యిప్పటివరకు 15 హత్యలు జరిగినా, ఆ విషయం కంప్లయింట్ చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. అంతేకాకుండా ఐదు ఇళ్లను పేల్చివేయడం జరిగింది డిటోనేటర్స్‌తో పేల్చివేశారు. మాజీ ఎం.ఎల్.ఏ రవీంద్రారెడ్డి గారి ఇంటిని అదే విధంగా బ్లాస్ట్ చేశారు. అనంతపురం జిల్లా పామిడి వద్ద గల పెన్నారం వంతెన దగ్గర టోల్ గేట్ కలెక్షన్ చేసారు. అతని దగ్గర డబ్బు వసూలు చేయడానికి వెడితే, అతను యివ్వకపోతే అతని మీద బాంబులు వేసి దాడి చేయడం జరిగిందనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను, ఇవన్నీ ప్రభుత్వ దృష్టికి రావడం లేదా? తాడిపత్రి పోలీసు స్టేషన్ నుండి జనరల్ డైరీ తెప్పించి చూడవచ్చు కదా. గౌరవమంత్రిగారు పరిటాల రవి అక్కడకు వెళ్లి తాడిపత్రి పోలీసు స్టేషన్‌లో వున్న జి.డి.లో పోలీసు వారిని కుక్కలు అని తిడుతూ వ్రాయడం జరిగింది. ఫలానా వారిని అరెస్టు చేయమంటే చేయనందుకు అలా తిడుతూ వ్రాశారు. ఆ విషయాలన్నీ వారి దృష్టికి వచ్చాయా? కడప, కర్నూలు, అనంతపురం చిత్తూరు జిల్లాలలో ఈ పరిస్థితి వుంది. చిత్తూరు జిల్లాలోని నగరి కాన్స్టిట్యుయెన్సీలో తణుకుపేట అనే ఊరు వుంది. అక్కడ ఎలక్షన్ యిన్సిడెంట్ ఒకటి జరిగింది. అక్కడ ఒక మర్డర్ జరిగింది. మర్డర్ చేసిన వారిని అరెస్టు చేసి, శిక్షించండి. అక్కడ జరిగిన మర్డర్‌కు సంబంధించి ఎక్కడ కాంగ్రెస్ పార్టీ వారి ఇళ్ళు కనబడితే అక్కడల్లా యాటీ

చేయడం జరిగింది. స్త్రీలను, ముసలివారిని, విధవరాండ్రను కూడా వేదించడం జరిగింది. ఒక ముసలమ్మ కుట్టుపని చేసుకుని బ్రతుకుతూ వుంటే – ఆమె తప్పు ఓటు వేయడమే – ఆమె కాంగ్రెసుకు ఓటు వేసిందని ఇల్లంతా చిందరవందర చేసి మిషను పాడు చేశారు సుమారు

1.10 మ. 60, 70 ఇళ్ల దాకా లూటీ చేయడం జరిగింది. స్త్రీల మంగళసూత్రాలు కూడ గుంజేసుకోవడం జరిగింది నేను ముఖ్యమంత్రిగారితో కలిసి చెప్పడం కూడా జరిగింది. ఓ.జి.కుప్పం మరొక రెండు ఊర్లు ఉన్నాయి. చంద్రబాబునాయుడుగారు కూడ అక్కడ ఉన్నప్పుడు, వారంతా చూస్తూ ఉండగానే, ఒక దిక్కు ఇండ్లు కాలబడుతూ, మరొక దిక్కు ఇండ్లను లూటీ చేశారు. ఏ పార్టీకి సంబంధించిన వారైనా, కాంగ్రెసు కాని, తెలుగుదేశం కాని ఎవరైనా సరే తప్పు చేసిన వారిని పనిష్ చేయండని చెప్పడం జరిగింది. మంత్రిగారి ముందే ఇండ్లు కాలిపోతుంటే, ఇంక ఎక్కడ ఉంది లా అండ్ ఆర్డర్, ఎక్కడ ఉంది ప్రజాస్వామ్యం? మేము ఆ ఊర్లకు వెళ్లి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. న్యాయ విచారణ జరిపించమని చెప్పడం జరిగింది. ఇంతవరకు ఏమీ తీసుకోలేదు.

---

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:– సార్ ఐ వాంట్ గో ఆన్ రికార్డ్. ఇది అయితే జనార్ధనరెడ్డిగారు నేను ఆ ఊరు వెళ్లానని చెప్పారో అది వాస్తవం. ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తను అతి దారుణంగా చంపడం జరిగింది. నేను పరామర్శించడానికి వెళ్లాను. నాతోబాటు, ఎస్.పి., ఆర్.డి.వో. కూడ ఉన్నారు. కావాలని కాంగ్రెస్ కార్యకర్తలే, వీరు ఆల్ ఇండియా లెవెల్‌లో దొంగతనం చేస్తూ, ఆ ఊరులోనే ఉండేవారు, అటువంటి వారు మేమందరం ఉండగానే, ఒక ప్రక్క దొంగతనం, మరొక ప్రక్క ఇండ్లు కాల్చడం జరిగింది. వాళ్లు వాళ్ల ఇండ్లకే నిప్పులు పెట్టుకొని, కాల్చుకొన్నారు. అప్పుడు అక్కడ ప్రెస్, ఎస్.పి., ఆర్.డి.వో. ఉన్నారు. వెంటనే యాక్షన్ తీసుకోమని చెప్పాం. ఎవరయితే అగ్గి పెట్టారో వారి మీద యాక్షన్ తీసుకోమని చెప్పాం. అది వాస్తవం. కావాలంటే వెరిఫై చేయండి. ఇలాంటి చీప్ పాపులారిటీ విధానాలను మానుకోవాలి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:– ముఖ్యమంత్రిగారిని న్యాయవిచారణ జరిపించమన్నాం. అది చేయించండి. అసలు విషయం బయట పడుతుంది. న్యాయవిచారణ జరిపించండి. బయటపడుతుంది, ఎవరు చేశారో.

నేను మనవి చేసేదేమంటే, రాయలసీమకు ప్రత్యేకంగా ఒక ఐ.జి. గారిని పెట్టారు. ఆయన హైదరాబాద్‌లో ఉంటారు. ఎక్కడో అనంతపురంలో గొడవలు జరిగితే, ఇక్కడ ఐ.జి. ఉంటే కష్టం. కాబట్టి ఎఫెక్టివ్‌గా ఉండాలంటే, పోలీసు అధికారులు అక్కడ ఉంటేనే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అసలు పోలీసు డిపార్టుమెంట్‌లోనే మూడు, నాలుగు గ్రూప్‌లున్నాయి. ఒక గ్రూప్ ఒక మినిస్టర్‌కు చెందినది, మరొక గ్రూప్ మినిస్టర్ చెందినది, ఒక గ్రూప్ ముఖ్యమంత్రి గారికి చెందినది. ఇంకొక గ్రూప్... మరి నేను పేరు చెపితే రికార్డుల నుండి తీసేస్తామంటారు.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- జనార్ధనరెడ్డిగారు అది అనవసరమండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- సార్ వారే చెప్పమంటున్నారు. ** ** ** కాబట్టి నేను మనవి చేసేదేమిటంటే అధ్యక్షా, లా అండ్ ఆర్డర్‌కు ఒక డి.జి., ఒక అడిషనల్ డి జి ఉన్నారు. ప్రత్యేకంగా రాయలసీమకు ఒక ఐ.జి. ఉన్నారు. కాని అధ్యక్షా, రాయలసీమలో ఎవరి ఇండ్ల మీదనో అటాక్ అవుతుంటే, ప్రత్యేకంగా అనంతపురం డిస్ట్రిక్ట్‌లో కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులపైన, కాంగ్రెస్‌తో సంబంధం ఉన్న వాళ్ల పైన, దాడులు జరుపుతూ, రేపు జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ వరకు ఒక్క కాంగ్రెస్ వ్యక్తి కూడా ప్రాణాలతో కనపడకూడదనే ఉద్దేశ్యంతో చేస్తూ ఉంటే, ఎవరు ఏమి చేయలేకపోతున్నారు. గోరంట్ల బై-ఎలక్షన్‌లో ఎవరూ నామినేషన్ వేయకూడదని, నామినేషన్ వేస్తే వారి ప్రాణాలను తీస్తామని చెప్పడం జరిగింది. ఇంత భయభ్రాంతులకు ప్రజలు ఎందుకు గురవుతున్నారు? దానికి కారణం పరిటాల రవిగారి బ్యాక్‌గ్రౌండ్-ఆయనకు పి.డబ్ల్యు.జి.తో సంబంధం .....

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

సార్ నేను హోం మినిస్టర్‌గారికి చెపుతున్నాను. వారి ఇంటలిజెన్స్ డిపార్టుమెంట్ నుండి పరిటాల రవి బ్యాక్‌గ్రౌండ్ తెప్పించుకోమనండి. నేను చెప్పిన దాంట్లో తప్పు ఏమైనా ఉంటే నేను దేనికైనా సిద్ధంగా ఉన్నాను. రిమోట్ కంట్రోల్ ద్వారా మందుపాతరలు పేల్చారు. అట్లా ఇప్పటి వరకు ఎప్పుడైనా జరిగిందా చెప్పండి ఇంతకు ముందు ఎన్నోసార్లు బాంబులు వేసుకొన్నారు కాని ఇట్లా రిమోట్ కంట్రోల్‌తో ఎప్పుడు బాంబులు పేల్చలేదు తెలంగాణా ప్రాంతంలో జరిగినా, వాటిని నక్సలైట్స్ చేస్తున్నారు. మొన్న చిక్కేపల్లిలో లాండ్ మైనింగ్ జరిగింది. దాంట్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్త చనిపోయాడు కాబట్టి దాని మీద కేసు పెట్టారు, లేకపోతే దానిని కూడ ఒక బినామి నక్సలైట్ పేరు మీద పోయేది. పి.డబ్ల్యు.జి.గ్రూప్ నుంచి వచ్చిన ఆయన అందరిని బెదిరిస్తూ, అధికారులను బెదిరిస్తూ కలెక్టరును బెదిరిస్తూ, ఎస్.పి.ని బెదిరిస్తూ, చెప్పులతో బెదిరిస్తూ, తాను చెప్పినట్లు చేయకపోతే చంపుతానని బెదిరిస్తూ ఒక మంత్రిగారు అటువంటి పద్ధతులకు పాల్పడుతూ ఉంటే పోలీసులు ఏమనుకొంటున్నారు? ప్రజలు ఏమనుకొంటున్నారు? ఈ విధంగా చేస్తే లా అండ్ ఆర్డర్ ఎట్లా ఉంటుంది అధ్యక్షా?

అధ్యక్షా, నక్సలైట్స్ విషయంలో ఈ ప్రభుత్వం యొక్క నిర్దిష్టమైన విధానం ఏమిటి? దీని విషయంలో నాకు అర్థం కావడం లేదు. అది తెలియచేస్తే బాగుటుందని నేను మనవి చేస్తున్నాను. ఎన్‌కౌంటర్స్ జరపమని ఒకసారి హోంమినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇవ్వడం, అది అంతా పేపర్లో రావడం జరిగింది. కాని చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి వద్ద ఎన్‌కౌంటర్ జరిపితే ఏడుగురు నక్సలైట్స్ చనిపోవడం, ఒక కానిస్టేబుల్ కూడ చనిపోవడం

***Expunged as order by the Chair.

జరిగింది. మొన్న నిజామాబాద్ జిల్లా బాల్కొండ శాసనసభ్యుడు సురేష్‌రెడ్డి ఇంటికి నల్గురు వ్యక్తులు వెళ్లి, సురేష్‌రెడ్డి గురించి వచ్చామని చెప్పి, ఆయన తండ్రిని చంపి వెళ్లిపోయారు. అదే విధంగా కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో కూడ జరిగింది. ఈ విధంగా ఎంతో మందిని మర్డర్స్ చేస్తున్నారు. దీని మీద మీ పాలసీ ఏమిటి? సరే తరువాత ఇది లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ కాదు, ఎకనామికల్ ప్రాబ్లమ్ అని ఇప్పుడు చెపుతున్నారు. కాబట్టి వారిని ఏమి చేయబోతున్నారు? ఎట్లా చేయబోతున్నారు? అనంతపూర్‌లో ఏ.కె.47 గన్స్ పట్టుకొని, కాంగ్రెస్ వాళ్లను చంపేస్తామని బెదిరిస్తున్నా, పోలీసు వాళ్లు వారిని ఏమీ అనలేకపోతున్నారు. తెలంగాణాలో కూడ అక్కడక్కడ నక్సలైట్స్ విజృంభిస్తున్నారు. కొండపల్లి సీతారామయ్యను మానవతా దృక్పథంతో విడుదల చేశారు. తరువాత ఆయన మొన్న ఆదిలాబాద్‌కు వెళితే అరెస్టు చేయడం జరిగింది. కాబట్టి మీ పాలసీ ఏమిటి? మీ చమరుశాఖ విధానం ఏమిటి? ఏమైనా కండిషన్ పెట్టి ఆయనను వదిలిపెట్టారా? ఆయన విధిలేకనే రెండు రోజుల్లో సాయుధ పోరాటం మీద నమ్మకం ఉందని చెప్పారు. ఈ రాష్ట్ర లా అండ్ ఆర్డర్‌ను ఎట్లా చేస్తున్నారు? రాయలసీమలో ఆ విధంగా, తెలంగాణాలో ఈ విధంగా ఆంధ్రాలో మరో విధంగా ఉంది. కావున నేను మనవి చేసేది ఏమిటంటే, రాష్ట్రంలో ఇప్పుడు మూడు పోలీసు యాక్ట్‌లున్నాయి. స్పెషల్ పోలీసు యాక్ట్, ఆంధ్ర పోలీసు యాక్ట్, తరువాత తెలంగాణా పోలీసు యాక్ట్ అని చెప్పి మూడు యాక్ట్‌లున్నాయి. ఈ యాక్ట్‌లన్నింటిని కలిపి ఒకే పోలీసు యాక్ట్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మా ప్రభుత్వం ఉన్నప్పుడు కొన్ని ప్రయత్నలు చేశాం. కాని ఆ చట్టం రూపొందేలోగానే, మా గవర్నమెంట్ పడిపోయింది. తెలుగుదేశం గవర్నమెంట్ వచ్చింది. కాబట్టి మీరు చేయండని మనవి చేస్తున్నాను.

తరువాత ప్రొహిబిషన్ గురించి ప్రొహిబిషన్ డిపార్టుమెంట్‌కు సి.బి.సి.ఐ.డి.కి చెందిన అడిషనల్ డి.జి.ని పెట్టారు. సంపూర్ణ మద్య నిషేధం అమలు కావాలంటే, సి.ఐ.డి. డిపార్టుమెంట్‌కు చెందిన వారిని కాకుండా ప్రత్యేకంగా ఒక అధికారిని పెట్టండి. 1965-66 సంవత్సరంలో నంబియార్‌గారు ఒక రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఎక్సైజ్ డిపార్టుమెంట్‌ను, పోలీసు డిపార్టుమెంట్‌ను కలుపకూడదని, కలిపినట్లయితే పోలీసు డిపార్టుమెంట్ వారు తమ వర్క్‌ను వదిలి ఎక్సైజ్ వెంబడిపడతారని చెప్పారు. నేను మనవి చేసేదేమంటే,
1.20 ప్రొహిషనుకు ఎక్సైజ్ కానిస్టేబుల్సును, ఇన్‌స్పెక్టర్సును వుంచి వారితో పని
మ. తీసుకొండి. అలా తీసుకుంటేనే బాగుంటుంది. కాని ప్రొహిబిషనుకు సి.బి.సి.ఐ.డి. అడిషనల్ డి.జి.ని పెడితే చిత్తశుద్ధితో వున్నట్లు అనిపించదు.

అధ్యక్షా, 1994లో లా అండ్ ఆర్డరు విషయంలో సుమారు 97 మంది చనిపోవడమో, హత్యకావింపబడటమో జరిగింది. మినిస్టరు గారు యిచ్చిన రిపోర్టు ప్రకారం మార్చి 1995 వరకే 38 హత్యలు జరిగాయి. కాని రిపోర్టులోకి రాకుండా జరిగిన హత్యలు ఎన్నో వున్నాయి. హైదరాబాదు సిటీలో మొగల్పురా పోలీసు స్టేషనులో ఒక విద్యార్థిని కాల్చిచంపడం జరిగింది. జుడిషియల్ ఎంక్వయిరీ జరుగుతున్నపుడు మరి ఈ బుక్‌లోకి రావడం...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దానిని తొలగించడం జరిగిందండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మొన్న రెడ్ హిల్సులో ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఎవరు బ్లాస్ట్ చేశారో గాని మొత్తం బిల్డింగు పడిపోవడం జరిగింది. ఎట్లా జరిగింది? ఏమయింది? మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

రోజురోజుకూ బందిపోటు దొంగతనాలు ఎక్కువ అవుతాన్నాయి. ఖాజాగూడాలో నా నియోజకవర్గంలో 25 - 30 బయటి రాష్ట్రం వాళ్ళు వచ్చి యింట్లో వారు భోజనం చేస్తూ వుంటే దాడి చేశారు. పాపం వాళ్ళు పేద వాళ్ళు ఎరుకల వాళ్ళు భార్యభర్తలు తింటూ వుంటే దాడి చేసి భార్య మెడలో మంగళసూత్రం తెంచుకోడానికి ప్రయత్నిస్తే, పక్కనే వున్న యాదయ్య అనే వ్యక్తి వస్తే అతనిని చంపడం జరిగింది అరుగురు ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. ఆడవారి చెవి కమ్మలు దొంగలించారు. యువకులను కొట్టడం జరిగింది. బందిపోట్లు లూటీ చేయడం ఎక్కువ అయింది నేను మనవి చేసేదేమంటే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఇటువంటి బందిపోట్ల దాడులు యికమీదట జరగకుండా ప్రజలలో నమ్మకం కలిగించాలి.

హరిజనులపైన ఎట్రాసిటీస్ ఎక్కువ అయినాయి. మొన్న కార్పోల్ విలేజిలో అయింది. కర్నూలులో స్త్రీల బట్టలు విప్పి వేధించారు. ప్రతాపరెడ్డి గారు జీరో అవర్‌లో చర్చించారు. ఇటువంటి నేరస్థుల మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు? కేసు బుక్ చెయ్యగానే సరిపోదు. హరిజనుల ఎట్రాసిటీస్ గురించి మహబూబునగర్, కర్నూలు, గుంటూరుల్లో కోర్టులున్నాయి. ప్రతి ఎట్రాసిటీకి ప్రతిదానికీ యింత దూరం పోయి వాటికి హాజరు కాలేరు. నా సూచన ఏమిటంటే ఈ 22 జిల్లాలలో కూడా ప్రత్యేకంగా వీటి గురించి విచారణ కోసం కోర్టులు ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఒక ఊరినుంచి మరొక ఊరికి పోవాలంటే విట్‌నెసెస్‌ను తీసుకుపోవాలంటే కష్టం అవుతోంది. ఎన్నో కేసులు ప్రూవ్ కాలేకపోతున్నాయంటే సాక్షులు సరైన టైముకి రాలేకపోవడం కూడా ఒక కారణం.

మహిళలపై రోజురోజుకీ అత్యాచారాలు పెరుగుతున్నాయి. వరకట్న చావులు బాగా పెరుగుతున్నాయి. కోర్టులలో కేసులు డిలే కాకుండా వెంటనే పరిష్కరించబడేలా చర్యలు తీసుకోవాలి.

ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక ప్రజాప్రతినిధుల వల్లనే ఎట్రాసిటీస్ జరుగుతున్నాయి. 1994 డిసెంబరులో ఎలక్షన్సు జరిగాయి. రెండురూపాయల బియ్యం పథకం వల్లనో, సంపూర్ణ మద్యనిషేధం వల్లనో లేక మా గొడవల వల్లనో దేనివలనో గాని, నియోజకవర్గంలో ఎన్. టి. రామారావు గారు ఎవరిని నిలబెట్టినా గెలిపించడం జరిగింది. అంతకు ముందు ఏం చెప్పారంటే, సారా కాంట్రాక్టర్లు వుంటే సారాతో ఎవరికైనా సంబంధం వుంటే వారికి టిక్కట్టివ్వం అన్నారు. ఎం. ఎల్. ఎ. అయ్యేక ఒకాయన తాగి కొట్టడం జరిగింది. ఎర్ర సత్యం తాగి కొట్టడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆల్‌రెడీ సస్పెండు చేశారు కదండీ.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- వారే యివ్వడం జరిగింది. ఓట్ల లెక్కింపు కేంద్రంలో ప్రవేశించి, బందోబస్తులో పోలీసులున్నాకూడా వివాదం సృష్టించారు. తర్వాత సస్పెండు చేశారు.

జడ్చర్లలో ఒక లారీని విస్కీతో వుండగా పట్టుకున్నారు. ఆళ్ళగడ్డలో జరిగిన సంఘటన గురించి చెప్పక్కరలేదు. చాలా చోట్ల ఎం.ఎల్.ఎ.లు వెళ్ళి అధికారాన్ని వినియోగించుకుని వాళ్ళ నాయకుడ సంపూర్ణ మద్యనిషేధం కావాలన్నప్పటికీ అమ్మకం చేస్తూ వుంటే అడిగేనాదుడు లేడు ఒక ఎక్సైజు ఇన్స్పెక్టరుపై గుత్తి ఎం.ఎల్.ఎ. దాడి చేశారని, వారిపై కేసు పెట్టారన్నారు.
లేదు.

శ్రీ గాదె లింగప్ప:- అటువంటి పనులు చేయాల్సిన అవసరం నాకు లేదు ఓపెన్‌గా ఛాలెంజి చేస్తున్నాను. నిజమైతే నేను రాజకీయాలనుంచి తప్పుకుంటాను. నువ్వయినా సరే నేనయినా సరే.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- నేను కూడా ఒప్పుకుంటాను. మీ ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి. జడ్చర్లలో సారా వ్యవహారంతో సంబంధం ప్రూవ్ చేస్తాను

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- చిన్న సబ్మిషను. జనార్ధనరెడ్డి గారు ఒక సభ్యుడి మీద ఆరోపణ చేశారు. ఆ సభ్యుడు సమాధానం చెప్పారు. ఖండించారు. మధ్యలో ముఖ్యమంత్రి గారిని తేవడం చాలా అన్యాయం అలా అయితే ప్రధానమంత్రి పేరు కూడా తేవడం జరుగుతుంది. హుందాగా ప్రవర్తించాలి. ప్రతీదానికి ముఖ్యమంత్రి గారి పేరు తెస్తే ఛాలెంజి చేస్తే మీరు లీడర్సు కాలేరు. అదే జరిగేది. అది దృష్టిలో వుంచుకుని హుందాగా ప్రతిపక్షనాయకుడిగా ప్రవర్తించాలి.

1.30 మ. | శ్రీ పి.జనార్ధనరెడ్డి:- వాళ్ళు కేసుల్లో వున్నారు. బ్రాందీ సారా కేసుల్లో వున్నారు అధ్యక్షా, ఇప్పుడు వారిమీద సారా కేసులు వున్నాయి. స్మగ్లింగ్ కేసులు వున్నాయి. వాళ్ళు వ్యాపారస్థులు. వాళ్ళతో చెబితే ఏముంది? అందుకే ముఖ్యమంత్రి గారిని చెబుతున్నాను. వాళ్ళకు సంబంధం ఉందని చెబుతున్నాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్ నుంచి అంతరాయం)

కూర్చో, కూర్చో, నువ్వెందుకు వస్తున్నావు నడుమ, నీ కథ వుంది. *** మీరు వద్దు. మీలీడర్‌ను రమ్మనండి.

(శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ నుంచి అంతరాయం)

***Expunged as ordered of the Chair.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్, శ్రీనివాస్ యాదవ్ కూర్చోండి ఇది అసెంబ్లీ ఏమనుకుంటున్నారు. ఇది రికార్డులోకి పోదు. ఇక్కడ మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడానికి కాదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- సార్, సబ్జెక్టు మీద మాట్లడమనండి. హోం డిపార్టుమెంట్ డిమాండ్స్ మీద మాట్లాడమనండి.

శ్రీ పి జనార్ధన రెడ్డి:- జరిగిన సంగతులు చెబుతున్నాను

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చెప్పినదానికి సభ్యులు చెప్పారు కదా

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- దానికి నేను జవాబు ఇచ్చాను

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారు జవాబు ఇస్తారు. మీరు మాట్లాడండి

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- వాళ్ల ఎం.ఎల్.ఏలను కంట్రోల్ చేయమనండి. ప్రతి ఎం ఎల్.ఏ కంటే, వాళ్ల ముఖ్యమంత్రిని రిజైన్ చేయమనండి నేను రిజైన్ చేస్తాను. కంటెస్టు చేస్తాను ఎక్కడనుండి అంటే అక్కడనుండి చేస్తాను

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, జనార్ధనరెడ్డి గారి దగ్గర సబ్జెక్టు ఉన్నట్లు లేదు. ఏమీ మాట్లాడడానికి లేక, ఎంతసేపు ముఖ్యమంత్రిని ఛాలెంజ్ చేస్తే నాయకుడిని అవుతానని అనుకొంటే అది మంచిది కాదు ఆయన ఒక పార్టీ లీడర్. మాపార్టీ గౌరవం కాపాడవలసిన బాధ్యత మీమీద వుంది ఎంతసేపు మీరు ముఖ్యమంత్రిని రిజైన్ చేయమనండి అన్నప్పుడు మేము కూడా చెబుతాము, మీ ప్రధానమంత్రి రిజైన్ చేస్తే ఇప్పుడు మా ఎం.పీలు 176 మంది వున్నారు. ఇంకా కొన్ని సీట్లయితే సరిపోతాయి అని చెప్పడానికి మేము కూడా సిద్ధంగా వున్నాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- నేను జరిగిన సంగతులు చెబుతున్నాను రిజిగ్నేషన్ ఎవరు అడిగారు? వాళ్ల తరపున వచ్చింది. మా తరపున రాలేదు. నేను అడిగానా? వాళ్ళు అడిగినప్పుడు మేము చెప్పకపోతే ఎట్లా? ఎట్లా లీడర్ కావాలో మాకు తెలుసు ఎవరినో అంటే గొప్ప కాదు ప్రజలద్వారా నాయకులం అవుతామని గుర్తు చేస్తున్నాను

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the problem comes when there is provocation. What has happened here is, the Hon'ble Group Leader of the Congress has made an accusation against a Member. The Member has said something So, this is between the two of them. To save his skin, he is logically speaking by dragging everybody. Now, I appeal to every-one to confine to the subject.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, నేను సబ్జక్టుమీదే చెబుతున్నాను. మీ ప్రభుత్వం సంపూర్ణ మద్యపాన నిషేధం తీసుకువస్తే దానికి ఏవిధంగా తూట్లు పడుతున్నాయనే ధానిని మీ దృష్టికి తెస్తున్నాను. దీనితో లా అండ్ ఆర్డర్‌కు సంబంధం వుంది కాబట్టి ఎం.ఎల్.ఏల ముసుగులో జరుగుతున్నాయి కాబట్టి చెబుతున్నాను.

శ్రీ చప్పిడి వెంగయ్య:- అధ్యక్షా, ఇప్పుడు గౌరవసభ్యులు మాట్లాడుతూ, ***అని పదే పదే అనడం జరిగింది. ఇది మాట్లాడవలసిన పద్ధతి కాదని మీద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంగయ్యగారూ, కూర్చోండి. నేను అది రికార్డునుండి తీసివేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- ఇప్పుడు చాలాచోట్ల మునిసిపల్ ఎలక్షన్లలో గానీ, మండల్ ఎలక్షన్లలో గానీ చాలా సంఘటనలు జరిగాయని మంత్రిగారు ఇచ్చిన వివరణలోని ఉంది. శాంతిభద్రతలకు భంగం కలిగే విధంగా చాలా సంఘటనలు జరిగాయని చెబుతున్నారు. 1994 లో అసెంబ్లీ ఎలక్షన్లు జరిగేప్పుడు లా అండ్ ఆర్డర్ ఏవిధంగా ఉంది? ఈమూడు మాసాలలో ఏవిధంగా ఫెయిల్ అయింది? ఎలక్షన్లు జరిగేప్పుడు కూడా పోలీసు అధికారులప్మై దౌర్జన్యం చేయడం జరిగింది. న్యాయంగా పోవాలని చూసే అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటివరకు పెట్టిన కేసులప్మై ఎందుకు ప్రాసిక్యూషన్ చేయలేదు? ఇది కంటితుడుపు చర్య తప్ప మరేమీ కాదని మనవిచేస్తున్నాను. ఈ రోజు రాయలసీమలో పూర్తిగా శాంతిభద్రతలు లేకుండా ఉన్న పరిస్థితి వుంది. ఎం.ఎల్.ఏలు, మంత్రులు ఇన్‌వాల్వ్‌మెంట్ వలన, ప్రజలకు రక్షణ కల్పించలేని పరిస్థితి ఏర్పడింది. దీనిని సక్రమంగా మెయిన్‌టెయిన్ చేసి ప్రజలకు రక్షణ కల్పించండి. లేదంటే మా రక్షణ ఏవిధంగా కల్పించుకోవాలో అవిధంగ మేము కల్పించుకుంటామని మనవిచేస్తున్నాను. ఏ పద్ధతిలో వెళ్ళాలో ఆ పద్ధతిలో వెళతామని కూడా మనవిచేస్తున్నాను. ఈ రోజు ఎన్నో హత్యలు జరుగుతున్నాయి. వాటిమీద కూడా సీరియస్‌గా ఆలోచించి కఠినమయిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

---

***Expunged as ordered by the Chair.

ప్రింటింగ్ అండ్ స్టేషనరీ విషయంలో ఇప్పుడు హైకోర్టు ప్రెస్, అసెంబ్లీ ప్రెస్, సెక్రటేరియట్ ప్రెస్, గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ అని 4 ప్రెస్‌లు వున్నాయి ఇందులో పనిచేసే కార్మికులకు ఓ.టి.డబ్బులు ఇవ్వనందున వారు ఇబ్బంది పడుతున్నారు. మోడరన్ మిషన్లు తెచ్చారు కాబట్టి వాటికి సంబంధించిన ట్రైనింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. అలా చేస్తేగానీ వారు సక్రమంగా పని చేయలేరు. గవర్నమెంట్‌కు సంబంధించిన ప్రతి ప్రింటు వారే చేస్తారు. అట్లా కాకుండా అదికూడా ప్రయివేటైజేషన్ చేయాలనే ఉద్దేశ్యంతో పని సరిగా ఇవ్వకుండా బయట వారికి ఇస్తే ఇది మంచిపద్ధతి కాదని మనవిచేస్తున్నాను.

జైళ్ల విషయానికి వస్తే మొన్నటివరకు ఖైదీలు నిరాహారదీక్ష కూడా చేయడం జరిగింది. ఖైదీలు కోర్టులకు వెళ్ళాలంటే ఎస్కార్టులకుండా వెళ్ళడం అసాధ్యం. కాబట్టి వారికి ఎప్పుడు కేసులు వున్నా ఎస్కార్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఫైర్ సర్వీసుకు సంబంధించి ఒక్క చట్టం కూడా లేదు. పెద్ద పెద్ద కాంప్లెక్స్‌లు నగరాలలో కడుతున్నారు. అటువంటి భవనాలలో అగ్నిప్రమాదం సంభవిస్తే పై అంతస్తులలోకి వీరు చేరుకోవాలంటే చాలా ప్రమాదకరంగా వుంటుంది కాబట్టి వారికి కావలసిన పరికరాలను పెద్దఎత్తున సప్లయి చేయాలని కోరుతున్నాను. కోర్టులలో కొన్ని
1.40 కేసులు పెండింగులలో ఉన్న సందర్భాలలో న్యాయం అనేది కొంచెం ఆలస్యంగా
మ రావడం జరుగుతోంది. ఇప్పుడు 'ఫ్యామిలీ కోర్టులు' ఉన్న విధంగానే షెడ్యూల్డు కులాలవారి మీద ఎట్రాసిటీస్ జరిగినపుడు మొబైల్ కోర్టులు ఏర్పాటు చేసినట్లయితే వారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని నేను మీద్వారా మనవి చేస్తున్నాను. ఈ శాంతి భద్రతల విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి.

జనవరి 30 నాడు నన్నూ, బద్దం బాల్‌రెడ్డి గారినీ జూబ్లీహిల్స్‌లో పోలీసులు అరెస్టు చేశారు. అక్కడ జ్ఞాని జైల్‌సింగ్ అనే లొకాలిటీ ఉంది. అక్కడ ఇళ్లు కూలగొడుతున్నారని నేను బద్దం బాల్‌రెడ్డి గారు వెళ్లితే, ఏ విధమైన వారెంటు లేకుండా, మమ్మల్ని అరెస్టు చేసి ముషీరాబాద్ జైలుకు తీసుకువెళ్ళడం జరిగింది. అక్కడే మమ్మల్ని జైలులో ఉంచి, రెండవ రోజు విడిచిపెట్టారు. 30-1-95 నాడు ముఖ్యమంత్రిగారి సతీమణి శ్రీమతి లక్ష్మీపార్వతి అక్కడకు వెళ్ళడం జరిగింది. ఆమె ఎందుకు వెళ్ళింది? ఆమె పోలీసు మైకు తీసుకుని మాట్లాడింది. ఒక ప్రజాప్రతినిధి వెళితే అరెస్టు చేస్తారు. అదే వారు వెళ్ళిప వారికి పోలీసు మైకు ఇవ్వడం జరుగుతోంది.

ఈ రాష్ట్రంలో మొత్తం ఈ 3, 4 మాసాలలోనే లా అండ్ ఆర్డర్ లేదు. రోజుకు రెండు మూడు హత్యలు జరుగుతున్నాయి మాన భంగాలు జరుగుతున్నాయి. హరిజనులపైన ఎట్రాసిటీలు జరుగుతున్నాయి, దేవాలయాలలోని భూములను హరిజనులకు ఇవ్వడం లేదు. దేవాలయానికి వెళ్లిన హరిజనులను సంఘ బహిష్కరణకు గురి చేస్తున్నారు. కాంగ్రెసు వారిపైన ఎటాక్ చేయడం జరిగింది. సారా, బ్రాందీ, విస్కీలను స్మగుల్ చేసే స్మగ్లర్లు ఎం.ఎల్.ఏ లు మంత్రులుగా ఉన్నందువల్ల వారిని పోలీసులు ఏమీ చేయలేకపోతున్నారు. ఆఫీసర్లను భయపెడుతున్నారు దీని విషయంలో ప్రజలలో భయాందోళనలు ఉన్నాయి. వారిని ఎదిరించి కాంగ్రెసు పార్టీకి

ఓట్లు వేసిన ప్రజలందరినీ నిలదీసి కొట్టడం జరుగుతోంది. చంపడం జరుగుతోంది. కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడంలో పూర్తిగా విఫలం అయిపోయిందని నేను ఈ సందర్భంగా మీతో మనవి చేస్తున్నాను. దీనిపైన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే మా భద్రత మేమే చూసుకోవలసి వస్తుందని మనవి చేస్తూ, ఇందులో సంబంధం ఉన్న ఎం.ఎల్.ఎ.లు మంత్రుల పేర్లను సభకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- అధ్యక్షా, గత ప్రభుత్వ హాయంలో గత రెండు సంవత్సరాలలో ఈ పద్దు మీద మాటాడ్డే వీలు లేకుండా గెలెటిన్ గావించబడింది. అందువల్ల డిబేట్ కాలేదు. కాని ఈ సంవత్సరం అయినా ఈ అవకాశం లభించినందుకు మీద్వారా ప్రభుత్వానికి మొట్ట మొదటగా నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా ఇక్కడ శాంతిభద్రతల సమస్య కాని, ఏదైనా కాని, మీరు పెట్టిన ఈ పద్దుకు న్యాయం జరుగదు అనే విషయాన్ని మీకు నా అభిప్రాయంగా నేను చెబుతున్నాను. మా పార్టీ అభిప్రాయంగా కూడా చెబుతున్నాను కేవలం పరిస్థితులలో ఏమీ మార్పు రాలేదు. అటువంటి స్థితిలో మీరు ఇంత మీగర్ ఎమౌంట్ రు.10.00 కోట్లు పెట్టారు. 7 కోట్ల మంది పైగా ప్రజనీకం ఉన్నారు. వారికోసమని చెప్పి, వారి సంక్షేమాన్ని, ధన మాన, ప్రాణాలను కాపాడడానికి పూనుకోవడానికి అవసరం ఉన్న వారికి మీరు కేటాయించిన ఈ మొత్తం ఏ మాత్రం చాలదు అనే విషయం మనవి చేస్తున్నాను. అందువల్ల అటువంటి పద్దుకు మీరు రు.10 కోట్లు పెట్టారు కానీ ఈ పద్దులో మొత్తం మాకు మీరు చూపించిన వివరాలు ఉన్నాయి. ఇందులో రు.449 కోట్లు చూపించారు. ఇది కూడా చాలా నామమాత్రం. కారణం ఏమిటంటే, ఈరోజు టెక్నిక్స్ చాలా పెరిగాయి. పోలీసులయొక్క వెల్‌ఫేర్ కావలసిన అవసరం ఉన్నది. దానితో పాటుగా ఆస్తులకు, ప్రాణాలకు, ప్రజానీకానికి ఎటువంటి డిస్టర్బెన్స్ లేకుండా చూడవలసిన గురుతర బాధ్యత పోలీసు డిపార్టుమెంటు మీద ఉన్నదనే విషయాన్ని వేరే చెప్పనక్కరలేదు. ఇటువంటి పరిస్థితులలో ఈ పెంచిన డబ్బు ఏ విధంగా సరిపోతుందో చూడాలి.

ఇంక రెండో విషయం శాంతి భద్రతలు. శాంతి భద్రతల విషయం చూసినపుడు, రాయలసీమను తీసుకుంటే, రాయలసీమ ఒకప్పుడు రతనాల సీమ అనే పేరు ఉండేది. అధ్యక్షా, మీరు కూడా రాయలసీమ జిల్లాకు చెందినవారే. కర్నూలు జిల్లా పరిస్థితిని చూస్తే, కర్నూలు జిల్లాలో ఇప్పటివరకు జరుగుతున్న సంఘటనలలో కత్తిపోట్లు, ముఠా తగాదాలు ప్రధాన పాత్ర పోషించబడుతున్నాయి. కత్తిపోట్ల సంస్కృతి ప్రేరేపించబడింది. కడప జిల్లాలో బాంబులు పేలాయి. అది ఒక పెద్ద సంస్కృతి. అనంతపురం జిల్లాలో మందుపాతరలు పేలాయి. తిరుపతిలో సెక్స్ స్కాండల్స్ లాంటి అనేకానేక మైన ఘటనలు ప్రేరేపించ బడ్డాయి. ఈ రకంగా తిరుపతి చూసినా, చిత్తూరు జిల్లా చూసినా, ఈ విషయంలో అనేక గందరగోళమైన పరిస్థితులు ఉన్నాయి. ఈ ఘోరాలు అన్నీ చూస్తూ ఉంటే ప్రజలు ఎంత భయ కంపితులై ఉన్నారో మీరే అర్థం చేసుకోండి. వార్తా పత్రికలలో

ఈవార్తలు మనం ప్రచురించిడం జరుగుతోంది వీటిని చూసిన ప్రజలు ఎంత భయాందోళనలు కలిగి ఉన్నారో ఆలోచించండి. ఆ విధంగా ఆలోచించినపుడు ఈ కేటాయించిన మొత్తం ఏ విధంగా సరిపోతుందో చెప్పండి

రాయలసీమ అంతా వర్షాలు లేనటువంటి ప్రాంతం నైసర్గిక పరిస్థితుల దృష్ట్యా చూసినా, ఎడారి పరిస్థితుల దృష్ట్యా చూసినా వర్షాలు రావు ప్రజలంతా కాయకష్టం పైన ఆధారపడే ప్రజలే ఉన్నారు. ఆ రతనాలసీమలో ఖనిజ పదార్థాలున్నాయి ఆ ఖనిజ పదార్థములలో నిధి నిక్షేపాలు కలిగి ఉన్నాయి ఈ డబ్బుపై కొంతమంది గుత్తాధిపతులు గుత్తాధిపత్యం కలిగి ఉన్నారు. వారందరూ అక్కడ ఉన్న ముఠాలకు నాయకత్వం వహిస్తూ విలాస జీవితం గుడుపుతున్నారు ఏ నాయకుడైనా ఈ ప్రాంతాలలో చెలరేగిన ఘోర ఉదంతాలను అదుపులో పెట్టడానికి కాని, అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి కాని, ఆ ప్రాంతాన్ని తీర్చిదిద్దడానికి గాని ఫైనాన్షియల్‌గా దానిని స్ట్రెంగ్తెన్ చేయడానికి కాని ఎప్పుడూ కూడా ఎవరూ ఆలోచించలేదనే విషయాన్ని నేను ఈ సభా ముఖంగా మీద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే అక్కడ ఏది జరిగిన కూడా ఈ ముఠానాయకులు అధిపత్యం వహిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో మన రాజ్యం ... ఈ రాజ్యం వచ్చి 4 మాసాలైంది. ఇది కాంగ్రెసువారి ఆనవాయితీ. వారి సాంప్రదాయం ఇటువంటి విషయాలు వారు జరిపారని నేను నేరుగా చెప్పను. ఎందుకంటే ఒకరిని మించిన వారు మరొకరున్నారు. ఒక లీడర్‌ను తీసుకుంటే మరొక లీడర్‌ను తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో జరిగిన గలాటాలోని ఘటనలను చూస్తే ఈనాటివరకూ రెండు హత్యలు జరిగాయి మా పార్టీ కార్యకర్తలను చంపారు.

(అంతరాయం)

అయ్యా, నన్ను డిస్టర్బ్ చేయవద్దు, నాకసలే ఆరోగ్యం సరిగా లేదు. అందుకని అక్కడ జరిగిన ఘటనలలో మా పార్టీ కార్యకర్తలు ఇద్దరిని ఖూనీ చేశారు. అయినా ఇంతవరకు ఏమి చర్య తీసుకున్నారో అది మీరు చెప్పవలసిన అవసరం ఉన్నది.

(అంతరాయం)

1.50 మ. ఈ విధంగా పరిస్థితులన్నీ ఘోరంగా ఉన్నాయని చెప్పకతప్పదు. అదే విధంగా తెలంగాణా విషయానికివస్తే ఐదారు జిల్లాలలో ఏ మాత్రం ఈ తీవ్రవాదుల సమస్య సమంజసంగా లేదనే విషయం తెలుసు. తీవ్రవాదులు అరిపోయినట్లుగా ఉంటారు, మళ్లా వెలుగులోకి వస్తారు. అప్పుడప్పుడు వారు జరిపే ఘటనలవల్ల భయానక పరిస్థితులు నెలకొంటాయి. వీటివల్ల మనం చాలా ఇబ్బందులు పడుతున్నాము. ఖమ్మం, మెదక్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. తీవ్రవాదుల సంచలనం ఉంది. ఇటువంటి ఘటనలను అరికట్టడానికి పోలీసులను అప్రమత్తత చేయవలసిన అవసరం ఉంది. ఆ విషయానికి నేనూ ఏకీభవిస్తాను. మొత్తం మీద ఆ పేరుతో అర్ధరాత్రివేళ తీసుకువెళ్లి ఎన్‌కౌంటర్ చేసే కార్యక్రమాలకు

ఉపక్రమించకూడదు. అనేక సార్లు ఈ తీవ్రవాద పోరాటాలు ఆర్థిక, రాజకీయ పరంగా జరుగుతున్నాయని చెప్పారు. అదే విషయాన్ని మనవిచేస్తున్నాను. తెలంగాణాలో జరుగుతున్న ఈ తీవ్రవాద పోరాటాలను అణచడం అనేది కొంచెం ఇబ్బందిగా ఉంది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం నూతన ఎత్తుగడలరీత్యా ముందుకు రావలసిన అవసరం ఉంది. వారి ఆర్థిక రాజకీయ పరిస్థితులను మెరుగు పరిస్తేతప్ప ఇది ఏ మాత్రం కంట్రోలు కాదనే విషయాన్ని మనవిచేస్తున్నాను. దానిని ఆ విధంగా తీసుకురావలసిన అవసరం ఉంది. మొత్తం మీద పోలీస్ యంత్రాంగం, ప్రభుత్వ అధికారులతో, నాయకులతో కుమ్మక్కయి ఉందని చెబుతున్నాను రాయలసీమ ప్రాంతంలో దీనికి అనేకమయిన ఉదంతాలు కనిపిస్తాయి. వీటన్నిందినీ ప్రక్షాళన చేసినట్లయితే కొంతవరకు లాభం ఉంటుంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 మాసాలు అవుతోంది. పాలసీ విధానాలలో ఏమయినా మార్పులు చేశారేమో అనే విషయాన్ని తెలుసుకునేందుకు హృదయంపై చేయిపెట్టుకొని ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు ఒక మంత్రిగారు, ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్‌ని ట్రాన్స్‌ఫర్ చేయలేదనే మిషతో రాజీనామా చేశారనే విషయం ప్రజలందరూ అనుకుంటున్నారు. నిజంగా మన ప్రభుత్వం ఇంత దీనావస్థలో ఉందా అనే పరిస్థితిని అర్థం చేసుకోలేక పోతున్నాను. ఇలాంటి పరిస్థితులను చక్కబెట్టవలసిన అవసరం ఉంది. ఒక విప్లవ పార్టీగా, కమ్యూనిస్టు పార్టీకి చెందిన సభ్యుడిగా నేను మనవిచేసేదేమంటే, ఆర్థిక భూ పోరాటాలను అణచడానికి జరిగే ప్రయత్నంలో ఎన్‌కౌంటర్ చేయవలసిన పని లేదని మనవిచేస్తున్నాను. ఇటీవల మా నియోజకవర్గంలో జరిగిన కొన్ని ఘటనలను మనవిచేస్తున్నాను. కర్నూలు జిల్లాలో మా పార్టీ కార్యకర్తల విషయంలో చెప్పాను. ఖమ్మం జిల్లా, అర్బన్ మండలం పాపిడిపల్లి అనే గ్రామం ఉంది. అక్కడ కాంగ్రెస్ గుండాలు దాదాపు పదకొండు, పన్నెండు ఇండ్లపై దాడిచేసి సర్వస్వం దోచుకున్నారు. బందిపోటు దొంగలు చేసినట్లుగా చేశారు. ఇది 23వ తేదీన జరిగింది. నా నియాజకవర్గంలో జరిగిన దీని మీద యాక్షన్ తీసుకున్నారా? ఆనాడు ఆదివారం అయ్యింది. ఇక్కడకు రావలసిన అవసరం ఏర్పడింది. ఈ విషయాన్ని నోట్ చేసుకొని ఈ చర్యమీద జరిగే ప్రొగ్రెస్‌ను తెలపవలసిందిగా కోరుతున్నాను. మైలారం మండలం, కొత్తగూడెంలోఉంది. అది ఒక కుగ్రామం, చివరి మండలం, నా నియోజకవర్గం. ప్రధాన మంత్రి గారి అల్లుడిని కిడ్నాప్ చేసి తీసుకొని వెళ్లారు. తరువాత చేసినవారు అరెస్టు అయినారు. అక్కడ కాంగ్రెస్‌వారు ఇష్టారాజ్యంగా స్వైరవిహారం చేస్తున్నారు. మొత్తం 50 ఇండ్లను లూటీ చేసుకొని పోయారు. అది అడవిలో ఉన్న కుగ్రామం. ఇటీవల జరిగిన ఈ సంఘటనలమీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదో తెలియజేయాలి. పోలీస్ యంత్రాంగాన్ని పటిష్టం చేయడానికి 400 మంది పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లను అపాయింట్ చేసుకునేందుకు ఒక క్రమాన్ని ఏర్పాటు చేశారు. అందులో చాలా అవకతవకలు జరిగాయని చాలా మంది చెబుతున్నారు. దీనిని సరిదిద్దడానికి ప్రయత్నాలు చేయాలని మనవిచేస్తున్నాను. ఆ విధంగా అదంతా చేసుకున్నా మొత్తం మీద కేటాయించిన నిధులు సరిపోవు. వాటిని మరింత పెంచి ఈ ఆధునిక యుగంలో ప్రజల అవసరాలను తీర్చడానికి వారి ధనమానప్రాణాలను కాపాడడానికి వీరి వంతు కర్తవ్యాన్ని వీరు నిర్వర్తించాలని

కోరుతూ నాకు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తు సెలవు తీసుకుంటున్నాను

Mr. Deputy Speaker:- The House is adjourned to meet again tomorrow at 8.30 AM.

(Then the House adjourned at 1.59 PM to meet again at 8.30 AM on Friday, the 28th of April, 1995.)

పేజి. నెం.

857

8. నివేదిక సమర్పణ:
మెదక్ జిల్లా, కార్ోపల్ గ్రామంలో షెడ్యూల్డ్
కులాల వారిని సాంఘిక బహిష్కరణ
చేసిన సంఘటన గురించి.

9. ముఖ్యమంత్రిగారి వివరణ: మెదక్‌జిల్లా, కార్ోపల్ .. 882
గ్రామంలో షెడ్యూల్డు కులాల వారిని సాంఘిక
బహిష్కరణ చేసిన సంఘటన గురించి.

10. ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర .. 884
ప్రజా ప్రాముఖ్యంగల విషయము: 1990-94
సంవత్సరాలలో గిరిజన సహకార సంఘంలో
జరిగిన నిధుల దుర్వినియోగమును గూర్చి.

11. సభాసమక్షములో ఉంచిన పత్రము, .. 889

12. ప్రభుత్వ బిల్లు: 1995, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, .. 889
హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల
(సవరణ) బిల్లు-(ప్రవేశపెట్టబడినది)

13. 1995-96 సంవత్సరమునకు బడ్జెటు .. 890
(అదాయవ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు
అభ్యర్థన:

అభ్యర్థన నెం. XIX - సాంకేతిక విద్య
అభ్యర్థన నెం. XVIII - సాధరణ విద్య,
క్రీడలు, కళ మరియు
సంస
- (ప్రతిపాదించబడినవి)

అభ్యర్థన నెం. X - ట్రెజరీ, లెక్కలు మరియు
సర్వీసులు

అభ్యర్థన నెం. XVII - ఫింఛనులు
అభ్యర్థన నెం L - ప్రభుత్వోద్యోగులకు
ఋణములు మరియు
ఇతర వివిధ ఋణములు


(తరువాయి నాలుగవ కవరులో

పేజీ. నెం.

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. XII | - | పోలీసు పరిపాలన |
| అభ్యర్థన నెం. XIII | - | జైళ్ళ నిర్వహణ |
| అభ్యర్థన నెం. XVI | - | అగ్నిమాపక సేవలు |
| అభ్యర్థన నెం. III | - | న్యాయ పరిపాలన |
| అభ్యర్థన నెం. XIV | - | స్టేషనరీ, ముద్రణాశాఖ |

(చర్చ కొనసాగుతున్నది.)